Email:prajamantalu@gmail.com
www.prajamantalu.com

ప్రజా మంటలు

సంపుటి : 4
సంచిక : 79

శుక్రవారం, సెప్టెంబర్,1,2023

తెలంగాణ జాతీయ దినపత్రిక

పేజీలు - 8 వెల - రూ 5 : 00

ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

## జోహాన్స్‌బర్గ్‌లో భారీ అగ్నిప్రమాదం

### మంటల్లో తగులబడ్డ నివాస సముదాయం
### 63మంది సజీవ దహనం..40మందికి పైగా గాయాలు

**జోహన్స్‌బర్గ్,ఆగస్ట్31:** దక్షిణాఫ్రికాలో అతి పెద్ద నగరమైన జోహన్స్‌బర్గ్‌లో విషాద ఘటన చోటు చేసుకుంది. జోహన్స్‌బర్గ్‌లోని ఒక అతి పెద్ద రెసిడెన్షియల్ బిల్డింగ్‌లో అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో 63 మంది సజీవ దహనం అయ్యారు. దాదాపు 40 మందికి పైగా గాయపడ్డారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని తెలిసింది. ఈ భవనంలో దాదాపు 200 మందికి పైగానే నివాసం ఉంటున్నట్లు సమాచారం. చనిపోయిన వారిలో ఏడుగురు చిన్నారులు కూడా ఉన్నట్లు తెలిసింది. అత్యంత విషాదం ఏంటంటే.. ఒక సంవత్సరం వయసున్న పిల్లాడు కూడా మంటల్లో సజీవ దహనమైనట్లు దక్షిణాఫ్రికా మీడియా పేర్కొంది. ఈ అగ్ని ప్రమాదానికి కారణాలు తెలియాల్సి ఉంది. అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలకి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చే ప్రయత్నం చేశారు. ఈ ఘటనపై సంబంధిత అధికారి మాట్లాడుతూ.. ఆ బిల్డింగ్‌లో ఎలాంటి లీజ్ అగ్రిమెంట్స్ లేకుండా ఇల్లు లేని చాలా మంది ఉంటున్నారని, దీంతో ఎవరెవరు అక్కడ ఉంటున్నారో గుర్తించడం సవాల్‌గా మారిందని చెప్పారు. తన 20 ఏళ్ల సర్వీస్‌లో ఇంత ఘోర అగ్ని ప్రమాదాన్ని చూడలేదన్నారు. జోహన్స్‌బర్గ్ నగరానికే హృదయం లాంటి సెంట్రల్ బిజినెస్ డిస్ట్రిక్ట్‌లో ఈ ఘటన జరిగింది. అర్ధరాత్రి ఒంటి గంటకు ఈ ఘటన జరిగినట్లు సమాచారం.

# కెసిఆర్‌కు రాఖీలు కట్టిన తోబుట్టువులు...

## అన్న అనుబంధాన్ని తెలియచేస్తూ కవిత ట్వీట్









హైదరాబాద్,ఆగస్ట్31: ప్రగతి భవన్‌లో రక్షా బంధన్ వేడుకలు ఘనంగా జరిగాయి. తోబుట్టువుల ప్రేమానురాగాలు, అనుబంధాలకు వేదికగా ప్రగతి భవన్ నిలిచింది. రాఖీ పండుగ సందర్భంగా సీఎం కేసీఆర్‌కు ఆయన తోబుట్టువులు రాఖీలు కట్టారు. అక్కలు లక్ష్మీబాయి, జయమ్మ, లలితమ్మ, చెల్లెలు వినోదమ్మ కలిసి కేసీఆర్‌కు రాఖీ కట్టి ఆశీర్వదించారు. అనంతరం తోబుట్టువులకు కేసీఆర్ పాదాభివందనాలు చేసి ఆశీర్వాదాలు అందుకున్నారు.

ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి కేసీఆర్ సతీమణి శోభమ్మ, తదితరులు పాల్గొన్నారు. ఆదిలావుంటే రాఖీ పండుగ అంటేనే అనుబంధాలకు ప్రతీక. తమ సోదరులకు తోబుట్టువులు రాఖీ కట్టి.. ఈ అనుబంధం కలకాలం కొనసాగాలని కోరుకుంటారు.

ఒకరికొకరు ఆశీర్వాదం తీసుకుంటారు. అంతటి ప్రత్యేకమైన రాఖీ పండుగ రోజు.. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఎమోషనల్ ట్వీట్ చేశారు. అమ్మలోని మొదటి అక్షరం 'అ',నాన్నలోని చివరి అక్షరం 'న్న' కలిపితే నా 'అన్న' అంటూ మంత్రి కేటీఆర్‌తో ఉన్న ఫొటోను ఎమ్మెల్సీ కవిత ట్వీట్ చేశారు. ఇక మంత్రి కేటీఆర్ ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న విషయం తెలిసిందే. రాఖీ పండుగ నేపథ్యంలో రాజ్యసభ సభ్యుడు సంతోష్ కుమార్‌కు ఎమ్మెల్సీ కవిత రాఖీ కట్టారు.

సోదరి సౌమ్య జోగినిపల్లితో లిసి హైదరాబాద్‌లోని ఆయన నివాసానికి వెళ్లిన ఎమ్మెల్సీ కవిత రాఖీ కట్టారు. ఈ సందర్భంగా ఎంపీ సంతోష్ ట్విట్టర్ వేదికగా ఫొటోలను షేర్ చేశారు. అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ అని పేర్కొన్నారు.

### స్కాలర్‌షిప్ కుంభకోణంలో
## ఇడి సోదాలు

న్యూఢిల్లీ,ఆగస్ట్31: స్కాలర్‌షిప్ కుంభకోణానికి సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఈడి పలు రాష్ట్రాల్లో సోదాలు చేపట్టింది. దేశరాజధాని ఢిల్లీతో పాటు హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, హర్యానా రాష్ట్రాల్లోని 24 ప్రాంతాల్లో సోదాలు నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. ఈ ఆపరేషన్‌లో లెక్కల్లో చూపని రూ. 75 లక్షల నగదును స్వాధీనం చేసుకోవడంతో పాటు ఖాతాలలో ఉన్న సుమారు రూ. 2.55 కోట్లను స్తంభింపచేసినట్లు తెలిపారు. సిబిఐ నమోదు చేసిన ఎఫ్ఐఆర్ నివేదిక ఆధారంగా ఈడి మనీలాండరింగ్ విచారణ చేపట్టింది. ఎస్‌సి, ఎస్‌టి ఇతర వెనుకబడిన తరగతులకు చెందిన విద్యార్థులకు పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్ పథకం కింద హిమాచల్ ప్రదేశ్ ఉన్నత విద్యా డైరెక్టర్ పంపిణీ చేసిన నిధులలో అవతవకలు జరిగినట్లు సిబిఐ పేర్కొంది.

### ప్రజల కోసం
## పోరాడిన చెన్నమనేని

**శతజయంతి ఉత్సవాల్లో మంతరి కొప్పుల**

**వేములవాడ,ఆగస్ట్31:** దివంగత చెన్నమనేని రాజేశ్వర్ రావు జీవితాంతం ప్రజల కోసం పోరాడారని, ఆయన గొప్పనాయకుడని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ కొనియాడారు. కమ్యూనిస్టు పార్టీ నాయకుడిగా, మేధావిగా జాతీయ స్థాయిలో ఆయనకంటూ ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. వేములవాడ పట్టణంలోని సంగీతా నిలయంలో దివంగత రాజేశ్వర రావు శతజయంతి వేడుకలకు హాజరై మంత్రి ఘన నివాళులర్పించారు. ఛాయాచిత్ర ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కొప్పుల మాట్లాడుతూ.. రాజేశ్వర్‌రావు పోరాటాలు ప్రజల్లో ఎంతో చైతన్యాన్ని నింపాయని చెప్పారు. వారి జ్ఞాపకాలు రాష్ట్ర చరిత్ర ఉన్నంత వరకు ఉంటాయని మంత్రి పేర్కొన్నారు.

## ముంబై వేదికగా ఇండియా కూటమి భేటీ

### హాజరైన విపక్ష పార్టీల నేతలు - మోడీని ఢీకొనడమే లక్ష్యంగా చర్చలు



**ముంబై,ఆగస్ట్31:** మోదీ సర్కార్‌ని ఢీకొట్టేందుకు దాదాపు 26 పార్టీలు ఒక్కటై ఏర్పడ్డ ఇండియా కూటమి నేతలు గురువారం ముంబైలో మరోమారు భేటీ అయ్యారు. ఇప్పటికే రెండు సార్లు భేటీ అయిన ఈ కూటమి...ఇప్పుడు ముంబయిలో సమావేశమయ్యింది. ఎన్డీఎను దెబ్బతీసే అంశాలపై నేతలు చర్చించారని సమాచారం. ప్రధానంగా వచ్చే లోక్‌సభ ఎన్నికలపైనే సచ్చ సాగిందని సమాచారం. కూటమి ఏర్పాటైనప్ప టికీ ఇంత వరకూ ఎవరు దీన్ని లీడ్ చేస్తారన్నది మాత్రం ప్రకటించలేదు. దీనిపై ఇంకా చర్చలు జరుగుతు న్నాయి. ఈ ముంబయి భేటీతో ఈ విషయంలో స్పష్టత ఇచ్చే అవకాశాలున్నాయని అంటున్నారు. రెండ్రోజుల పాటు జరగనున్న ఈ భేటీకి నేతలంతా హాజరయ్యారు. ముంబయిలో పలు చోట్ల హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలు అందంగా కనిపిస్తున్నాయి. ఎయిర్‌పోర్ట్ వద్ద కాషాయ జెండాలు ఏర్పాటు చేయించింది ఉద్ధవ్ థాక్రే సేన. 'హిందుత్వమే మా అజెండా. ఇండియాలో ఉండే వాళ్లందరూ హిందువులే' అని వాదిస్తోంది ఆ పార్టీ. ఇదే సమావేశంలో సీట్ షేరింగ్ విషయంలోనూ స్పష్టత వచ్చే అవకాశాలున్నాయి. ఈ కమిటీలో ఎలాంటి విభేదాలు రాకుండా కో ఆర్డినేట్ చేసేందుకు ప్రత్యేకంగా ఓ కో ఆర్డినేషన్ కమిటీ ఏర్పాటు చేయనున్నారు. ఇందులో 11 మంది సభ్యులుంటారు. ఇకపోతే ఇండియా కూటమి ఎలా ఉన్నా అందరి దృష్టి తదుపరి ప్రధాని ఎవరన్నదానిపై ఉంది. సమావేశంలో సోనియా గాంధీ, మల్లికార్జున ఖర్గే, రాహుల్, సీతారామ్ ఏచూరి, మమతా బెనర్జీ, నితీశ్ కుమార్, స్టాలిన తదితరులు హాజరయ్యారు. రానున్న లోక్ సభ ఎన్నికల్లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు దాదాపు 28 పార్టీలు కలిసి కూటమిగా ఏర్పడ్డాయి. ఈ ప్రతిపక్ష పార్టీల ఓట్లు గంపగుత్తగా కలిస్తే ఎన్డీయే అభ్యర్థులకు ఓటమి తప్పదని కొందరు ఢంకా బజాయించి చెప్తున్నారు. అదేవిధంగా భారత్ జోడో యాత్ర తర్వాత కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ గ్రాఫ్ బాగా పెరగడం కూడా దీనికి దోహదపడుతుందని అంటున్నారు. కర్ణాటక శాసన సభ ఎన్నికల ఫలితాలతో కాంగ్రెస్‌లో పెరిగిన ఉత్సాహం, సామాన్యులను వేధిస్తున్న ధరలు, అదానీ-మోదీ సంబందాలు వంటివన్నీ మోదీని మూడోసారి ప్రధాన మంత్రి పదవి చేపట్టకుండా అడ్డుకుంటాయని చెప్తున్నారు.



### కెసిఆర్ హ్యాట్రిక్
## కొట్టడం ఖాయం

### నిమ్స్‌లో వెల్‌నెస్ సెంటర్ ప్రారంభించిన మంత్రి

**హైదరాబాద్,ఆగస్ట్31:** ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక సీట్లతో హ్యాట్రిక్ కొడుతారని మంత్రి హరీశ్‌రావు అన్నారు. నిమ్స్ ఆస్పత్రిలో ఇంటిగ్రేటెడ్ వెల్‌నెస్ సెంటర్‌ను మంత్రి ప్రారంభించారు. కార్యక్రమంలో సీఎస్ శాంతికుమారి, ఆరోగ్య శాఖకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఆ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఇంటిగ్రేటెడ్ వెల్‌నెస్ సెంటర్‌తో నిమ్స్‌లో ఒకేచోట ఆయుర్వేద, యోగా, నేచురోపతి, యునాని, హోమియోపతి సేవలు అందుబాటులోకి రానున్నాయన్నారు.

## ఇండిగోలో ఇస్రో చైర్మన్‌కు అపూర్వ స్వాగతం

### మీరు మా హీరో అంటూ విమాన సిబ్బంది వందనం

న్యూఢిల్లీ,ఆగస్ట్31: చంద్రయాన్-3 విజయంతో ఇస్రో చైర్మన్ డాక్టర్ ఎస్. సోమనాథ్ ఎక్కడికి వెళ్లినా ఆప్యాయంగా జనాలు స్వాగతిస్తున్నారు. ఇస్రో విజయానికి అభినందనలు తెలుపుతున్నారు. అలాంటి ఘటనే ఒకటి విమానంలో జరిగింది. సోమనాథ్ ఇండిగో విమానంలో ప్రయాణిస్తున్నారు. తమతో పాటు ఇస్రో చైర్మన్ కూడా ప్రయాణిస్తున్నందుకు విమానంలోని క్యాబిన్ సిబ్బంది గర్వపడ్డారు. విమానంలో ప్రయాణిస్తున్న సమయంలో ఇండిగో సిబ్బంది ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోను ఎయిర్ హోస్టెస్ పూజా షా ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేశారు. ఆగస్టు 23న భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ప్రయోగించిన చంద్రయాన్-3 చంద్రుడి దక్షిణ ధ్రువంపై విజయవంతంగా సాఫ్ట్ ల్యాండింగ్ జరిగిన సంగతి తెలిసిందే. ఈ మూన్ మిషన్ ను ఇస్రో చీఫ్ డాక్టర్ ఎస్. సోమనాథ్ పర్యవేక్షించారు. సైన్స్ రంగంలో దేశానికి గొప్ప విజయాలు అందించిన హీరోగా ప్రస్తుతం దేశ ప్రజలు ఆయన్ని చూస్తున్నారు.



### మంత్రుల ఇళ్లలో
## రాఖీ సందడి

హైదరాబాద్,ఆగస్ట్31: అన్నా చెల్లెల్లు, అక్కా తమ్ముల అనుబంధానికి ప్రతీక అయిన రక్షా బంధన్ సందడి రాష్ట్రమంతా నెలకొన్నది. సామాన్యులతోపాటు మంత్రులు, ప్రముఖుల ఇండ్లలో రాఖీ పౌర్ణమి వేడుకలు సంబురంగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డికి ఆయన సోదరీమణులు రాఖీ కట్టగా, మంత్రి జగదీశ్ రెడ్డికి ఆయన కూతురు, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు ఆయన సోదరి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ బంధువులతోపాటు నియోజకవర్గంలోని సోదరీమణులు, ఎంపీ సంతోష్ కుమార్‌కు ఎమ్మెల్సీ కవిత రాఖీ కట్టారు.




# ఎన్నికల వాగ్దానాల పార్టీలను నమ్మొద్దు...

### నినాదాలు కాదు..నిజం చేసే పార్టీ బిఆర్ఎస్ - బిఆర్ఎస్‌లో చేరిన యాతాకుల భాస్కర - కండువా కప్పి ఆహ్వానించిన మంత్రి హరీష్ రావు

**హైదరాబాద్,ఆగస్ట్31:** కొన్ని పార్టీలు ఎన్నికలు రాగానే నోటికొచ్చిన వాగ్దానాలు చేస్తాయని మంత్రి హరీశ్ రావు ఎద్దేవా చేశారు. నినాదాలు ఇచ్చేవి కొన్ని పార్టీలు అయితే నినాదాలను నిజం చేసే పార్టీ బీఆర్ఎస్ అని చెప్పారు. నకిలీ మాటలు, వెకిలి చేష్టలు చేసే పార్టీలు ఎక్కువయ్యాయని విమర్శించారు. బీఆర్ఎస్ స్లోగన్ సర్కార్ కాదని, సొల్యూషన్ సర్కారని స్పష్టం చేశారు.

హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో ఎంఆర్పీఎస్ రాష్ట్ర నాయకుడు యాతాకుల భాస్కర్ మంత్రి హరీశ్ రావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఇచ్చి హామీలు ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు ఖర్గే సొంత రాష్ట్రమైన కర్ణాటకలోనే అమలవుతలేవన్నారు. కర్ణాటకలో బీజేపీపై ప్రజలకు కక్కొస్తే కాంగ్రెస్ గెలిచిందని చెప్పారు. అమిత్ షాకు తెలంగాణపై అవగాహన లేదని, ఎవరో ఇచ్చిన స్క్రిప్ట్ చదివి పోయారని ఎద్దేవా చేశారు.

ముందు ఆయన గుజరాత్ గుడ్డి పాలనను సరిచేసుకోవాలని హితవు పలికారు. తెలంగాణ రాష్ట్ర అక్కా చెల్లెళ్లకు మంత్రి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. దళిత జాతి మేలు కోసం జీవితాన్ని అంకితం చేసిన వ్యక్తి యాతాకుల భాస్కర్ అని చెప్పారు.

దళితుల అభివృద్ధి కోసం కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలు భాస్కర్‌ను ఆకట్టుకున్నాయన్నారు. అంబేద్కర్ ఓవర్‌సీస్ స్కాలర్‌షిప్ కింద దళితులకు కేసీఆర్ సర్కార్ రూ.20 లక్షలు ఇస్తున్నదని, రెసిడెన్షియల్ స్కూళ్లు, 80కి పైగా మహిళా డిగ్రీ కాలేజీలను ఏర్పాటుచేశామని వెల్లడించారు. 1200 రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీలు, 125 అడుగుల అంబెద్కర్ విగ్రహాన్ని పెట్టిన ప్రభుత్వమన్నారు. సెక్రటేరియట్‌కు అంబేద్కర్ పేరుపెట్టి భక్తిని చాటుకున్నామని తెలిపారు. పార్లమెంట్‌కు ఆ మహనీయుడి పేరు పెట్టమంటే కేంద్రం ముఖం చాటేసిందని విమర్శించారు. అంబేద్కర్ మార్గంలో నడుస్తున్న ప్రభుత్వం బీఆర్ఎస్ సర్కార్ మాత్రమేనని స్పష్టం చేశారు.



# సాయిబాబా దేవాలయాన్ని ప్రారంభించిన మంత్రి తలసాని



**సికింద్రాబాద్ ఆగస్ట్ 31 (ప్రజామంటలు):** సనత్ నగర్ నియోజకవర్గంలోని బన్సీలాల్ పేట డివిజన్ సీసీ నగర్ లో నూతనంగా నిర్మించిన సాయిబాబా దేవాలయాన్ని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ గురువారం సాయంత్రం ప్రారంభించారు. అనంతరం స్వామి వారికి నిర్వహించిన ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాజు, శాంతి కుమార్, ఆలయ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

# తిమ్మాపూర్ లో రోడ్డు ప్రమాదం - ఒకరు మృతి



**కరింగగర్ ఆగస్ట్ 31 (ప్రజామంటలు):** తిమ్మాపూర్ లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, కారులో ఉన్న ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. తిమ్మాపూర్ గ్రామానికి చెందిన అట్ల పోచమల్లయ్య యాదవ్ (45) తిమ్మాపూర్ స్టేజి వద్ద రోడ్డు దాటుతుండగా, అతి వేగంగా వచ్చిన కారు పోచమల్లయ్య ను ఢీకొని పక్కనే ఉన్న స్తంభానికి ఢీ కొట్టి బోల్తా పడింది.
కారు ఢీకొనడంతో మల్లయ్య అక్కడికక్కడే మృతి చెందాడు.కారులో ఉన్న ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న ఎల్ ఎం డి ఎస్ఐ ప్రమోద్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# ఘనంగా నూతన యజ్ఞోపవీత ధారణ



**జగిత్యాల ఆగస్టు 31(ప్రజా మంటలు):** శ్రావణ పూర్ణిమ పురస్కరించుకుని జగిత్యాల బ్రాహ్మణ వీధి శ్రీరామ మందిరంలో అఖిల బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో నూతన యజ్ఞోపవీత ధారణ, ఉపా కర్మ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఋషి తర్పణము, హోమము నిర్వహించారు. సభాపతి తిగుళ్ల సూర్యనారాయణ శర్మ నేతృత్వంలో వైదిక క్రతువులు కొనసాగగా బ్రాహ్మణోత్తములు నూతన యజ్ఞోపవీత ధారణ, చేసుకొని పంచగవ్యం సేవించారు. కార్యక్రమ అనంతరం బ్రాహ్మణోత్తములకు వేద ఆశీర్వచనం గావించారు. పలువురు వటువులకు మౌంజి విసర్జన చేశారు. కార్యక్రమంలో బ్రాహ్మణ బంధువులు పాల్గొన్నారు.

# సిటీలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు



**సనత్ నగర్ ఆగస్ట్ 31 (ప్రజామంటలు):** సిటీలో గురువారం రక్షాబంధన్ వేడుకలను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఉదయం నుంచే మహిళలు తమ సోదరుల ఇండ్లకు వెళ్ళి రాఖీలు కట్టి, మిఠా యిలు తినిపించారు. పండుగ నేపద్యంలో బస్సులు, బస్టాండ్ లు రద్దీగా కనిపించాయి. రోడ్డు పక్కన వెలిసిన రాఖీల విక్రయ కేంద్రాలు మహిళలతో కిటకిటలాడాయి. అలాగే స్వీట్ షాపుల్లో గిరాకి పెరిగింది. బేగంపేట లో జరిగిన రక్షాబంధన్ వేడుకల్లో ఆలిండియా ముదిరాజ్ సమాజ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పొట్లకాయల వెంకటేశ్వర్‌కు మహిళా సంఘ నేతలు సాయి ప్రియ, వైష్ణవి, సంయుక్త లు రాఖీలు కట్టి, తమ అభిమానాన్ని చాటుకున్నారు. అన్నా చెల్లెల ఆత్మీయత, ప్రేమా భిమానాలకు రాఖీ పండుగ ప్రతీక అని పొట్లకాయల వెంకటేశ్వర్ అన్నారు.

# రాఖీ పండుగ అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక..

## - ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి రాఖీలు కట్టిన మహిళా కాంగ్రెస్ లీడర్లు



**జగిత్యాల ఆగస్ట్31 (ప్రజా మంటలు) :**
జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో రాఖీ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయ లక్ష్మి దేవేందర్ రెడ్డి అధ్వర్యంలో మహిళలు, చిన్నారులు కాంగ్రెస్ నాయకులకు రాఖీలు కట్టారు. స్వీట్లు తినిపించారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ, అన్నా చెల్లెళ్ల ఆత్మీయతకు రాఖీ పండుగ ప్రతిరూపమన్నారు. ఆడపిల్లలకు అండగా నిలవడం అందరి బాధ్యతగా భావించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సిలిండర్ ను 2014 నాటి ధర రు.450 సిలిండర్ ఇచ్చేలా అన్ని రాజకీయ పార్టీలు చొరవ చూపాలని పేర్కొన్నారు. మహిళలకు ఆర్ టీ సీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించాలన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు.
కార్యక్రమంలో పిసిసి ప్రచార కమిటీ సభ్యులు గిరి నాగ భూషణం, బండ శంకర్, తాటి పర్తి దేవేందర్ రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్



కల్లేపల్లి దుర్గయ్య, గాజుల రాజేందర్, దయాల శంకర్, అల్లాల రమేష్ రావు, పులి రాము, మున్నా, తోపారపు రజనీ కాంత్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గుండా మధు,లై సెట్టి విజయ్ లతో పాటు పాత్రికేయులకు రాఖీలు కట్టారు. సరిత, సునీత, జ్యోతి, రూప, రమ, నాయకులు కొండ్ర రాజేష్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ అమలు కాంగ్రెస్ బాధ్యత

## - గిరిజన సమస్యలను పరిష్కారం లో ప్రభుత్వంల విఫలం

## - టీపీసీసీ జనరల్ సెక్రటరీ డాక్టర్ కోట నీలిమ

**సనత్‌నగర్ ఆగస్ట్ 31 (ప్రజామంటలు):** గత తొమ్మిది ఏళ్ళ నుండి వాళ్లకు రిజర్వేషన్లు ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. బాపునగర్ సీనియర్ సిటిజన్ సభ్యులతో డాక్టర్ కోట నీలిమ సమావేశమయ్యారు. బాపునగర్ సీనియర్ సిటిజన్ సంఘం ప్రెసిడెంట్ బాలునాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రతాప్ నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో డాక్టర్ కోటా నీలిమ మాట్లాడుతూ.. ఎస్టీ రిజర్వేషన్ జనాభాకు అనుగుణంగా పెంచకపోవడంతో గిరిజన సమాజం కొన్ని వేల మెడికల్ సీట్లు , ఇంజనీరింగ్ సీట్లతో పాటు అనేక అవకాశాలను కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికీ కూడా రాజ్యాంగం ఇచ్చిన రిజర్వేషన్ అమలు చేయడం ప్రభుత్వంకు ఇష్టం లేదని విమర్శించారు.
ఇన్ని సంవత్సరాలు రిజర్వేషన్ అమలు చేయకపోవడంతో అనేక ఉద్యోగాల భర్తీలో అవకాశాలు కోల్పోయిన వారికి ఎలా న్యాయం చేస్తారని ప్రశ్నించారు. గిరిజన తెగల మధ్య గొడవకు బీఆర్ఎస్, బీజెపి నాయకులు నైతిక బాధ్యత వహించాలని సూచించారు. ఎస్సీ,ఎస్టీ డిక్లరేషన్ 12 అంశాలను కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తుంది. తెలంగాణ ప్రజానీకానికి సంపదలో భాగస్వామ్యం చేయడానికి, దళిత గిరిజనులు ఆత్మగౌరంతో బతకడానికి ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ప్రకటించడం కోసం చేవెళ్లలో నిర్వహించిన సభ చారిత్రాత్మకం కానుంది. ఏఐసిసి అధ్యక్షులు గౌరవనీయులు మల్లికార్జున ఖర్గే సమక్షంలో ప్రకటించిన ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ లోని అన్ని అంశాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కచ్చితంగా అమలు చేస్తాం. సంపద సృష్టించే భూమి, ఆత్మగౌరవంతో బతికేందుకు కావలసిన విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో దళిత



గిరిజనులను హక్కుదారులుగా చేస్తాం అని డా.కోట నీలిమ తెలిపారు. స్థానికులు, సీనియర్ సిటిజన్ పెద్దలు అక్కడి సమస్యలు తన దృష్టికి తీసుకురాగా, బాపు నగర్ బస్తి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీనియర్ సిటిజన్ నాయకులు, కాంగ్రెస్ నాయకులు పిక్కీ బాయి, హరిచందర్, నిర్మల, పాండు, నారాయణ గౌడ్, అజ్జూ, మోతిబాయ్, రుక్మిణీ, చంద్రకళ పాల్గొన్నారు.

# పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో చేనేత మగ్గం ర్యాలీ



**కొడిమ్యాల ఆగస్ట్ 31 (ప్రజామంటలు):** మండల కేంద్రంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు చెన్న దేవేందర్ ఆధ్వర్యంలో బీదారం quot బీపుట్టిన రోజున, యావత్ సమాజం ఒంటిపై జంధ్యం ధరించిన రోజున quot బీజంధ్యాల పూర్ణిమి quot బీ చేనేత మగ్గం ర్యాలీ ని ఘనముగా నిర్వహించారు.
శ్రీ భావనా ఋషి మహావిష్ణువు నాభి యందు గల పద్మం కాఢ నుండి నారతీసి దారం సృష్టించిన ఈరోజు. మొదట వస్త్రం తయారు చేసి దేవతలకు సమర్పించగా పద్మశాలిల ఆడపడుచైన శ్రీ మహాలక్ష్మికి భావనాఋషి చీర సమర్పించెనని వక్తలు చెప్పారు. సమస్త ఆడపడుచుల మాన రక్షకుడ అంటూ మిక్కిలి సంతోషించిన శ్రీ మహాలక్ష్మి తన చీర కొంగు అంచు నుంచి ఝరి దారం తీసి పద్మశాలి వారసుడైన భావనా ఋషి చేతికి కట్టిన రక్షాబంధన్ నేడు.రాఖీ పండుగ. రాఖీ పౌర్ణమి అనికూడా పిలుస్తారని వక్తలు చెప్పారు.
భావనా ఋషి వారువారసులమైన మనం పద్మశాలీలము యావత్ సమాజానికి మాన రక్షణకై వస్త్రాలను అందించిన రోజు కావున అన్నా చెల్లెళ్ళ అనుబంధంగా కొనసాగింపుగా & quot రాఖీ పండుగ & quot యావత్ సమాజం జరుపుకుంటున్నారని తేలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు పట్టణ అధ్యక్షులు చెన్న దేవేందర్,ప్రధాన కార్యదర్శి కట్టెకోల రాజేంద్రప్రసాద్,కోశాధికారి గాలిపెల్లి రాజు,ఉపాధ్యక్షులు మంచాల భూమేష్,ఉప కార్యదర్శి సామల శేఖర్,కార్యవర్గం అడ్లగట్ట రమేష్,కొండ దేవయ్.అయిట్ల గంగాధర్,పాసికంటి రాజేంద్రప్రసాద్,చెన్న దేవయ్య,కొడిమ్యాల మండల యువజన సంఘం



అధ్యక్షులు మార్గం చిరంజీవి, ట్రష్టు అధ్యక్షులు రాచర్ల శ్రీనివాస్, కార్యదర్శి ఎల్లం పరమేశ్వర్, కోశాధికారి కొండ లక్ష్మణ్, యువజన సంఘం ప్రధాన కార్యదర్శి వీరబత్తిని రాజు, కోశాధికారి అంకం మహేందర్, ఉపాధ్యక్షులు కొండ అనిల్, గాజుల సత్యనారాయణ, మాజీ అధ్యక్షులు. వడ్లకొండ హన్మండ్లు, గుర్రం ధర్మయ్య, మిట్టపల్లి మల్లేశం. చెన్న శ్రీనివాస్., బింగి మనోజ్. మంచాల రమేష్,చెన్న నర్సయ్య, అంకం బక్కయ్య చెన్న సత్యనారాయణ కుల భాందవులు పాల్గొన్నారు.

# తోబుట్టువుల అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్ - కాంగ్రెస్ నేత నాగులూరి సాయిబాబా



**సికింద్రాబాద్, ఆగస్ట్ 31 (ప్రజామంటలు):** రాఖీ పండుగను పురస్కరించుకొని కాంగ్రెస్ సీనియర్ లీడర్, సికింద్రాబాద్? కాంగ్రెస్? టిక్కెట్? ఆశావాహులు నాగులూరి సాయిబాబాకు పలువురు ముస్లిం మహిళలు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపి మిఠాయిలు తినిపించారు. సికింద్రాబాద్ కాంగ్రెస్ టిక్కెట్ సాయిబాబా కు రావాలని, విజయం సాధించాలని ఆకాంక్షిచారు. చిలకలగూడ లోని సాయిబాబా స్వగృహం లో గురువారం రక్షాబంధన్ వేడుకలు ఘనంగా జరిగాయి.. ఈ సందర్బంగా నాగులూరి సాయిబాబా మాట్లాడుతూ.. అన్నా చెలెళ్లు, తోబుట్టువులు అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్ అన్నారు. సికింద్రాబాద్ ప్రజలకు రాఖీ పండగ శుభాకాంక్షలు తెలిపారు.. కార్యక్రమం లో అడ్డగుట్ట డివిజన్ కాంగ్రెస్ మహిళా ప్రెసిడెంట్ షబీనా బేగం, జలీల్ మీర్జా, ఫరీనా బేగం, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాధాకృష్ణ శర్మ, ఆంజనేయులు, దేవుడు వెంకట్, అంజి, మనోహర్ బాబు, బాబా, జుట్టు శంకర్ పాల్గొన్నారు.

# జగిత్యాల జిల్లా వాసి మృతి సౌదీ అరేబియాలో ఆత్మహత్య - 25 రోజుల తరువాత మృతదేహాన్ని ఇంటికి చేర్చిన గల్ఫ్ కార్మికుల అవగాహన వేదిక



**కోరుట్ల ఆగస్ట్ 31 (ప్రజామంటలు):**
కోరుట్ల గ్రామానికి చెందన ఆకుల రాజేందర్ గత 18 సంవత్సరాల నుంచి సౌదీ అరేబియా రియాద్ లో ఉంటూ కన్స్ట్రక్షన్ ఫీల్డ్‌లో చిన్న టేకదారుగా జీవితం కొనసాగించేవాడు. రేట్లు సరిగా లేకపోవడం మూలంగా వర్కర్లకు డబ్బులు ఇయ్యలేని పరిస్థితి వచ్చి, ఇక్కడ కొన్ని బాకీల కారణంగా అతను ఆగస్టు 5 నాడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు మరణ వార్త సౌదీ అరేబియాలో ఉన్న గల్ఫ్ కార్మికుల అవగాహన వేదిక సంస్థ సభ్యుడు పెప్సీ రాజేందర్ కు తెలియగానే, సభ్యులు మృతదేహాన్ని ఇంటికి పంపించేందుకు పూర్తి భాధ్యతలు తీసుకొని, మహమ్మద్ పారూక్,అబ్దుల్ రఫీక్, నారాయణ, బడుగు లక్ష్మణ్ సౌదీలో ఉన్న కుటుంబ సభ్యులు మరియు ఇండియన్ ఎంబసీ సహకారంతో, రియాద్ లో ఉన్న సిద్ధిక్ ప్రత్యేక సహాయంతో, పేపర్ వర్క్ పూర్తి చేసి మృతదేహాన్ని కోరుట్ల కు పంపారు. అడగకుండా ఎన్నో సంక్షేమ పథకాలు పెడుతున్న తెలంగాణ ప్రభుత్వం, గల్ఫ్ కార్మికుల కోసం 500 కోట్ల నిధులు పెట్టి గల్ఫ్ లో చనిపోయిన రోజున కుటుంబాలకు 5 లక్షల రూపాయలు ఎస్ గ్రేసియ ఇస్తామని చెప్పి ఇప్పటివరకు బడ్జెట్ కేటాయించలేదు, తెలంగాణ రాష్ట్ర ఏర్పడ్డ తర్వాత 2 వేల మంది గల్ఫ్ దేశాలలో మరణించారు. ఇంటికి పెద్దదిక్కుని కోల్పోయి గల్ఫ్ కార్మికుల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. గల్ఫ్ కార్మికుల కోసం 500 కోట్ల నిధులు బడ్జెట్ కేటాయించి గల్ఫ్ లో చనిపోయిన మృతుల కుటుంబాలను ఆదుకోవాలని వేదిక సౌదీ శాఖ అధ్యక్షుడు తెలంగాణ ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.



రాఖీ పౌర్ణమి సందర్భంగా నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ కి రాఖీ కట్టిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ డా. బోగ శ్రావణి. జగిత్యాల నియోజకవర్గ సోదర సోదరీమణులకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేసారు.

# ఎమ్మెల్యే వొడితలకు రాఖీ కట్టిన మున్సిపల్ చైర్ పర్సన్



**హుస్నాబాద్ ఆగస్ట్ 31 ( ప్రజామంటలు):**
రాఖీ పౌర్ణమి సందర్భంగా హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్‌కు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపిన హుస్నాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత వెంకన్న, వైస్ చైర్ పర్సన్ అయిలెన్ అనిత శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఎడవెల్లి శైలజ, అక్కన్నపేట్ జెడ్పిటిసి భూక్యా మంగా శ్రీనివాస్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ మాట్లాడుతూ.... నియోజవర్గ సోదర సోదరీమణులకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియచేశారు.

# సెప్టెంబర్ 4న హలో "బుగ్గారం" ఛలో "కలెక్టరేట్"

## - జి.పి. నిధుల దుర్వినియోగంపై నిరసన
## - ఉన్నతాధికారుల నిర్లక్ష్యం పట్ల "అర్ధనగ్న ప్రదర్శన"
## - మద్దతుకై ప్రతి పక్షాలకు, ప్రజా సంఘాలకు పిలుపు



**బుగ్గారం ఆగస్టు 31 (ప్రజామంటలు):** గ్రామ పంచాయతీలో జరిగిన నిధుల దుర్వినియోగం పట్ల జగిత్యాల జిల్లా ఉన్నతాధికారుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ సెప్టెంబర్ 4న "హలో... బుగ్గారం - ఛలో కలెక్టరేట్" కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఉద్యమకారుడు చుక్క గంగారెడ్డి తెలిపారు. జిల్లా కలెక్టరేట్ ఎదుట సోమవారం "అర్ధనగ్న ప్రదర్శన" నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. బుగ్గారం గ్రామ, మండల, ధర్మపురి నియోజకవర్గ, జగిత్యాల జిల్లా పరిధిలోని ప్రతి పక్ష పార్టీలు, ప్రజా సంఘాలు, హక్కుల సంఘాలు, సామాజిక కార్యకర్తలు ఈ "ఛలో కలెక్టరేట్" కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొని మద్దతు తెలియజేస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చుక్క గంగారెడ్డి కోరారు. గత మూడున్నర ఏండ్లుగా కొనసాగుతున్న ఈ న్యాయ పోరాటాన్ని జిల్లా ఉన్నతాధికారులు రాజకీయ ప్రలోభాలకు లొంగి నీరుగార్చుతున్నారని ఆయన విమర్శించారు. బుగ్గారం జి.పి.లో కోటికి పైగా నిధుల దుర్వినియోగం జరిగిందని ఆయన ఆరోపించారు. అధికారులు నిర్వహించిన గత మూడు నామ మాత్రపు విచారణలలో సుమారు యాభై లక్షలకు పైగా ఆధారాలు దొరికినా... అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం అనేక అనుమానాలకు తావిస్తుందన్నారు. బాధ్యుల నుండి లక్షలాది రూపాయలు రికవరీ చేసిన అధికారులే... చట్టపరమైన చర్యలు మరిచిపోవడం విడ్డూరంగా ఉందన్నారు.

ఇదే జగిత్యాల జిల్లాలో కేవలం రూ.5,000 లకే సస్పెండ్ చేసిన అధికారులు లక్షలు, కోట్లు మింగిన వారిపై చట్టపరమైన చర్యలు ఎందుకు చేపట్టడం లేదని ఆయన జిల్లా ఉన్నతాధికారులను ప్రశ్నించారు. బుగ్గారం జి.పి. లో దుర్వినియోగం అయిన ప్రతీ పైసా రికవరీ అయి, బాధ్యులందరిపై చట్టపరమైన కఠిన చర్యలు చేపట్టే దాకా ఈ ధర్మబద్ధమైన, చట్టబద్ధమైన న్యాయపోరాటాన్ని కొనసాగిస్తామని చుక్క గంగారెడ్డి అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

# ప్రభుత్వ, ప్రైవేటు ఐటిఐ లలో మూడవ దఫా అడ్మిషన్లు

**జగిత్యాల ఆగస్ట్ 31 (ప్రజామంటలు):** ఐటిఐ లోని ఇంజనీరింగ్ మరియు నాన్ ఇంజనీరింగ్ ట్రేడ్స్ లలో శిక్షణను పొందటానికి రాష్ట్రంలోని గవర్నమెంట్ మరియు ప్రైవేట్ సంస్థలలో రెండవ దఫాలో మిగిలిన సీట్లకొరకు మూడవ దఫా అడ్మిషన్లకు ఆన్లైన్లో దరఖాస్తులు కోరుతు ఉన్నతాధికారులు ప్రకటన విడుదల చేశారు. 10వ తరగతి మార్కులు, రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రాతిపదికన ఎంపిక జరుగుతుందని, వెబ్ సైట్ లో నిజ ధ్రువపత్రాల ఆధారాలతో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. మొదటిదశ లో అప్లై చేసుకుని సీటు రాని అభ్యర్థులు కేవలం వెబ్ ఆప్షన్స్ ఇస్తే సరిపోతుందని, అయి టి ఐల ప్రాధాన్యత క్రమంలో వెబ్ ఆప్షన్స్ కు మరియు రిజిస్ట్రేషన్ కొరకు ధరఖాస్తులు సమర్పించడానికి సెప్టెంబర్ 2వ తేదీ వరకు పొడిగించబడిందని తెలిపారు. ఒక్కసారి ఆన్లైన్ అప్లికేషన్ పూర్తి చేసి, సీటు పొందిన తరువాత ఎలాంటి మార్పులు చేర్పులకు అవకాశం ఉండదు, కావున ఆన్లైన్ అప్లికేషన్ నమోదు చేయునపుడు పదవ తరగతి మెమో ప్రకారం అభ్యర్థి వివరములు జాగ్రత్తగా చెక్ చేసుకోవాలని కోరారు. మొబైల్ నెంబర్ (పేర్మినెంట్) మరియు e-మెయిల్ అడ్రస్ లు సంబంధిత అభ్యర్థిని మాత్రమే ఆన్లైన్ అప్లికేషన్లో నమోదు చేసుకోని, అవకాశమును అర్హులైన అభ్యర్థులు వినియోగించు కోవాలని ప్రభుత్వ ఐ.టి.ఐ. కన్వీనర్ కె. రాజేశ్వర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపినారు.

# మౌలాలి, ఆండాళ్ నగర్ కాలనివాసుల అవస్థలకు మొక్షం లేదా?

**మౌలాలి (హైదారాబాద్) ఆగస్ట్ 31 (ప్రజామంటలు):** మౌలాలి లోని ఆండాళ్ నగర్ కాలనీలో మౌలిక సౌకర్యాల ఏర్పాటులో అధికారులు నిర్లక్షం వహిస్తున్నారని కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. సాయిగార్డేన్ వెళ్ళే రోడ్డు నిర్మాణం, ట్రాన్స్ఫార్మర్, డ్రైనేజి నిర్మాణం కు ప్రజాప్రతినిధులు మరియు అధికారులు వచ్చి కొబ్బరికాయలు కొట్టి, పూజలు చేసి, నెలరోజులో నిర్మాణాలు పూర్తి అవుతుంది అని హామి ఇచ్చారు. గత 4 నెలలుగా అధికారులు, ప్రజాప్రతినిధుల చుట్టూ తిరగడం, వారు రేపు - మాపు అంటూ తిప్పుతున్నారే తప్ప ఫలితం శూన్యమని కాలనీ వాసులు ఆవేదన చెందుతున్నారు. మా సమస్యలను వెంటనే పరిష్కరించాలని సాయి గార్డెన్ కాలని అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, సెక్రటరి స్తంభంకాడి ప్రకాశ్, కాలని వాసులు అధికారులకు విన్నవించారు.

# ఘనంగా (జంధ్యాల) నూలు పౌర్ణమి వేడుకలు





**గొల్లపల్లి ఆగస్టు 31 (ప్రజామంటలు):** గొల్లపల్లి మండల కేంద్రంలోని పద్మశాలి సంఘ భవనంలో జంధ్యాల, నూలు పౌర్ణమి వేడుకలు సందర్భంగా సంఘ సభ్యులు అందరూ సత్యా నారాయణాచార్యులచే వేద మంత్రోచ్ఛారణల మధ్య జంధ్యం ధరించడం జరిగింది. ఈ సందర్భంగా పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడు చౌటపల్లి తిరుపతి మాట్లాడుతూ.... నూలు పౌర్ణమి ప్రత్యేకించి పద్మశాలీలు నూలుతో వాడికిన జంధ్యం దరించటం ఆనవాయితీ. గాయత్రి మంత్రోపదేశంతో జంధ్యం ధరించడం వల్ల ఆరోగ్యంతో పాటు అష్టైశ్వర్యాలు కలుగుతాయని నమ్మకం. అలాగే భూమి మీద ఉన్న ప్రాణకోటి ఆయురారోగ్యాలతో అనందంగా ఉండాలని ఈ సందర్భంగా ఆ మార్కండేయున్ని పార్ధించటం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు చౌటపల్లి తిరుపతి, అందె లక్ష్మణ్, కోశాధికారి అంకం లింబాద్రి, ఉపాధ్యక్షులు ఎనగందుల శంకర్, గౌరవాధ్యక్షులు అంకం భూమయ్య గాజెంగి సత్తయ్య, సలహాదారులు ధర్మపురి మల్లేశం, గూడూరు రాజన్న, గుండేటి సత్యనారాయణ,ఎల్లరాజు, సామల వీరస్వామి, కోమాకుల భూమేష్, చౌటపల్లి రమేష్, అంకం లక్ష్మీనారాయణ, అనుమల్ల శ్రీధర్, పద్మశాలి కుల బంధువులు పాల్గొన్నారు.

# మహిళలు, యువతులు ఎలాంటి సమస్యలు ఉన్నా నిర్భయంగా పోలీస్ లను సంప్రదించండి

## - మహిళల రక్షణ కొరకే షీ టీం, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ టీంలు
## - జిల్లా వ్యాప్తంగా 74 హాట్ స్పాట్ లో మఫ్టీలో నిఘా: జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్



**జగిత్యాల ఆగస్ట్ 31 (ప్రజామంటలు):** విద్యార్థినులు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ భరోసా ఇచ్చారు. జిల్లాలో ఆగష్టు నెలలో షీ టీమ్స్ బృందాలు ద్వారా కళాశాలలో, పాఠశాలల్లో, విద్యార్థిని విద్యార్థులకు ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ లపై 18 అవగాహన కార్యక్రమాలు నిర్వహించి సుమారు 6000 మంది విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. షీ టీమ్ ద్వారా 10 ఫిర్యాదులు రాగా 3 పెట్టి కేసులు లు నమోదు చేయడం జరిగింది. మహిళలను, విద్యార్థినులను వేధిస్తున్న 11 మందికి వారి తల్లిదండ్రులు సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.... మహిళలు మరియు చిన్న పిల్లల రక్షణ విషయంలో జిల్లా పోలీసు శాఖ పటిష్టమైన చర్యలు చేపట్టడం జరిగిందని తెలియజేశారు. మానవ అక్రమ రవాణాను నిర్మూలించడానికి యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ను జిల్లాలో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. మహిళల పై నేరాల విషయంలో చాలా అప్రమత్తంగా ఉండాలని మహిళల భద్రత, ఆకతాయిల వేధింపుల నుండి మహిళల రక్షణ కొరకు పోలీస్ శాఖ అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. పోలీస్ శాఖ మహిళా భద్రతకు కొరకు షి టీమ్స్ ఏర్పాటు ద్వారా ఎన్నో రకాల కార్యక్రమాలు చేపడుతూ విద్యార్థినీలు, యువతులు, మహిళలకు అవగాహన కల్పిస్తూ నిరంతరం వారికి అందుబాటులో ఉంటున్నదని చెప్పారు. మహిళలు ముఖ్యంగా సామాజిక మధ్యమాలైన ఫేస్ బుక్, వాట్సప్, ఇన్‌స్టాగ్రామ్ ల వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని, ఫోటోలు, వీడియోలను పోస్ట్ చేసే సమయంలో, వ్యక్తిగత భద్రతకు సంబంధించిన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎవరైనా ఆకతాయిలు మహిళలను,యువతులను వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మహిళలు యువతులు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా సంప్రదించాలని, నేరుగా సంప్రదించలేని వారు 8712670783, డయల్ 100 కు సమాచారం ఇవ్వగలరు మీ యొక్క వివరాలు గోప్యంగా ఉంచడతాయని అన్నారు.

# మంత్రి జగదీశ్వర్ రెడ్డిని మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని ఆర్డీవో కు వినతిపత్రం

**కోరుట్ల ఆగస్ట్ 31 (ప్రజామంటలు):** బహుజన్ సమాజ్ పార్టీ కోరుట్ల పట్టణ అధ్యక్షుడు జగిత్యాల జిల్లా మైనార్టీ కన్వీనర్ మహమ్మద్ ముజాహిద్ హయాంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా అధ్యక్షుడు పుప్పల లింబాద్రి అధ్యక్షతలో బీసీ వర్గానికి చెందిన నల్గొండ జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ వట్టే జానయ్య యాదవ్ పై మంత్రి జగదీశ్వర్ రెడ్డి అక్రమంగా కేసులు పెట్టి పీడీ యాక్ట్ పెట్టడాన్ని నిరసిస్తూ ముఖ్యమంత్రి వెంటనే జగదీశ్వర్ రెడ్డిని మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేసి వెంటనే అరెస్టు చేయాలని బహుజన సమాజ్ పార్టీ విజ్ఞప్తి చేసింది. బీసీ వర్గానికి చెందిన నల్గొండ డీసీఎంఎస్ చైర్మన్ వట్టే జానయ్య యాదవ్ పై మంత్రి జగదీశ్వర్ రెడ్డి అక్రమంగా కేసులు బనాయించి పీడి యాక్టు పెట్టి రాష్ట్రంలో బీసీ వర్గాలను భయం భ్రాంతులకు గురి చేయాలని చూస్తున్నారన రాష్ట్రంలో బడుగు బలహీనవర్గాల పైన మరియు రైతుల పైన అక్రమ కేసులు బనాయిస్తూ పిడి యాక్ట్ లు బనయిస్తున్నారని జగదీశ్వర్ రెడ్డి ఎమ్మెల్యే మంత్రికాక ముందు ఎన్ని ఆస్తులు ఉన్నాయో మంత్రి అయ్యాక అక్రమంగా వేల కోట్లు సంపాదించినాడని వీటిపై సిబిఐ విచారణ జరిపించాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేస్తున్నాము. లేనియెడల బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని బహుజన్ సమాజ్ పార్టీ కోరుట్ల పట్టణ అధ్యక్షుడు జగిత్యాల జిల్లా మైనార్టీ కన్వీనర్ మొహమ్మద్ ముజాహిద్. చెప్పారు. ఈరోజు కోరుట్ల నియోజకవర్గంలో ఆర్డిఓ ఆఫీస్ ముందర ధర్నా కార్యక్రమం నిర్వహించి ఆర్డిఓ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ కోరుట్ల మండల అధ్యక్షుడు మారంపల్లి శ్రీధర్, కోరుట్ల నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి శనిగారపు ప్రశాంత్, ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షుడు బొబ్బిలి కిషోర్, నవీన్, కిరణ్, తెడ్డు శేఖర్, తదితర నాయకులు పాల్గొన్నారు.




# గ్రామపంచాయతీ కార్యాలయంలో రక్షాబంధన్ మహోత్సవం

**మహాదేవపూర్ ఆగస్ట్ 31 (ప్రజామంటలు):** మహాదేవపూర్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో రక్షాబంధన్ మహోత్సవం కనుల పండుగల జరిగింది మహిళా నేతలు అన్నమనేని అరుణ కాళేశ్వరం దేవస్థానం డైరెక్టర్ కుంభం పద్మ గ్రామ సర్పంచ్ శ్రీపతి బాపు ఉప సర్పంచ్ సల్మాన్ ఖాన్ గులాబీ సోదరులకు సాంప్రదాయ బద్ధంగా రాఖీ రక్షలు కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అన్నా చెల్లెలు అక్క తమ్ముళ్ల ఆప్యాయత అనుబంధానికి చిహ్నంగా సామరస్యత వెల్లి విరిసేలా రక్షాబంధన్ జరుపుకోవాలని మహిళా సోదరీమణులందరికీ సర్పంచ్ రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ వెన్నంపల్లి మహేష్ భరాస మండల యూత్ అధ్యక్షులు అలీమ్ ఖాన్ సీనియర్ మండల నాయకులు కూర తోట శ్రీహరి మాజీ ఎంపీటీసీ చిల్ల కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# అంతర్జాతీయ అధ్యక్షుని ప్రశంసలందుకున్న జిల్లా గవర్నర్ లయన్ కన్నా పరశురాములు



**జనగామ ఆగస్టు 31 (ప్రజామంటలు):** అవిభక్త వరంగల్ జిల్లా పరిధిలో విస్తరించి ఉన్న 320ఎఫ్ జిల్లా కు గత లయనిస్టిక్ సంవత్సరం 2022-23 లో జిల్లా గవర్నర్ గా పని చేసిన లయన్ కన్న పరశురాములు కు అరుదుగా లభించే అంతర్జాతీయ అధ్యక్షుని ప్రశంసా పత్రం లభించింది. అంతర్జాతీయ అధ్యక్షుడు బ్రియాన్ ఇ శిహాన్ దస్తురితో కన్నా సేవలను ప్రశంసిస్తూ పంపిన ప్రశంసా పత్రం ఈ రోజు కన్న పరశురాములు కొరియర్ ద్వారా అందుకున్నారు. జిల్లాలో నూతన క్లబ్ ల విస్తరణ, సభ్యత్వ పెరుగుదల, లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ నిధికి విరాళాల సేకరణలో విశేష రీతిలో కృషి చేయడంతో పాటు క్లబ్ లకు అంతర్జాతీయ సంస్థ నిర్దేశించిన సేవా కార్యక్రమాలు నిర్వహించుటలో చక్కని మార్గ నిర్దేశం చేయుటలో కన్నా సఫలము అయ్యారు. సంవత్సరం ముగింపు దశలో కాన్స్టిటుషనల్ ఏరియా 6 ఇసామి దేశాల పరిధిలో నిర్వహించిన పోటీలో జూన్ నెలలో 5 నూతన క్లబ్ లు విస్తరించి సిల్వర్ అంబాసిడర్ గవర్నర్ అవార్డు కైవసం చేసుకున్న కన్నా ను సి. ఏ.6 ఏరియా లీడర్ పూర్వ ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఆర్. సునీల్ కుమార్ ప్రత్యేక జ్ఞాపికతో అభినందించారు. 1985 లో జనగామ క్లబ్ సభ్యునిగా లయన్స్ వసుదైక కుటుంబం లో చేరిన కన్న పరశురాములు 1992 జనగామ ఆబాద్ క్లబ్ చార్టర్ అధ్యక్షునిగా బాధ్యతల స్వీకరణ తో మొదలైన సేవా ప్రస్థానం జోన్ చైర్మన్, రీజియన్ చైర్మన్, జిల్లా క్యాబినేట్ కార్యదర్శి, పి. ఆర్. ఓ తదితర అనేక రకాల పదవీ బాధ్యతలు నిర్వహించారు. 2020-21లో సెకండ్ వైస్ జిల్లా గవర్నర్ గా వంద శాతం ప్రతినిధుల ఆమోదం పొంది ఎన్నికాయ్యారు. మరుసటి సంవత్సరం ఫస్ట్ వైస్ జిల్లా గవర్నర్ గా పదోన్నతి పొంది 2022-23 లో జిల్లా గవర్నర్ గా బాధ్యతలు చేపట్టి ప్రోది చేసుకున్న తన అనుభవాన్ని ఉపయోగించి అనూహ్యమైన రీతిలో ప్రగతిని సాధించి పెద్దల ప్రశంసలు, లయన్స్ సభ్యుల అభినందనలు, అభిమానం చూరగొన్నారు. ప్రస్తుతము 320 మల్టిపుల్ కౌన్సిల్ సంయుక్త కార్యదర్శిగా సేవలందిస్తున్న కన్నా కు అంతర్జాతీయ అధ్యక్షుని ప్రశంసా పత్రం లభించడం పట్ల ఇటు జిల్లా నాయకులు అటు మల్టిపుల్ నాయకులు అభిమానులు శ్రయోభిలాషులు అభినందనలు తెలిపారు.

# జనగామ శీనన్న కు రాఖీ కట్టిన నియోజకవర్గ మహిళలు



**జనగామ ఆగస్టు 31 (ప్రజామంటలు):** రక్షా బంధన్ వేడుకలను పురస్కరించుకుని జనగామ నియోజకవర్గ వివిధ మండలాల గ్రామాల నుండి వచ్చిన ప్రజా ప్రతినిధులు సోదరీమణులు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి కి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా జనగామకు కేసిఆర్ కేటీఆర్ అధిష్టానం అండదండలున్న మీలాంటి మంచి మనసు సేవా గుణం కల యువనాయకుడు రావాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి రాఖీ కట్టిన సోదరీమణులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# పార్థివ దేహానికి పూలమాల వేసి ఓదార్చిన అశోక్ రెడ్డి



**ఎల్కతుర్తి ఆగస్టు 31 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండలం కిసాన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల తిరుపతి తండ్రి పెండ్యాల రాజయ్య పార్టీవ దేహానికి పూలమాల వేసిన టిపిసిసి సభ్యులు బొమ్మనపల్లి అశోక్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గౌర్రె మహేందర్, డిపార్ట్మెంట్ అధ్యక్షులు రత్నాకర్, మండల నాయకులు పాక రమేష్, అంబాల రమేష్, గోపాల్పూర్ గ్రామ శాఖ అధ్యక్షులు తిరుపతి, సూరారం భాస్కర్, మొదలగువారు నివాళులర్పించారు.

# జనగామ జిల్లాలో రక్షాబంధన్ వేడుకలు



**జనగామ ఆగస్టు 31 (ప్రజామంటలు):** జనగామ జిల్లాలో గురువారం రక్షాబందన్ వేడుకలు ఘనంగా జరిగాయి. అన్నదమ్ములు లకు అక్క చెల్లెలు రాఖీలు కట్టి సంతోషాన్ని పంచుకున్నారు. సుదూర ప్రాంతాల్లోనుండి ప్రజలు అయా అయా గ్రామాలకు చేరారు. పల్లె పట్నం అంతా కొలాహళంగా పండుగ వాతావరణం తలపించింది. ఇక జనగామ పట్టణంలో కౌన్సిలర్ మహంకాళి ఫ్యామిలీ ఏడుగురు అన్నదమ్ముల మధ్య ఒక చెల్లెలు రాజకళతో అన్నా తమ్ముళ్లకు మహంకాళి రాజేశ్వరరావు చంద్రశేఖర్, హరిశ్చంద్ర గుప్త, ఉమామహేశ్వర్, శ్రీనివాస్, నటరాజు, జగదీశ్వరరావు రక్షాబందన్ కట్టారు.

# నైపుణ్య శిక్షణ ద్వారానే మహిళా సాధికారత సాధ్యం

## - మహిళలు ఇంటికే పరిమితం కావద్దు
## - టీపీసీసీ సభ్యులు మర్రి ఆదిత్యరెడ్డి



**సనత్ నగర్ ఆగస్ట్ 31 (ప్రజామంటలు):** నైపుణ్య శిక్షణ, అంది వచ్చిన అవకాశాలతోనే మహిళల సాధికారత సాధ్యమవుతుందని, టీపీసీసీ మెంబర్ మర్రి ఆదిత్యా రెడ్డి అన్నారు. గురువారం సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని రామ్గోపాల్పేట, భోలక్ పూర్, బర్డన్ దొడ్డి, అమీర్పేట తదితర ప్రాంతాల్లో పర్యటించిన ఆయన మహిళ సంఘాల నేతలను కలుసుకొని రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్ మర్రి చెన్నారెడ్డి ఫౌండేషన్, సావిత్రమ్మ స్కిల్ సెంటర్ ద్వారా మహిళలకు అనేక రంగాల్లో జీవనోపాధి నైపుణ్యాలతో పాటు, సాధికారత కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఉన్నత విద్యనభ్యసించిన మహిళలు కేవలం ఇంటికే పరిమితమై, నిరుద్యోగులుగా మిగిలిపోకుండా, స్వశక్తితో ఎదిగి, తాము కుటుంబానికి ఓ పెద్ద దిక్కులా ఉంటామని నిరూపించాలన్నారు. వృత్తి, సాంకేతిక అంశాలపై నైపుణ్యాలను ఫౌండేషన్ తరపున అందిస్తామన్నారు. బర్డన్ దొడ్డిలో అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఒక వృద్దుడి ఇంటికి వెళ్ళి, పరామర్శించి, ఆర్థిక సాయం అందచేశారు. కార్యక్రమంలో టీపీసీసీ సెక్రటరీ ఎన్. విఠల్, డాక్టర్ శివ కుమార్ లాల్, ఎం. జగదీష్, సాయిగౌడ్, కృష్ణ యాదవ్, శైలేష్, జీ. శ్యామ్, విలాస్ రావ్, ఎం. నరేష్, సీబీ శంకర్, కాంతారావు, దశరథ్, ఆర్. కృష్ణ, బసవ రాజు, సత్యనారాయణ, కురుమ రాజ్, సురేష్, టీ. సాయి కుమార్, సంజీవరావ్, ఆంజనేయులు, సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

# మెజార్టీ ప్రజలంతా నమో..!

భారతీయుల్లో మోదీ పట్ల వైఖరి ఏమాత్రం చెక్కుచెదరలేదని, అది మరింతగా బలపడినట్లు తాజా అధ్యయనాలు వెల్లడించాయి. ఇకపోతే ఇప్పటికప్పుడు ఎన్నికలు జరిపినా మళ్లీ మోడీనే భారీ మెజార్టీతో గెలుస్తారని అంచనాలు. ప్రధానంగా వారసత్వ రాజకీయాలు లేకపోవడం, కటుఉంబపాలన ఛాలు లేకుండా ఉండడం కలసి వచ్చింది. అన్నింటికి మించి విదేశాల్లో భారత ప్రతిష్టను బాగా ఇనుమడింప చేశారన్న ప్రతిష్ట వచ్చింది. మొత్తంగా గతంతో పోలిస్తే విదేశాల్లో భారీతీయ ప్రతిష్ట పెరగడమే గాకుండా అనేక దేశాలు మనతో స్నేహహస్తం సాచాయి. ప్రధానంగా గల్ఫ్ దేశాల్లో కూడా గతంలో ఎప్పుడూ లేనంతగా ప్రతిష్ట ఇనుమడించింది. ఆర్థిక మందగమనం ఎలా ఉన్నా దేశంలో సమర్థమైన పాలన సాగేలా మోడీ తీసుకుం టున్న చర్యలు దేశంలోనే గాకుండా, ప్రపంచంలోనూ ప్రశంసలు వస్తున్నాయి. అగ్రరాజ్యాలు అమెరికా, రష్యాలతో స్నేహం చెడకుండా వాటితో బంధాన్నికొనసాగిస్తున్న తీరు మోడీ చాతుర్యానికి నిదర్శనంగా చూడాలి. రెండోసారి అధికారంలోకి వచ్చిన తరవాత అనేక కీలక నిర్ణయాలు తీసుకోవడం మోడీ ప్రభుత్వాని కే సాధ్యమయ్యింది. ప్రజల కోసం పని చేసేందుకు కృతనిశ్చయంతో ఉన్న ప్రభుత్వంగా మోడీ నిరూపిం చుకున్నారు. మోదీ సారథ్యంలోని రెండో ప్రభుత్వం ఎన్నో ప్రతిష్ఠాత్మకమైన విజయాలను సాధించింది. అన్నింటికి మించి 370 ఆర్టికల్ రద్దు చేయడం, కాశ్మీర్‌లో శాంతి నెలకొల్పడం, ఉగ్రవాదాన్ని ఎగదోస్తున్న పాక్‌ను ప్రపంచంలో ఏకాకి చేయడం అన్నది అద్భుతమైన విజయంగా చూడాలి. అది బిజెపి మాత్రమే చేయగలదని నిరూపించారు. జమ్మూకశ్మీర్‌కు స్వతంత్ర ప్రతిపత్తిని కల్పించిన ఆర్టికల్ 370ని రద్దు చేయడం ఒక చరిత్రాత్మకమైన నిర్ణయం. ఏడు దశాబ్దాలుగా అపరిష్కృతంగావున్న కశ్మీర్ సమస్యను ప్రధాని మోదీ ప్రభుత్వం 70 రోజుల్లో అనితరసాధ్యంగా పరిష్కరించింది. ఆర్టికల్ 370 రద్దుతో 2019 ఆగస్టు 5 చరిత్రలో నిలిచిపోతుంది. పార్లమెంటు తీసుకున్న నిర్ణయాలు చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖితమవుతాయనడంలో సందేహం లేదు. మోదీ సర్కార్ తీసుకున్న సాహసోపేతమైన ఆర్టికల్ 370 రద్దు నిర్ణయం తరవాత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి స్వదేశంలోనే కాక విదేశాల్లో సైతం బ్రహ్మరథం పడుతు న్నారు. ముఖ్యంగా ముస్లిం దేశాల్లో ఆయనకు ఎర్ర తివాచి పరుస్తు న్నారు. బహ్రెయిన్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ప్రభుత్వాలు తమ దేశ అత్యున్నత పౌర పురస్కారా లను మోదీకి ప్రదానం చేశాయి. దీంతో కశ్మీర్ విషయంలో పాకిస్థాన్ అంతర్జాతీయ సమాజంలో పూర్తిగా ఏకాకి అయ్యింది. ఇది మోదీ రాజనీతిజ్ఞతకు ఒక తిరుగులేని నిదర్శనంగా చూడాలి. ఇదే క్రమంలో అవినీతి నేతలకు ముచ్చెమటలు పట్టిస్తున్నారు. అవినీతి నేతలను బొక్కలో తోయడానికి మోడీ వెనకాడడని నిరూపించారు. ఇలా రాజకీయాలను అడ్డం పెట్టుకుని ప్రజా ధనాన్ని దోచుకున్న నేతలను అరెస్ట్ చేసినా, కేసులు పెట్టినా ప్రజలు జేజేలు పలుకుతారు. రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రధాని మోదీ పలు కీలక నిర్ణయాలను తీసుకోవడమే గాకుండా వాటిని అమలు చేసి చూపారు. చంద్రాయాన్ సక్సెస్ కావడం ఆకాశమంత విజయంగా చూడాలి. శాస్త్ర సాంకేతిక రంగంలో ఇదో మైలురాయి. ఈ స్ఫూర్తితో ఆదిత్య మిషన్ ప్రారంభం అయ్యింది. ప్రపంచంలో ఇస్రో ఘనత పెరిగింది. ఇస్రో శాస్త్రవేత్తలకు కూడా మోడీ అండగా ఉన్నారు. భారతదేశ అంతరిక్ష ప్రస్థానంలో ప్రతిష్ఠాత్మకమైన చంద్రయాన్–3 ప్రాజెక్ట్ విజయవంత కావడం మనకు గర్వకారణం. ఇప్పటి వరకు అమెరికా, రష్యా, చైనా దేశాలు మాత్రమే చంద్రుడిపై పరిశోధనలు చేశాయి. చంద్రయాన్–3తో ఆ దేశాల సరసన భారత్ కూడా చేరింది. సంస్కరణల్లో వేగం, ప్రతి ఒక్కరికీ సంక్షేమం, సామాజిక న్యాయం వంటి విషయాల్లో మోదీ సర్కార్ మొదటి విడత పాలనలో కంటే ఈ వంద రోజుల్లోనే విశేష స్థాయిలో సత్ఫలితాలు సమకూరాయి. ఇకపోతే ముస్లిం మహిళలకు రక్షణగా ట్రిపుల్ తలాక్ రద్దుకూడా అతిపెద్ద విజయంగానే చూడాలి. భారతదేశంలోని ముస్లిం మహిళలకు సామాజిక ప్రతిష్ఠను, గౌరవ మర్యాదలను అందించేందుకై మోదీ ప్రభుత్వం చేస్తున్న కృషికి ఈ చట్టం నిదర్శనంగా చూడాలి. ఈ విజయాలను చూస్తున్న ప్రజలు ఇప్పుడు ఉమ్మడి పౌరస్మృతి కావాలని కోరుకుంటున్నారు. అలాగే రాజకీయా సంస్కరణలు కూడా కోరుకుంటున్నారు. దేశంలో అవినీతి రహిత రాజకీయాలను ప్రజలు కోరుకుం టున్నారు. ఈ దిశగా మోడీ కఠిన చర్యలకు ఉపక్రమిస్తే ప్రజల మద్దతు సంపూర్ణంగా ఉంటుంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీఏ రెండో ప్రభుత్వం సాహసో పేతమైన నిర్ణయాలతో పురోగమించాలని కోరుకుంటున్నారు. ఇకపోతే దేశరక్షణ వ్యవస్థలో ఒక అతి పెద్ద సంస్కరణకు మోదీ సర్కార్ పూనుకున్నది. ఫలితంగా ప్రధాని మోదీ నాయకత్వ పటిమ, పాలనా దక్షతపై ప్రజల్లో నమ్మకం పెరిగింది. దీర్ఘకాల ప్రయోజనాలపైనే మోదీ సర్కార్ దృష్టిని కేంద్రీకరించింది. ఈ క్రమంలో దేశం ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై ఇంకా యుద్ధంచేయాల్సి ఉంది. అవినీతి రహిత పాలనతో పాటు రాజకీయ అవినీతిని పారద్రోలాలి. రాజకీయాల్లో వారసత్వాన్ని రూపుమాపాలి. ఒకేదేశం, ఒకే చట్టం అన్ననినాదం రావాలి. జనాభా నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలి. ఇవన్నీ సాకారం చేసే దిశగా అడుగులు వేస్తే మోడీ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారు. అలాగా భారత్ బలమైన దేశంగా ఎదుగు తుంది. ఇవన్నీ ఎలా ఉన్నా ప్రజల్లో కూడా సానుకూలత భారీగా ఏర్పడింది. అందుకే ఇప్పుడంతా నమో అంటున్నారు.




## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు ఒక కథను ప్రచురిస్తున్నాం. ముఖ్యంగా బాలల కథలకే ప్రాధాన్యత ఇస్తున్నవిషయాన్ని గమనించి ఉంటారు. ఇందులో ప్రచురించిన కథలలో, ఎంపిక చేసిన వాటిని "యూ ట్యూబ్ " లో కూడా పెట్టగలము. కథకులు ఈ విషయాన్ని గమనించి, సంభాషణలు చిన్నవిగా, వర్ణన తక్కువగా, సూటిగా విషయాన్ని చెప్పే కథలను పంపండి. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.com కు పంపవచ్చు....

-ఎడిటర్


# మనో సంకల్పం..!



ఉద్ధరేదాత్మనాత్మానం నాత్మానమవసాదయేత్ ? ఆత్మైవ హ్యాత్మనో బంధుః ఆత్మైవ రిపురాత్మనః ? ఎన్నో పూజలూ, నోములు, వ్రతాలు చేస్తే,దైవం కరుణించి అమ్మకు ఇచ్చిన వరప్రసాదం నేను.హొచలనం లేని నాకాళ్ళు చూసి అమ్మ కన్నీళ్లు పెట్టుకునేది.నేను చూడని క్షణం.. నా జీవితం ఎలా సాగుతుందో? అని తల్లడిల్లేది. తేజస్సు ఉట్టిపడుతున్న నా ముఖం చూస్తూ..నా బిడ్డ రాజా అని ముద్దుపెట్టుకునేది. నాలోనే తన సంతోషాలు,ఆనందాలు శోధిస్తూ,నేనే తన ప్రపంచం అనేలా మురిసిపోవడం అలవాటు చేసుకుంది.. కుంటి రాజా అంటూ వేళాకోళం చేస్తున్న సమాజాన్నీ ధైర్యంగా ఎదుర్కోవడం నాకు నేర్పుతూనే,ఎదలో బాధ మెలిపెడుతున్నా..తన కన్నీటిని దాచుకుంటూ,చిరునవ్వులు నాపై వెన్నెల జల్లులా కురిపించేది. నాబిడ్డ నడవలేడే !ఆడలేడే అంటూ దిగులు పెట్టుకునేది కాదు. తప్పటడుగులు వేయాలంటే మరో మూడు కాళ్ళ చక్రాల బండి తోడుచేసింది! అడుగు తీసి అడుగు వేయాలంటే.. మొత్తం ఐదు కాళ్ళు అని వెక్కిరించే వారు. అవహేళన చేస్తూ చూట్టూ చేరేవాళ్ళు..ఎందరో..అవమానం పంటి బిగువున భరించేది.. నాకు నేనుగా నిల్చోగలిగే వయసు వచ్చేసింది రెండు చంకల్లో రెండు చెక్క కాళ్ళు నవ్వే వారి దృష్టిలో నేను నాలుగు కాళ్ళతో కదలలేక కదిలే మరబొమ్మ అనేవారు.. ఎందరు నన్ను గేలిచేస్తున్నాహొ అమ్మ మాత్రం నన్ను రాజులానే చూసేది ఎన్నో ఇంస్పైరింగ్ కథలు చెప్పేదిహొ రామాయణ భారత భాగవతాలు చదివించేది అన్నీ సరిగా ఉండి మనిషి సాధించలేనిది నువ్వు సాధించి చూపాలిరా కన్నా లక్ష్యాన్ని చూపేది. అమ్మ అంటే ఆదిగురువు అంటారు ఇందుకేనేమో..! కుటుంబం భారం పెరిగింది నేనే ఇంటికి జీవనాధారం అయిన క్షణం. రెండు చేతి కర్రలు వదిలేసా. మూడు చక్రాల ఆటో రిక్షాని ఆశ్రయించా. నా చదువుని ఇంట్లో ఉండే కొనసాగించా ...పస్తులుండే నా కుటుంబం,హొనాలుగు ముద్దలు తృప్తిగా తింటుంది. నవ్విన నోళ్ళే సేహబాస్ అంటున్నారు.. ఎక్కడ మొదలైనా ఎలా మొదలైనా జీవితం సరైన మార్గంలో నడిపిస్తే .. గెలుపు బాట ముందు నిలుస్తుంది.హొగెలుపు సులువు కాదని అనుభవం తెలిసింది. నేడు అవమానాలు వినిపించడం లేదు .ఛీత్కారాలు కనిపించడం లేదు. నా స్వశక్తి పట్టుదల ఆత్మాభిమానం ముందుహొతలవంచి నిలుచున్నాయేమో.. నాకు దూరంగా జరిగిపోయేవాళ్ళుహొ నాకోసం నిరీక్షిస్తున్నారు ఒక్కమాటకోసమ్ .. ఎక్కడ సాయం అడుగుతానో అనిహొతప్పుకునేవాళ్లంతా నేడు నా సహాయం కోసం అర్థిస్తున్నారు. కొత్తగా నా అధరాలపై చిరునవ్వు.. ఎందుకంటే పెద్ద కార్పొరేట్ కంపెనికి సి.ఇ.ఓ గా బాధ్యతలు నిర్వహిస్తున్నందుకు.

**రాము కోలా. దెందుకూరు.ఖమ్మం.9849001201.**

# సుపుత్రులు కులాభరణులు..



పున్నామో నరకత్రయా ఇతిపుత్ర:" అని లోకోక్తి. అనగా పుత్రులు కన్న తల్లిదండ్రులను నరకం నుండి తప్పిస్తారు. అపుత్రస్యగతిర్నాస్తి" అని సూక్తి. పుత్రులు లేని వారలకు సద్గతులు గల్గవు. ఆంధ్ర మహాభారతం లో ఆదిపర్వంలో ఆది కవి నన్నయ్యగారు పుత్రులను గురించి చెబుతూ " నిత్యమై న ధనము- నిర్మల కీర్తియ" అన్నారు. నిర్మల కీర్తిని సంపాదించిన కుమారుల వల్ల కన్న వారికి తేజస్సు కలుగుతుంది. తనయులు ఉత్తముల యితే తల్లిదండ్రులకూ, వారి వంశానికి, సమాజానికి దేశానికి ఎంతో పేరు ప్రఖ్యాతులు కలుగుతాయి. ఆ కుమారులే చెడ్డవారు అయితే కన్నవారికి ఎంతో అప్రతి ష్ట. గుణవంతుడైన పుత్రుడే ఎంతో ప్రసన్నుని చేస్తాడు. శ్రీనాథ మహాకవి పల్నాటి వీరచరిత్ర లో ఇలా తెలిపాడు. తండ్రి కష్టంబు దప్పింపలేని- పుత్రుడుండిన నేమిపోయిన నేమి" అని అన్నాడు. కాశీ ఖండకావ్యంలో జననీ జనకులగొల్చుట కంటెను తనయున కత్యధికమైన ధర్మముగ లదే" యన్నాడు. అలాగే సుమతి శతకారుడు తన శతక పద్యాలలో కంఎ "పుత్రోత్సాహము తండ్రికి పుత్రుడు జన్మించినపుడె పుట్టదు జనులా పుత్రుని కనుగొని పొగడగ పుత్రోత్సాహంబునాడు- పొందురు సుమతీ" అంటూ పుత్రులను పొగడాలి అంటే ఆ పుత్రుడు గుణవంతుడై ఉండాలి. ఉత్తముడై సమర్థుడై ఉండాలి. అప్పుడే కన్న వారికీ వంశానికి కీర్తి అన్నాడు. ప్రాచీన కవి పాల్కురికి సోమనాథుడు బసవ పురా ణంలో ఇలా అన్నాడు.

"కులదీపకుడు బుట్ట- కులము వర్ధిల్లు కులనాశకుడు బుట్ట కులమెల్ల ద్రంగు" అన్నాడు. యోగి వేమన తమ నీతి శతకంలో తనయుడు అనుపమ సద్గుణ సమృద్ధిచే, మాతాపితలకు ఆనంద కరుడు కావాలి. అపుడే ఆ తనయునికి జన్మ సాఫల్యం కలుగుతుంది.

వేమన ఒక పద్యంలో- "తల్లిదండ్రి మీద దయలేని పుత్రుడు/పుట్టలేనివాడు గిట్టనేమి?/ పుట్టలోని చెదలు పుట్టవా గిట్టవా" అంటూ/ "నందనుడు పెరిగి పెద్దల/

కందరికి విధేయుడైన నానందమగున్/ బొందిక చెడి సత్పురుషుల/నిందను బడజింతగలుగు విక్కము వేమా" అని వచించారు.మార్కండేయ పురాణంలో మారన- /"పుత్రుడు పుట్టమి మేలుకు/పుత్రుడు జన్మించుటకంటే బురుషనకు దు/ష్పుత్రుడు దహించు నిజ చా/రిత్రాగ్నిని దండ్రిమనము రేయును బగలున్" అన్నాడు. శ్రీనాథుడుకు పుత్రత్వంబుకంటె నపుత్రత్వం బు మేలు అన్నాడు. తెనాలి రామకృష్ణ ఇలా తెలిపాడు. శీ లాలిత్యము- నిత్య శుద్ధియు- గుణోత్సేకంబును న్గల్గియు ర్వేల స్ఫూర్తితో ప్రకాశించే తండ్రి అనే సముద్రంలో చంద్రునిలాగా జన్మించాలి కుమారుడు. అలాకాకుండా పాపాత్ముడై పుడి తేసాల గ్రామఖనిలో జాత్సల్ప పాషాణము పుట్టినట్లుంటుంద"ని వర్ణించాడు. కొడుకులు కీర్తిమంతులైతే తల్లిదండ్రులకు స్వర్గం- అపకీర్తి పరులైతే నరకం. కీర్తిమంతులైతే తల్లిదండ్రులకు ఒక వెలుగు అనగా కీర్తి లభిస్తుంది. మూఢుల వలన మాతాపితరులకు అలాంటి వెలుగు లభించదు. జీవిత మంతా చీకటిననుభవించవలసినదే.

కీర్తిని సంపాదించి కన్నవారికీ, వంశానికీ మంచి పేరు తేవాలి కుమా రులు. ఉత్తమ గుణ సంజాతులు కావాలి. కొడుకులు కీర్తిమంతులైతే తల్లిదండ్రులకు స్వర్గం- అపకీర్తిపరులైతేనరకం. కీర్తిమంతులైన పుత్రుల వలన మాతాపితరులకు అలాంటి వెలుగు లభించదు. జీవితమంతా చీకటిననుభవించవలసినదే.


## తెలుగు భాషా సర్వతోముఖ అభివృద్ధికి బాటలు వేసిన

# భాషా నిలయం

### సెప్టెంబర్ 1...శ్రీ కృష్ణ దేవరాయాంధ్ర భాషా నిలయం వ్యవస్థాపక దినం



నిజాం రాజ్యంలో తొలి తెలుగు గ్రంథాలయం స్థాపన ఎప్పుడు ఎక్కడ జరిగిందో చాలా మందికి తెలియదు. శ్రీ కృష్ణ దేవరాయాంధ్ర భాషానిలయం హైదరాబాదు లోని ప్రాచీన గ్రంథాలయము. అప్పటి రాంకోఠిలోగల రావిచెట్టు రంగారావు బంగాళాలో స్థాపించడం జరిగింది. తొలుత కొంతకాలం తమ బంగళాలోనే నిర్వహించబడ్డ భాషా నిలయానికి రావిచెట్టు సహధర్మ చారిణి లక్ష్మీ నరసమ్మ సేవలను అందించేది. ఆమెనే శ్రీకృష్ణ దేవరాయ ఆంధ్ర భాషా నిలయముకు అవసరమైన ఇల్లు కొనడానికి 3,000 రూపాయలు విరాళ మివ్వగా, ఆ డబ్బుతో ఇప్పుడు సుల్తాన్ బజార్ లో భాషా నిలయం భవనం ఉన్న చోటనే 1910లో ఒక పెంకుటిల్లు కొని, కొన్ని మార్పులు చేసి అందులో గ్రంథాలయం నెలకొల్పడం విశేషం. తెలుగంటే వారికి వల్లమాలిన అభిమానం గల రంగారావు, కొమర్రాజు లక్ష్మణరావుతో కలసి శ్రీ కృష్ణదేవరాయ ఆంధ్రభాషా నిలయం, తర్వాత విజ్ఞాన చంద్రికా గ్రంథ మండలిని స్థాపించారు. ఒక సంస్కృత గ్రంథాలయాన్ని స్థాపించి, దాని అభివృద్ధికి తోడ్పడి శ్రీ శంకర భగవత్పూజ్యపాద గీర్వాణరత్న మంజూష అన్న పేరుతో సంస్కృత గ్రంథాలయాన్ని ఆ గ్రంథాలయంలో కలిపారు. అందులో చతుర్వేదాలు, దశోపనిషత్తులు, అష్టాదశ పురాణాలు, కావ్యాలు, నాటకాలు ఇత్యాది సంస్కృత ప్రబంధాలెన్నో కొనుగోలు చేసి సేకరించి పాఠకుల సౌకర్యార్థం ఉంచారు. ఈ గ్రంథాలయం తాలూకు రెండువేల రూపాయల విలువపై వచ్చే వడ్డీతో ప్రతియేట కొత్తగా వచ్చే సంస్కృత గ్రంథాలు కొనుగోలు చేసేవారు. అలా గ్రంథాలయం మొదట రంగారావు ఇంట్లోనే స్థాపించ బడింది. ఈ గ్రంథాలయం సెప్టెంబర్ 1, 1901 సంవత్సరంలో (ప్లవ నామ సంవత్సరం శ్రావణ బహుళ తదియ ఆదివారం) హైదరాబాదులోని రామ కోటి ప్రాంతంలో స్థాపించ బడింది. ఇది తెలంగాణా ప్రాంతంలో మొదటి గ్రంథాలయం. దీని స్థాపనతో ప్రారంభమైన నిజాం రాష్ట్ర ఆంధ్రోద్యమం తెలంగాణా ప్రజలలో చైతన్య కలుగజేసి తెలుగు భాషా సంస్కృతుల పునరుజ్జీవనానికి అపారమైన కృషి జరిపింది. నాటి వ్యవస్థాపక సమావేశానికి పాల్వంచ, భద్రాచలం సంస్థానాధిపతి రాజా పార్థసారథి అప్పారావు అధ్యక్షత వహించారు. ఆ గ్రంథాలయం తొలి అధ్యక్షుడుగా రాజానాయని వెంకట రంగారావు బహదూర్, కార్యదర్శిగా రావిచెట్టు రంగారావు ఎన్నికయ్యారు. ఆనాటి సభలో పాల్గొన్న పెద్దలలో మునగాల రాజా నాయని వెంకట రంగారావు, రఘుపతి వెంకటరత్నం నాయుడు, డా. ఎం.జి.నాయుడు, ఆదిపూడి సోమనాథరావు, శ్రీ మైలవరపు నరసింహశాస్త్రి, రావిచెట్టు రంగారావు, ఆదిరాజు వీరభద్రరావు, కొఠారు వెంకట్రావు నాయుడు పేర్కొనదగినవారు. ఈ సంస్థ ప్రథమ గౌరవ కార్యదర్శి రావిచెట్టు రంగారావు 1910లో స్వర్గస్థులు కాగా, ఆయన స్థానంలో కర్పూరం పార్థసారధి నాయుడు కార్యదర్శిగా గ్రంథాలయానికి స్వంత భవనం నిర్మించాలని సంకల్పించారు. రంగారావు సతీమణి శ్రీమతి రావిచెట్టు లక్ష్మీ నరసమ్మ గారు భాషా నిలయానికి అవసరమైన ఇల్లు కొనడానికి 3,000 రూపాయలు విరాళం ప్రకటించారు. దానితో ఇప్పుడు సుల్తాన్‌బజార్ లో భాషా నిలయం భవనం ఉన్న చోటనే 1910లో ఒక పెంకుటిల్లు కొని, కొన్ని మార్పులు చేసి అందులో గ్రంథాలయం నెలకొల్పడం జరిగింది.1915 సంవత్సరంలో ఆంధ్ర పితామహుడిగా ప్రసిద్ధిచెందిన శ్రీ మాడపాటి హనుమంతరావు పంతులు కార్యదర్శి పదవిని చేపట్టిన తర్వాత పాత ఇల్లు స్థానంలో కొత్త భవనం నిర్మించడానికి దీక్ష వహించారు. నాయని వెంకట రంగారావు, కర్పూరం పార్థసారధి, నాంపల్లి గౌరీశంకర వర్మ, లాల్ జీ మేఘ్ జీల ఆర్థిక సహాయంతో నూతన భవన నిర్మాణం జరిగింది. ఈ భవనానికి ప్రఖ్యాత విద్యావేత్త కట్టమంచి రామలింగారెడ్డి సెప్టెంబర్ 30, 1921 తేదీన ప్రారంభోత్సవం చేశారు. భాషా నిలయం జంట నగరాలకే కాక తెలంగాణ ప్రాంతపు తెలుగు వారందరికీ కూడలి స్థలమైనది. ఉత్సవాలు, ప్రసంగాలు, సభలు, సమావేశాలు జరుపుకోవడానికి మంచి అవకాశం కలిగింది. శ్రీ కృష్ణదేవ రాయలు జయంతి ఉత్సవంతో ప్రారంభించి నన్నయ, తిక్కన, పోతన, వేమన మొదలైన మహాకవుల జయంతి ఉత్సవాలను ప్రతియేట జరుపుతూ ఉండేవారు. ప్రాచీన కవులే కాక కందుకూరి, గురజాడ, గిడుగు, కొమర్రాజు వంటి ఆధునిక భాషా సేవకుల జయంతులు, వర్ధంతులు కూడా జరుప సాగారు. భాషా నిలయం స్థావన జరిగి 25 సంవత్సరాల రజతోత్సవాలను 1927 ఫిబ్రవరి 16, 17, 18 తేదీలలో కావ్యకంఠ గణపతి శాస్త్రి అధ్యక్షతన జరిగాయి. అప్పటి గౌరవ కార్యదర్శి బూర్గుల రామకృష్ణా రావు ప్రధాన పాత్ర పోషించి రజతోత్సవ సంచిక ప్రచురించారు. దీని స్వర్ణోత్సవాలు 1952 సెప్టెంబరు 1వ తేదీనుండి మూడు రోజులపాటు అప్పటి ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు అధ్యక్షత వైభవంగా జరిగాయి. అప్పటి ఆంధ్ర ప్రభుత్వ ఆస్థానకవి శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి ప్రారంభోత్సవం చేశారు. భాషా నిలయ వజ్రోత్సవాలు 1962 సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య అధ్యక్షతన జరిగిన మూడు రోజుల ఉత్సవాలు నిర్వహించి వివిధ వజ్రోత్సవ సంచికను ప్రచురించారు. భాషా నిలయపు అమృతోత్సవం 1977లో అప్పటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు నేతృత్వంలో అత్యంత వైభవంగా జరిగాయి. శతాబ్ది ఉత్సవాలు 2002 సెప్టెంబర్ 16వ తేదీన భాషా నిలయం ప్రాంగణంలో అత్యంత వైభవంగా జరిగాయి. అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ ఉత్సవాలను ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగాక 2016 జూన్ 29నుండి తెలుగు భాషా నిలయంగా పేరు మార్చుకుని, సాహితీ ప్రియులకు ఉపకరిస్తున్నది. 2015 అక్టోబర్ 29నుండి నుండి సీనియర్ జర్నలిస్టు ఉదయవార్లు కార్యదర్శిగా, ప్రభుత్వ సలహాదారు కే.వీ. రమణాచారి గౌరవ అధ్యక్షులుగా, స్వాతంత్ర సమర యోధులు నూతి శంకర్ రావు కార్య నిర్వాహక అధ్యక్షులుగా, నేటికీ, సాహిత్య సభలూ, సమావేశాలు జరిపిస్తున్నారు. 2016లో రావిచెట్టు రంగారావు దంపతుల విగ్రహాలను ఆవిష్కరించారు. మూల నిధిని సమకూర్చుకుని, వడ్డీ డబ్బులతో తెలుగు భాషా పరిరక్షణకు పాటు పడిన మహనీయుల స్మృత్యర్థం మాసానికి ఒక సారి జయంతి వేడుకలు నిర్వహించి, వారి పేర్ల మీద 9 అవార్డులు, నగదు అందిస్తున్నారు.



రామ కిష్టయ్య సంగన భట్ల..
9440595494

ప్రజా మంటలు రచయితలకు మనవి

సామాజిక, రాజకీయ అంశాలపై విశ్లేషణాత్మక రచనలు ఆహ్వానిస్తున్నాం. జయంతి, వర్ధంతి ల రచనలకు పంపకండి. సామాజిక దృక్పథంతో, శాస్త్రీయ, తార్కిక దృష్టితో రాసిన రచనలకు ప్రాధాన్యత. మీ రచనలను వర్డ్ యూనీకోడ్, పేజ్ మేకర్ అను 7.0 ఫైల్‌లలో 350 నుండి 400 పదాలకు మించకుండా ఈమైల్ : prajamantalu@gmail.com కు పంపండి.

ఎడిటర్.

## ఇన్‌ఫ్లూఎంజా వ్యాధిపై అవగాహన




ఆదోని:ఇండియన్ మెడికల్ అసోసియేషన్, లయన్స్ క్లబ్ సంయుక్తంగా ఇన్‌ఫ్లూఎంజా (హెచ్3ఎన్2) వ్యాధిపై ఆదోని పట్టణంలో అవగాహన కల్పించారు. పట్టణంలో మాస్కులు, కరపత్రాలు పంచి చైతన్యం చేశారు. ఈ సందర్భంగా ఐఎంఏ అసోసియేషన్ సెంట్రల్ వర్కింగ్ కమిటీ మెంబర్ డాక్టర్ గోపీనాథ్, స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ హరీష్, అధ్యక్షురాలు డాక్టర్ ఉషారావు మాట్లాడారు. హెచ్3ఎన్2 దేశంలో ఎక్కువగా వ్యాపిస్తోందన్నారు. గాలి ద్వారా వ్యాప్తి చెందే వ్యాధి కనుక మాస్కులు ధరించడం, గుంపుల్లో ఉండకూడదని, ఎక్కడబడితే అక్కడ ఉమ్మి వేయరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ కిరణ్ కుమార్, ఈసీ మెంబర్ డాక్టర్ రఘునాథ్, లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ ధర్మారెడ్డి, రీజియన్ చైర్మన్ ప్రసాదరావు, ఈసీ మెంబర్లు, వనపరాజు, గోవింద రాజమూర్తి, గోవిందరావు పాల్గొన్నారు.

## సిసిఐ ద్వారా పత్తిని కొనుగోలు చేయాలి



ఆలూరు:పత్తిని ప్రభుత్వం సిసిఐ ద్వారా రైతుల నుంచి కొనుగోలు చేయాలని తెలుగు రైతు కమిటీ రాష్ట్ర కార్యదర్శి సి.నారాయణ రెడ్డి డిమాండ్ చేశారు. ఆలూరు టిడిపి కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులు పండించిన పత్తి గిట్టుబాటు ధర లేకపోవడంతో తీవ్ర నిరాశకు గురి అవుతున్నారన్నారు. అకాల వర్షాల వల్ల పత్తి తీవ్రంగా నష్ట పోయారని, శనగలను కూడా రైతు భరోసా కేంద్రాల్లో నామ మాత్రంగా కొనుగోలు చేస్తున్నారన్నారని అన్నారు. పూర్తి స్థాయిలో రైతులు పండించిన శనగలను ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఆర్థికంగా చితికిపోయిన రైతులకు ప్రభుత్వం రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఇలాగే కొనసాగితే రైతులకు సేద్యం భారంగా మారి క్రాప్ హాలిడే ప్రకటించే అవకాశం ఉందన్నారు. పంటలకు గిట్టుబాటు ధర లేక ఆలూరు ప్రాంతంలో బ్రతుకు దెరువు కోసం రైతులు వలసలు వెళ్తూన్నారన్నారు. వేసవి సమీపిస్తుండటంతో తాగు నీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు చెప్పట్టాలని ఆయన కోరారు. సమావేశంలో కుందన గుర్తి సర్పంచ్ పురుషోత్తం, టీఎన్టీయుసి జిల్లా నాయకులు నాగరాజు, పట్టణ అధ్యక్షుడు చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ వెంకటేష్, టీడీపీ నాయకులు జిలాని, తెలుగు యువత నాయకులు ఉరుకుందు,ఈరన్న పాల్గొన్నారు.

## సర్వర్ షట్ డౌన్.. నిలిచిన ప్రభుత్వ సేవలు

హిందూపురం : ప్రభుత్వ కార్యాలయాల్లో సర్వర్ పనిచేయకపోవడంతో ప్రభుత్వ సేవలన్నీ ఒక్కసారిగా నిలిచిపోయాయి. దీంతో ప్రభుత్వ ఉద్యోగులతో పాటు ప్రజలు సైతం ఇబ్బందులు పడ్డారు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రతిరోజు ఉదయం విధులకు హాజరైన వెంటనే ప్రభుత్వం రూపొందించిన ప్రత్యేక యాప్‌లో ముఖ ఆధారిత హాజరు వేయాల్సి ఉంటుంది. అయితే ఉదయం నుంచి సర్వర్ పని చేయకపోవడంతో ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు ముఖ ఆధారిత హాజరు సైతం వేయలేకపోయారు. దీంతో పాటు నిత్యం కళకళలాడే సబ్ రిజిస్టర్ కార్యాలయం ఒక్కసారిగా బోసిపోయింది. ఆర్థిక సంవత్సరం చివరి నెల కావడంతో పురపాలక సంఘ కార్యాలయంలో పట్టణ ప్రజలు వారు చెల్లించాల్సిన ఇంటి పన్నులు, నీటి పన్నులతో పాటు ఇతర పన్నులు చెల్లించడానికి కార్యాలయానికి వచ్చి సర్వర్ పని చేయకపోవడంతో వెనుతిరిగారు.

## కష్టాల్లో ఉన్న వారికి సాయం చేయాలి

రాయదుర్గం సాటి మనిషి కష్టాల్లో ఉంటే వారికి సహాయ సహకారాలు అందించి ప్రేమతో చూడాలని రాయదుర్గం ఎమ్మెల్యే, విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. స్థానిక ముస్లిం సామాజిక వర్గం రాయదుర్గం పట్టణ పొలిమేరలో ఏర్పాటుచేసిన 'దీని ఇస్తెమా' ఆధ్యాత్మిక సదస్సుకు హాజరై ముస్లిం మత గురువులు పెద్దలతో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజానికి మంచి చేస్తే తమకు కూడా మంచి జరుగుతుందన్నారు. ప్రజల్లో భక్తి భావం పెంపొందించేందుకు ఇస్తెమాను నిర్వహించడం హర్షణీయం అన్నారు. వీటివల్ల ధార్మిక భావం బలపడుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముస్లిం మత గురువులు హాజరై సందేశాలు ఇవ్వడం అభినందనీయం అన్నారు. మత గురువులు మాట్లాడుతూ అల్లా ప్రసాదించిన జీవితం, ఖురాన్ లో చెప్పబడిన సందేశం గ్రహించినప్పుడే జీవితం ధన్యం అవుతుందన్నారు. ప్రతిరోజు ఐదు పూటలా నమాజ్ చేయాలని, రంజాన్ మాసంలో ఉపవాస దీక్ష, పేదలకు జకాత్, ధనవంతుడు హజ్ మక్కాయాత్ర చేయాలన్నారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం సదస్సు ముగిసింది.ముఖ్య అతిథులుగా మూఫ్తీ జైద్‌సాబ్,మక్సు థాలం, మౌలానా రషీద్ ఆలం, అస్లాం, హాఫీజ్, అల్తాఫ్, మంజూరు,అబ్దుల్ వహాబ్ తదితరులు పాల్గొన్నారు. నిర్వాహకులు ముతవల్లి బాషా, ఇస్మాయిల్ ముస్తాక్, హబీబ్ జాకీర్, రహంతుల్లా ముస్తఫా, ప్రభుత్వ ఖాజీ సైఫుల్లా సబ్ మున్సిపల్ వైస్ ఛైర్మన్ శ్రీనివాస్ యాదవ్, ఫకృద్దీన్, దాదు, మున్నా రాయదుర్గం, కళ్యాణదుర్గం, కనేకల్, కంబదూరు తదితర ప్రాంతాలకు చెందిన ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# అక్రమ తవ్వకాలు.. అడ్డుకోని అధికారులు..

ఆసిఫాబాద్: జిల్లాలో గనుల శాఖ నిస్తేజంగా మారింది. నిర్దేశించిన భూ విస్తీర్ణంలో తవ్విన ఖనిజాన్ని తూకం వేసి అందుకు అనుగుణంగా సీనరేజి రుసుం విధించడం, అధికలోడ్ వాహనాన్ని జప్తు చేయడం, జరిమానా విధించడం మచ్చుకైనా కనిపించడం లేదు. వెరసి లీజు గడువు ముగిసినా.. ఇష్టానుసారంగా భారీ లోతుల్లో తవ్వకాలు జరపడం, ప్రమాదకరంగా ప్రధాన రహదారిని ఆనుకునే రాత్రీపగలు తెల్లసుద్దను పొక్లెయిన్‌తో వెలికితీయడం జిల్లాలో సర్వ సాధారణంగా మారింది. తనిఖీల ఊసే లేకపోవడం, వే-బ్రిడ్జి తొలగించడంతో గనుల యజమానుల అక్రమాలు ఆకాశమే హద్దుగా సాగుతున్నాయి. సరకు ఎంత పోతుందో, ఎంత మేర తవ్వుతున్నారో అనే లెక్కలు సంబంధిత శాఖ అధికారుల వద్ద లేకుండా పోయాయి.జిల్లాలో కంకర క్వారీలు, క్రషర్లు, తెల్లసుద్ద క్వారీలు మొత్తం 20 వరకు ఉన్నాయి. ఇందులో కాగజ్‌నగర్ క్రాస్ రోడ్ సమీపంలో 8 తెల్లసుద్ద క్వారీలు, 78 హెక్టార్లలో అంటే 192 ఎకరాల్లో విస్తరించి ఉన్నాయి. 20 సంవత్సరాల నుంచి అవి కొనసాగుతుండగా, నలుగురు వ్యక్తుల క్వారీల గడువు ముగిసింది. మరో నాలుగు మాత్రమే నడుస్తున్నాయి. తెల్లసుద్దను తవ్వాక వేబ్రిడ్జి వద్ద తూకం వేస్తే, సరకు బరువుకు సంబంధించిన సీనరేజి బిల్లు గనుల శాఖకు చెల్లించాలి. నాలుగు వరుసల జాతీయ రహదారి విస్తరణలో భాగంగా సంవత్సరం క్రితమే వేబ్రిడ్జిని తీసేశారు. ప్రస్తుతం గుత్తేదారే ఎక్కడో తూకం వేసి, అదే బిల్లును గనులశాఖకు చూపుతూ తోచినంత ముట్టజెప్తున్నారు. సిరామిక్స్ పైపుల తయారీకి వినియోగించే తెల్లసుద్దను మంచిర్యాల, హైదరాబాద్, మహారాష్ట్రకు తరలిస్తున్నారు. టన్ను తెల్లసుద్దకు గుత్తేదారు రూ.40 చొప్పున సీనరేజి చెల్లించాల్సి ఉంటుంది. 192 ఎకరాల్లో సాగుతున్న ఈ తవ్వకాలకు అడ్డూఅదుపు లేకుండా పోతుంది. ప్రస్తుతం రాంపూర్ సమీపంలో ఎలాంటి అనుమతులు లేకుండానే తెల్లసుద్ద తవ్వకాలు జరుగుతున్నాయి. రెండు, మూడు మీటర్ల లోతు మేర మాత్రమే తవ్వకాలు



జరిపాల్సి ఉండగా, 50 నుంచి 60 మీటర్ల లోతులో తవ్వుతున్నారు. ఈ ప్రాంతమంతా పెద్దపెద్ద గుంతలమయంగా మారింది. క్వారీలకు హద్దులు లేకపోవడంతో ఎక్కడ పడితే అక్కడ తవ్వకాలు చేపడుతూ, నిర్ణీత విస్తీర్ణానికి మించి ఖనిజ సంపద లూటీ చేస్తున్నారు. పరిమితికి మించి లోడ్‌తో, ఎలాంటి అనుమతులు లేకుండా వెళ్తున్న తెల్లసుద్ద లారీలను రవాణాశాఖ అధికారులు, పోలీసులు పట్టుకున్న ఘటన జిల్లాలో ఒక్కటీ లేదు. రెండేళ్ల క్రితం అటవీశాఖ అధికారులు తెల్లసుద్దను తరలిస్తున్న మూడు లారీలను పట్టుకుని సీజ్ చేశారు. అనంతరం అధికారులెవరూ వీటిపై దృష్టి సారించకపోడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఇన్నాళ్లు రహదారికి కొద్ది దూరంలో తవ్వకాలు జరిపిన గుత్తేదారులు ప్రస్తుతం పూర్తిగా రోడ్డును ఆనుకునే భారీ తవ్వకాలు చేపడుతున్నారు. ఈ విషయంలో ఆర్‌అండ్‌బీ అధికారులు సైతం పట్టనట్లుగానే ఉంటున్నారు. అంతర్రాష్ట్ర రహదారిపై, నిత్యం రద్దీగా ఉండే ప్రాంతంలో ఇలాంటి తవ్వకాలను అడ్డుకోవాల్సిన గనులశాఖ అధికారులు అటువైపు వెళ్లడమే మానేశారు. క్వారీల ఉన్నచోట వాహనం ఏ మాత్రం అదుపు తప్పినా భారీ గోతుల్లోకి వెళ్లి పెనుప్రమాదం సంబంధించే అవకాశం ఉంది. పూర్తిగా ఏజెన్సీ ప్రాంతమైన ఈ ప్రభుత్వ భూమిలో గిరిజనులను ముందుంచి బడా బాబులు, నేతలు ఖనిజ సంపదను కొల్లగొడుతున్నారు.

# చరవాణి నిషేధం.. అమలులో నామమాత్రం



కొడిమ్యాల:మానవ జీవితంలో చరవాణి ఒక భాగమైంది. ఉపాధ్యాయులు చరవాణి ఉపయోగించడం వలన పాఠశాల సమయం, విద్యా బోధనలో నాణ్యత, ఏకాగ్రత లోపిస్తుంది. దీన్ని అరికట్టడానికి ప్రభుత్వం, విద్యాశాఖ ద్వారా తరగతి గదుల్లో చరవాణిని నిషేధిస్తూ గతంలోనే జీవో జారీ చేసింది. కానీ దాని అమలులో అధికారుల అలసత్వంతో ఇప్పటికీ అనేక పాఠశాలల్లో ఉపాధ్యాయులు విచ్చలవిడిగా చరవాణులను వినియోగిస్తున్నారు. దీంతో విద్యార్థులు నాణ్యమైన విద్యకు దూరమవుతున్నారు. ఉన్నత పాఠశాల విద్యార్థులపై ఎక్కువగా ప్రభావం చూపుతుంది. త్వరలో పదో తరగతి పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో పాఠశాల అవసరాలకు కాకుండా వ్యక్తిగత విషయాలకు చరవాణులను ఉపయోగించకుండా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉంది. పాఠశాల తరగతి గదుల్లోకి చరవాణి తీసుకెళ్లడాన్ని నిషేధిస్తూ రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ద్వారా గతంలో ఉత్తర్వులు జారీ అయ్యాయి. జీవో ప్రకారం ప్రతి ఉపాధ్యాయులు తమ వెంట తీసుకొచ్చే చరవాణులను పాఠశాల సమయంలో ప్రధానోపాధ్యాయుని వద్ద ఉంచాలని, తిరిగి ఇంటికి వెళ్లే సమయంలో తీసుకుని వెళ్లాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. పాఠశాల విరామ సమయంలో, అత్యవసర సమయంలో ప్రధానోపాధ్యాయుని అనుమతి మేరకు చరవాణి ఉపయోగించడానికి మాత్రమే అవకాశం కల్పించినట్లు అధికారులు పేర్కొంటున్నారు. తరగతి గదుల్లోకి చరవాణి తీసుకెళ్లడాన్ని నిషేధించిన అధికారులు దాని అమలు తీరుపై పూర్తిస్థాయిలో దృష్టి సారించలేకపోతున్నారు. ఫలితంగా పాఠశాలల్లో చరవాణి వినియోగానికి అడ్డుకట్ట వేయలేకపోతున్నారు. తరగతి గదిలో ఉపాధ్యాయులు చరవాణి ఉపయోగించడం వల్ల పాఠశాల సమయం వృథా అవుతుంది. విద్యాబోధనకు ఆటంకం కలగడమే కాకుండా విలువైన సమయాన్ని విద్యార్థులు నష్టపోవాల్సి వస్తుంది. బోధన విషయంపై ఏకాగ్రత కోల్పోతున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులను అనుకరిస్తూ ఇంటి వద్ద చరవాణులను ఉపయోగిస్తున్నారు. పూర్తిస్థాయిలో చదువును పక్కనబెట్టి గంటల తరబడి సెల్‌ఫోన్లకే పరిమితమవుతున్నారు. తద్వారా క్రమశిక్షణ దూరమై, క్రమేపి చదువుల్లో వెనకబడిపోతున్నారు. మరోవైపు కొందరు ఉపాధ్యాయులు తమ సొంత వ్యాపారాల కోసం పాఠశాల సమయాన్ని వృథా చేస్తున్నారనే ఆరోపణలు సైతం వెల్లువెత్తుతున్నాయి. పాఠశాల సమయంలో పాఠశాలకు సంబంధించిన రికార్డులు, రిపోర్టులు వంటి అంశాలు, పాఠ్యాంశాలకు సంబంధించిన విషయాల్లో మాత్రమే ఉపాధ్యాయులు తమ చరవాణులను ఉపయోగించాల్సి ఉంటుంది. అనవసరంగా చరవాణి ఉపయోగిస్తూ పాఠశాల సమయాన్ని వృథా చేయకూడదు. ప్రభుత్వ ఆదేశాలను పాటించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులందరిపై ఉంది. ప్రతి ఉపాధ్యాయుడు తమకు తాముగా నైతికత పాటించి విద్యార్థులకు న్యాయం చేయాలి. పాఠశాల సమయంలో చరవాణులను వినియోగించకుండా చర్యలు తీసుకుంటున్నాం. ఇదివరకే అన్ని పాఠశాలల ఉపాధ్యాయులకు ఆదేశాలు జారీ చేశారు. ఎప్పటికప్పుడు పాఠశాలలను సందర్శిస్తూ, ఉపాధ్యాయుల సమావేశాలలో సైతం చరవాణిని పాఠశాల సమయంలో అవసరం లేని విషయాల్లో వినియోగించకుండా చర్యలు తీసుకుంటున్నాం

# జీవ వ్యర్థాల నిర్వహణపై నిర్లక్ష్యం

సిరిసిల్ల:పల్లెలు, పట్టణాల్లోని ఆసుపత్రుల నుంచి వచ్చే బయో, మెడికల్ వ్యర్థాల నిర్వహణలో నిబంధనలు పాటించడం లేదు. వీటిని సక్రమంగా నిర్వీర్యం చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటం ప్రజారోగ్యం, పర్యావరణానికి ముప్పుగా పరిణమిస్తోంది. చాలా మంది ఆర్‌ఎంపీ, పీఎంపీలు, మందుల దుకాణదారులు కాలం చెల్లిన మందులు, సిరప్‌లను మురుగు కాల్వల్లో పడేస్తున్నారు. వ్యర్థాలను శాస్త్రీయంగా నిర్వహించే ప్రక్రియ గాడి తప్పి అనర్థాలకు దారితీస్తోంది. స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకింగ్‌లో దేశంలో ఉమ్మడి జిల్లా ముందు వరుసలో ఉంది. అయితే బయో, మెడికల్ వ్యర్థాల నిర్వహణలో వెనకబడింది. పంచాయతీలు, పురపాలికలు ఆసుపత్రుల వ్యర్థాల సేకరణపై దృష్టి పెట్టకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై సిరిసిల్ల పురపాలికలో ఇటీవల ఆర్‌ఎంపీ, పీఎంపీలకు అవగాహన సదస్సు నిర్వహించారు. బయో, మెడికల్ వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో నిర్వీర్యం చేయాలి. వీటి నిర్వహణకు కరీంనగర్‌లో ఒకే ఇన్సులరేషన్ ఏజెన్సీ ఉంది. ఉమ్మడి జిల్లాలోని ఆసుపత్రులన్నింటి నుంచి వ్యర్థాలను వీరే సేకరిస్తారు. ఆసుపత్రుల నుంచి వెలువడే వ్యర్థాలను బట్టి నెలకు కొంత మొత్తం చెల్లించి ఈ ఏజెన్సీకి అప్పగిస్తారు. దీనికోసం ఆసుపత్రుల్లో నీలం, ఎరుపు, పసుపు రంగుల్లో మూడు రకాల డబ్బాలను ఏర్పాటు చేస్తారు. రోగుల శస్త్రచికిత్సల్లో తొలగించిన టిష్యూ (శరీర భాగాలు), ఫ్లూయిడ్స్, కత్తులు, రక్తపు మరకల దూది, వస్త్రాలు, సూదులు ఇలా వేర్వేరుగా ఉంచుతారు. వీటిని ఆసుపత్రిలో ప్రత్యేక ప్రదేశంలో ఉంచుతారు. ఏజెన్సీ క్రమం తప్పకుండా వీటిని తీసుకెళ్తుంది. వీటిని శాస్త్రీయ పద్ధతిలో నియమిత ఉష్ణోగ్రత వద్ద యంత్రంలో వేసి దహనం చేస్తారు. ఒకప్పుడు గాజు సిరంజీలు సూదులు వినియోగించేవారు. వీటిని సరిగా శుభ్రపరచక వ్యాధుల వ్యాప్తికి కారణమవుతున్నాయని డబ్ల్యూహెచ్‌వో (ప్రపంచ ఆరోగ్య సంస్థ) నిషేధించింది. ఒకసారి వాడి పడేసే (సింగిల్ యూజ్) సిరంజీలు, సూదులు వాడుతున్నారు. ప్రమాదాల్లో రక్తస్రావం జరిగినపుడు కట్టుకట్టడం వాటికి ఉపయోగించిన దూదిని అక్కడే పడేస్తుంటారు. వీటితోపాటు ఇతర మెడికల్ వ్యర్థాలను చెత్తలో కలిపి పంచాయతీ చెత్త సేకరణకు ఇస్తుంటారు. వీటిని తరలించడం, వేరు చేయడంలో ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా సిబ్బంది వ్యాధుల బారినపడే ప్రమాదం ఉంది. చాలా గ్రామాల్లో వైద్యులు వీటిని చెత్తకుప్పలు, మురుగు కాల్వల్లో పడేస్తున్నారు. ఆసుపత్రుల్లో చికిత్స సమయంలో రోగుల నుంచి వెలువడే ఫ్లూయిడ్స్‌ను సీవరేజీ ట్రీట్‌మెంట్ చేయకుండానే డ్రైనేజీలోకి వదులుతున్నారు. డంపింగ్ యార్డులో పడేసిన యాంటీబయాటిక్స్



మందులు కుళ్లిపోవడం వల్ల వాటి నుంచి కొత్తరకం బ్యాక్టీరియాలు పుట్టుకొస్తున్నాయి. వాయు, జల కాలుష్యంతో మూత్రపిండాలు, కాలేయ సమస్యలు, హైపటైటిస్ వంటి వ్యాధులు వ్యాపిస్తున్నాయి.

## రూ.5 లక్షల విలువైన హల్దీరామ్ ప్యాకెట్ల చోరీ

ఆదిలాబాద్ : నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండలం శ్రీరాంపూర్ జాతీయ రహదారి 44పై కొందరు దొంగలు హల్‌చల్ చేశారు. ఓ కంటెయినర్ నుంచి రూ.5 లక్షల విలువైన హల్దీరామ్ తినుబండారాల ప్యాకెట్లను చోరీ చేశారు. పోలీసులు, వాహన చోదకుడు తెలిపిన వివరాల ప్రకారం.. నాగ్‌పూర్ నుంచి హైదరాబాద్‌కు హల్దీరామ్, మూంగ్‌దాల్ ప్యాకెట్ల లోడ్‌తో వెళ్తున్న కంటైయినర్‌ను కారు, మరో వాహనంలో వచ్చిన ఏడుగురు దొంగలు ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ వద్ద రాత్రి ఒంటి గంట సమయంలో ఆపారు. అందులో నుంచి దిగిన ఏడుగురిలో కొందరు డ్రైవర్ ప్రఫుల్ ఆనంద్ దబేకర్ వద్దకు వచ్చి తుపాకీతో బెదిరించి సీట్లో నుంచి పక్కకు తప్పించారు. కత్తులు, చేతులతో డ్రైవర్‌ను గాయపరిచారు. కంటెయినర్‌లోని రూ.5 లక్షల




విలువైన సరకును దొంగలు తాము తీసుకొచ్చిన మరో వాహనంలో(కారు కాకుండా) లోడ్ చేసుకున్నారు. అనంతరం దొంగల్లో ఒకరు ఆ కంటెయినర్‌ను నడిపారు. దొంగలు వచ్చిన కారులో డ్రైవర్‌ను ఎక్కించుకున్నారు. దొంగల వాహనాలు, కంటైయినర్‌ను 80 కి.మీ దూరం నడుపుకుంటూ శ్రీరాంపూర్ వరకు వచ్చారు. అక్కడి జాతీయ రహదారి సర్వీస్ రోడ్డుపై తెల్లవారుజామున అయిదు గంటల ప్రాంతంలో కంటెయినర్, డ్రైవర్‌ను వదిలిపెట్టి వెళ్లారు. గమనించిన స్థానికులు వెంటనే 100కు డయల్ చేశారు. దీంతో బాల్కొండ ఎస్సై గోపి ఆ స్థలానికి వెళ్లారు. దొంగలు అంతా యువకులేనని డ్రైవర్ పోలీసులకు తెలిపారు. గాయపడ్డ అతన్ని చికిత్స నిమిత్తం ఆర్మూర్ దవాఖానాకు తరలించారు. కంటైయినర్ ఇచ్చోడ వద్ద చోరీకి గురికావడం, బాల్కొండ వద్ద వదిలి వెళ్లడంతో ఇచ్చోడ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. బాల్కొండ పోలీసులు జీరో ఎఫ్ఐఆర్ కింద కేసు నమోదు చేసి ఇచ్చోడ పోలీస్‌స్టేషన్‌కు పంపారు. కంటైయినర్‌ను ఇచ్చోడ పోలీసులకు అప్పగించారు. క్లూస్‌టీమ్ వారు వచ్చి వేలిముద్రలు సేకరించారు. పోలీసులు బృందాలుగా ఏర్పడి దొంగల కోసం గాలిస్తున్నారు.

## రెండు పడక గదుల ఇళ్లు ఇవ్వాలని ఆందోళన



కరీంనగర్ :అర్హులైన పేదలకు రెండు పడక గదుల ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట ఐఏఎస్ మాజీ అధికారి ఆకునూరి మురళి లబ్ధిదారులతో కలిసి ఆందోళన చేపట్టారు. లబ్ధిదారుల ఎంపికలో శాసనసభ్యులు, కార్పొరేటర్లు డబ్బుల కోసం లబ్ధిదారులను పీక్కుతింటున్నారని ఆరోపించారు. రాష్ట్ర వ్యాప్తంగా లక్ష ఇళ్ల నిర్మాణం చేపట్టాలని అన్నారు.

## అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్‌ఎస్‌లో చేరికలు



కోదాడ : ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై వివిధ పార్టీల కార్యకర్తలు, నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. మునగాల మండలంలోని విజయరాఘవాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు సోమపంగు లక్ష్మయ్య, కొత్తపల్లి ఎల్లమ్మ, బీఎస్పీ గ్రామ కన్వీనర్ కొత్తపల్లి వెంకటేశ్వర్లు, 20కుటుంబాలు కోదాడలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. సంక్షేమ పథకాలను ప్రచారం చేయాలన్నారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు సుంకర అజయ్‌కుమార్, మునగాల మండల బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు తొగరు రమేష్, సోమపంగు సైదులు

# ధాన్యం కమీషన్లతో ఆర్థిక అభ్యున్నతి

సిరిసిల్ల: ధాన్యం కొనుగోళ్లలో ముందుంటున్న మహిళా సంఘాలు.. వచ్చిన లాభాలతో ఆస్తులను కూడబెట్టుకుంటున్నారు.. మార్కెట్ యార్డులకు ప్రత్యామ్నాయంగా మారిన కొనుగోళ్లతో వచ్చిన కమీషన్‌ను సభ్యుల ఆర్థిక అభ్యున్నతికి వాడుకుంటూనే గ్రామాల్లో స్థిరాస్తులను కూడబెడుతూ ఇతర సమాఖ్యలకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు.ఉమ్మడి జిల్లా వరి సాగులో రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలుస్తోంది. ప్రతి సీజన్‌లో లక్షల హెక్టార్ల సాగు విస్తీర్ణంతో ఏటా వానాకాలం, యాసంగి కలిపి లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తోంది. ఈ దిగుబడినంతా మార్కెట్ కమిటీలు, పౌరసరఫరాల శాఖలు కొనుగోలు చేయలేని పరిస్థితి. అప్పుడు వీరికి ప్రత్యామ్నాయంగా 2006 నుంచి ఐకేపీ (ఇందిరా క్రాంతి పథం) ద్వారా మహిళలు రంగంలోకి దిగారు. గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. నేటికీ కొనుగోళ్లు నిరాటంకంగా కొనసాగుతూనే ఉన్నాయి. ప్రభుత్వ మద్దతు ధరకు కొనుగోలు చేయడం.. నాణ్యత, తూకాల్లో మోసం లేకపోవడం.. అమ్మిన ధాన్యానికి చెల్లించాల్సిన మొత్తాన్ని చెప్పిన సమయానికి చేతికందడం వీరి ప్రత్యేకత. ఇటీవల వానాకాలం 14 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశారు. ఉమ్మడి జిల్లాలో గత రెండేళ్లలో నాలుగు సీజన్లలో ధాన్యం కొనుగోళ్లతో రూ.33.41 కోట్ల కమీషన్ మహిళా సంఘాలకు అందింది. 2006లో క్వింటాలు ధాన్యం కొనుగోలుపై రూ.12 కమీషన్ ఉండేది. ప్రస్తుతం కామన్ రకానికి రూ.31.25 'ఏ' గ్రేడుకు రూ.32 చెల్లిస్తున్నారు. ఇలా వచ్చిన సొమ్మును గ్రామైక్య సంఘాల్లో జమ చేసి అవసరమైన సభ్యులకు తక్కువ వడ్డీకి ఇస్తున్నారు. మరికొన్ని సంఘాలవారు స్థిరాస్తులను కొనుగోలు చేస్తున్నారు. పక్కా భవనాలు నిర్మించి అద్దెలకిస్తూ సంఘాలను బలోపేతం చేస్తున్నారు. కరీంనగర్‌లోని జీవనజ్యోతి సమాఖ్యకు ధాన్యం, మక్కల కొనుగోలు ద్వారా రూ.1.50 కోట్ల కమీషన్ వచ్చింది. వీరికి ప్రభుత్వం స్థలం కేటాయించడంతో నాబార్డు ఆర్థిక సాయంతో గోదాంను నిర్మించారు. దానిని ప్రస్తుతం పౌర సరఫరాలశాఖకు అద్దెకిస్తున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగిలోని మహిళా సమాఖ్యకు కేటాయించిన స్థలంలో కమీషను సొమ్ము రూ.19.50 లక్షలతో భవనాన్ని నిర్మించారు.



# భగీరథలో తగ్గుతున్న నీటి సరఫరా

కొల్లాపూర్: రోజురోజుకు నీటి సరఫరా తగ్గుతుండటంతో ఆందోళన నెలకొంది. మార్చి నుంచి ఏప్రిల్, మే, జూన్, జులై నెలలు కీలకంగా ఉన్నాయి. ఈ కాలానికి 5 టీఎంసీల నీళ్లు కావాల్సి ఉంది. నేటికి కూడా సంబంధిత అధికారులు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టలేదు. భగీరథ పథకానికి ప్రధానమైన కృష్ణానదిలో శ్రీశైలం తిరుగుజలాలు వేగంగా తగ్గిపోతున్నాయి. వేసవిలో మాత్రం తాగునీటికి కటకట తప్పదని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొల్లాపూర్ మండలం ఎల్లూరులో మిషన్ భగీరథ పథకం ద్వారా 6 జిల్లాలు (మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల, వికారాబాద్) పరిధిలోని 19 పురపాలికలు, 4 వేల గ్రామాలకు పైగా ప్రజలకు తాగునీటి సరఫరా చేయాలి. ఎంజీకేఎల్ఐలోని ఎల్లూరు లిఫ్ట్ ద్వారా భగీరథకు నీటిని అందిస్తున్నారు. ప్రస్తుతం ఎల్లూరు రేగుమాన్‌గడ్డ తీరంలో శ్రీశైలం తిరుగుజలాలు 10వ తేదీ శుక్రవారం నాటికి 830 అడు గుల మేర నిల్వ జలాలున్నాయి. 800 నుంచి 820 అడుగుల వరకు నీటి నిల్వ ఉంటేనే ఎత్తిపోసుకోవడానికి అవకాశం ఉంటుంది. ప్రస్తుతం 30 అడుగుల మేర తిరుగుజలాలు ఉన్నాయి. ఈ పరిస్థితుల్లోనూ ఇప్పటికీ మహాత్మాగాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల (ఎంజీకేఎల్ఐ) నుంచి పొలాలకు సాగునీరందిస్తున్నారు. భగీరథకు నీటిని సరఫరా చేసే ఎల్లూరు జలాశయం సామర్థ్యం కేవలం 0.35 టీఎంసీలే. గ్రామాల్లో ప్రతి మనిషికి 100 లీటర్లు, పురపాలికలో 135 లీటర్ల ప్రకారం ప్రతిరోజు ఇంటింటికి తాగునీరు అందించాల్సి ఉంది. ఎల్లూరు భగీరథ ద్వారా రోజు 637 లక్షల లీటర్ల నీటి సరఫరా కావాల్సి ఉన్నా.. 560 లక్షల లీటర్ల జలాలు సరఫరా అవుతున్నాయి. ఒక్క కొల్లాపూర్ నియోజకవర్గంలోని 7 మండలాలు, పురపాలికకు 31 లక్షల లీటర్ల తాగునీటిని శుద్ధి చేసి సరఫరా చేయాల్సి ఉంది. కానీ శుక్రవారం నుంచి 25 లక్షల లీటర్ల నీటి సరఫరా మాత్రమే అవుతుండటం గమనార్హం. దీనికి కారణం ప్రధానంగా లీకేజీలు, అసంపూర్తి పనుల వలన నీటి వృథా కొనసాగుతోంది. 34 టీఎంసీల నీటి ఎత్తిపోత.. : ఎంజీకేఎల్ఐలోని ఎల్లూరు లిఫ్ట్ నుంచి మంగళవారం వరకు 34 టీఎంసీల నీటిని పంపులతో ఎల్లూరు జలాశయంలోకి ఎత్తిపోసినట్లు నీటిపారుదలశాఖ కొల్లాపూర్ డీఈ లోకిలాల్ చెప్పారు. 40 టీఎంసీల నీటి ఎత్తిపోతల లక్ష్యంగా ఉందన్నారు. ప్రస్తుతం 1, 2, 4 పంపులతో నీళ్ల ఎత్తిపోతల కొనసాగుతోంద%రి%న్నారు. 3వ పంపు మోటారుకు మరమ్మతులు జరుగుతున్నాయన్నారు. సాంకేతిక కారణాలతో 5వ మోటారు పని చేయడం లేదన్నారు. ఎల్లూరు



రేగుమాన్‌గడ్డ తీరంలో శ్రీశైలం తిరుగుజలాల నీటినిల్వ తగ్గిపోతోందని అయినా సాగు, తాగునీటికి నీటిసరఫరా చేస్తున్నామని డీఈ పేర్కొన్నారు. వేసవిలో తాగునీటి అవసరాల దృష్ట్యా సాగు నీటికి నీటి సరఫరా నిలిపివేతకు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. వేసవిలో ప్రజలు నీటిని పొదుపుగా వాడుకొని సహకరించాలని డీఈ కోరారు. ఈ నెలలోనే ఎండలు మండిపోతున్నాయి. తాగునీటి అవసరాలు కూడా పెరిగాయి. ఈ పరిస్థితుల్లో కొల్లాపూర్ పురపాలికకు 4 లక్షల లీటర్ల నీటి సరఫరా రోజు చేయాల్సి ఉండగా 2.50 లక్షల నీటిసరఫరా మాత్రమే జరుగుతోంది. దీనివలన విలీన గ్రామాలు, శివారు గ్రామాల్లో ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారు. ఇక మిగతా 6 జిల్లాల పరిధిలోని పురపాలిక, గ్రామాల ప్రజలకు 637 లక్షల లీటర్ల నీటి సరఫరాకు గాను 5.80 లక్షల నీటి సరఫరా జరుగుతోంది. ఏడాది పాటు 365 రోజులకు భగీరథకు 7.76 టీఎంసీల నీటి కేటాయింపు ఉంది. నిత్యం 0.56 నుంచి 0.60 టీఎంసీల వరకు నీళ్లను వాడుకుంటున్నారు. ఇప్పటికే 75 శాతం వరకు టీఎంసీల నీళ్లను భగీరథకు వాడుకున్నారు. ఈ వేసవిలో మాత్రం 5 టీఎంసీల నీళ్లు భగీరథకు కావాల్సి ఉంది. ఇప్పటి నుంచే తాగునీటి సరఫరాపై, ప్రత్యామ్నాయ చర్యలపై దృష్టి పెట్టకపోతే మే నుంచి తాగునీటి సమస్య తీవ్రం కావొచ్చని నిపుణులు, ప్రజలు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో గ్రామాల్లో చేతిపంపు బోర్లు, తాగునీటి పథకాలను వినియోగంలోకి తెచ్చేలా చర్యలు చేపట్టాలంటూ ప్రజలు కోరుతున్నారు.

# ఇసుక వ్యాపారంలో కొత్త మోసం

వరంగల్ : గోదావరి ఇసుక మాటున వ్యాపార దందా జోరుగా సాగుతోంది. నగరాల్లో ఇళ్లు, భవన నిర్మాణాలు పెద్ద ఎత్తున సాగుతుండడం అక్రమార్కులకు కలిసివస్తోంది. 'గోదావరి' పేరుతో స్థానిక వాగుల్లోని ఇసుకను అమ్ముతూ నిర్మాణదారుల నుంచి భారీగా వసూలు చేస్తున్నారు. ట్రాక్టర్‌ను రూ.5-6 వేలకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు. ఈ మర్మం తెలియని సామాన్యులు గోదా వరి ఇసుకనే కొనుగోలు చేస్తున్నామంటూ భ్రమ పడి భారీ ధర వెచ్చించి మోసపోతున్నారు. ఇసుకను అక్రమంగా కుప్పలు పోసి నిల్వ చేయడం చట్ట విరుద్ధం. అక్రమాల నియంత్రణకు ప్రభుత్వం పాలసీని రూపొందించి ఇసుక వ్యాపారాన్ని తెలంగాణ రాష్ట్ర మినరల్ డెవలప్‌మెంట్ సంస్థ(టీఎస్ఎండీసీ)కి అప్పగించింది. నిర్మాణాలు చేసుకునేవారు ఆ సంస్థలో రిజిస్ట్రేషన్ అయిన లారీల (వాహనాల) నెంబర్లపై సంస్థ వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకోవాలి. ఆన్‌లైన్‌లో బుకింగ్ చేసుకుంటే 18 టన్నుల (12 టైర్ల లారీ) ఇసుక రూ.10-11 వేల ధర ఉంటుంది.. సన్నపు రకం ఇసుకకు అదనంగా మరో రూ.వెయ్యి ఎక్కువ ధర పలుకుతోంది. రవాణా ఛార్జీలు వినియోగదారుడు భరించాలి. ఈ పద్ధతిన మాత్రమే గోదావరి ఇసుక అమ్మకాలు సాగాలి.. అక్రమ వ్యాపారులు.. టీఎస్ఎండీసీలో రిజిస్టర్ అయిన లారీల యజమానులు, డ్రైవర్లతో కుమ్మక్కై తప్పుడు పత్రాలతో ఇసుకను తెప్పించుకుంటున్నారు. టన్నుల కొద్ది ఇసుకను వారి ఇళ్ల వద్ద లేదంటే వారికి అనువైన స్థలాల్లో నిల్వ చేస్తున్నారు. నిర్మాణ పనులు చేసేవారికి డిమాండ్‌ను బట్టి ట్రాక్టర్‌కు రూ.5 నుంచి 6 వేల వరకు విక్రయిస్తున్నారు. ఇలా నర్సంపేటలో 25 ఈ దందా యథేచ్ఛగా



కొనసాగుతోంది. మహబూబాబాద్ జిల్లాలోని పలు ఏజెన్సీ మండలాల్లో గిరిజనేతరులు ఇసుక అమ్మకానికి అనుమతి ఉండదు. గూడూరు లాంటి చోట కూడా గోదావరి ఇసుక పేరుతో అమ్మకాలు సాగుతున్నాయి. ప్రభుత్వ అనుమతి పొందిన ఇసుక క్వారీల నుంచి నిత్యం వేలాది లారీలు వే బిల్లులపై కావాల్సిన వారికి రవాణా చేస్తుంటారు. అధికారులు ఎవరైనా పట్టుకుంటే వే బిల్లుల్లేకుంటే దానిని అక్రమ రవాణాగా భావించి ఇసుకను, వాహనాన్ని సీజ్ చేస్తారు. ఇలా తప్పుడు వే బిల్లులతో ఇసుకను తెచ్చి నర్సంపేటలో అక్రమ వ్యాపారుల వద్ద పట్టుకున్న సంఘటనలున్నాయి. కొందరు వ్యాపారులు గోదావరి ఇసుక మాటున వాగుల్లో, పంట భూముల్లో లభించే నాసి రకం ఇసుకను కలిపి విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇదంతా తెలిసినా పలువురు రెవెన్యూ అధికారులు మామూళ్లు తీసుకొని చూడనట్టు వ్యవహరిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి.

# ముంచుకొస్తున్న తాగునీటి ముప్పు



భూపాలపల్లి: నియోజకవర్గంలో శాయంపేట మినహా అన్ని మండలాలకు నిత్యం తాగునీరందిస్తున్న గణపురం మండలం గాంధీనగరం వద్దనున్న మిషన్ భగీరథ పథకానికి నీటి ముప్పు ముంచుకొస్తోంది. గణపురంలోని గణప సముద్రంలో నిర్మించిన ఇంటెక్‌వెల్ వద్ద నీరు రోజురోజుకు అడుగంటుతోంది. దీంతో వచ్చే వేసవిలో నీటి కొరత ఏర్పడే అవకాశాలున్నాయి. రెండేళ్ల క్రితం గణప సముద్రంలో ఇంటెక్‌వెల్‌ను నిర్మించారు. ఇక్కడి నుంచి పైపులైను ద్వారా భగీరథ పథకానికి నీటిని సరఫరా చేస్తారు. ఈ ప్రాజెక్టు గాంధీ నగరంలో ఉంది. అక్కడ నీటిని శుద్ధిచేసి గణపురం, రేగొండ, చిట్యాల, మొగుళ్లపల్లి, టేకుమట్ల, భూపాలపల్లిలోని కొన్ని గ్రామాలకు పైపులైన్ల ద్వారా తాగునీరు అందిస్తారు. ఇప్పటిదాకా అంతా సజావుగానే సాగింది. గతేడాది క్రాప్ హాలిడే ఇవ్వడంతో నీటి కొరత ఏర్పడ లేదు. ఈ సారి మాత్రం రైతులు మొత్తం 5 వేల ఎకరాల ఆయకట్టులో వరి పంటలు వేశారు. ఆ మేరకు చెరువు కింద అయిదు కాల్వలకు ఐబీ అధికారులు నీటిని పూర్తి స్థాయిలో విడుదల చేశారు. దీంతో 30 అడుగుల లోతు, నాలుగు మైళ్ల విస్తీర్ణంతో ఉన్న గణప సముద్రంలో ఇప్పటికే ఎనిమిది అడుగుల నీరు తగ్గింది. ఎంత కాదన్నా మరో మూడు నెలల పాటు కాల్వల్లోకి నీటిని విడుదల చేయాల్సిందే. ఈ క్రమంలో ఇటు వేసవికి తోడు అటు పంట పొలాలకు గణప సముద్రం లో నీరు ఇంటేక్ వెల్‌కు అందకుండా పోతాయి. ఇలాంటి పరిస్థితి వస్తుందనే అధికారులు ముందుగానే గణప సముద్రంలోకి గోదావరి జలా లను రప్పించాలని ప్రణాళిక రూపొందించారు. అప్పటి స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి రామప్ప చెరువు నుంచి గోదావరి జలాలను తెప్పించేందుకు గ్రావిటీ కెనాల్ నిర్మాణానికి రూ.18 కోట్లు మంజూరు చేశారు వంగపల్లివాణి చెరువు వద్దకే వచ్చాయి. ఇది విఫలం కావడంతో ప్రస్తుత ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి నేరుగా గణప సముద్రంలోకి కాల్వను నిర్మించడానికి కేశవాపురం నుంచి గణప సముద్రం దాకా రూ.20 కోట్లను ఏడాదిన్నర క్రితం మంజూరు చేయించగా ఇంకా ఆ పనులే మొదలు కాలేదు.భగీరథ పథకాన్ని నడిపించడం ఎలా అని కొందరు అధికారులు అంటున్నారు. ప్రత్యామ్నా య మార్గాలు లేకపోవడంతో చెరువులోకి నీరు వచ్చే అవకాశా ల్లేవు. పంటలు పూర్తయ్యేలోపు ఇంటేక్ వెల్ వద్ద నీరు పూర్తి గా అడుగంటే అవకాశాలున్నాయి. గ్రావిటీ కాల్వ నిర్మించడానికి గుత్తేదా రులు ముందుకు రావడంలేదు. దాన్ని నిర్మిస్తే చెరువులోకి రామప్ప సరస్సు ద్వారా నీరు వదలవచ్చు. మేం కూడా గుత్తేదార్ల కోసం ఎదురుచూ స్తున్నాం. ఎవరు ముందుకొచ్చినా వెంటనే పనులు చేపడతాం.

# నోరూరే ఆహారం.. ఉపాధికి మార్గం



పాలమూరు:జిల్లాలో కొందరు మహిళలు ఆహార ఉత్పత్తి యూనిట్ల నిర్వహణలో సత్తా చాటుతున్నారు. స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా స్త్రీనిధి, బ్యాంకు లింకేజీ, పీఎం ఆత్మనిర్భర్ పథకాల కింద రుణాలు పొందుతూ నిర్వహిస్తున్న యూనిట్లను మరింతగా విస్తృతపరిచే దిశగా అడుగులు వేస్తున్నారు. ఇందుకు కేంద్ర ప్రభుత్వం దీన్‌దయాళ్ అంత్యోదయ యోజన కింద ఇస్తున్న స్వల్ప వడ్డీ రుణాలను సద్వినియోగం చేసుకుంటున్నారు. తమిళనాడుకు చెందిన భువనేశ్వరి కుటుంబం మహబూబ్‌నగర్‌లో స్థిరపడింది. తండ్రి ద్వారా తీపి చెకోడీల తయారీ నేర్చుకున్నారు. దశాబ్ద కాలంగా చెకోడీల తయారీ యూనిట్ నడుపుతున్నారు. గణేశ్‌నగర్‌లోని స్వర్ణశక్తి మహిళా సంఘంలో సభ్యురాలిగా చేరి స్త్రీనిధి, బ్యాంకు లింకేజీ రుణాలు తీసుకుని యూనిట్‌ను అభివృద్ధి చేశారు. తీపి చెకోడీలను ప్యాకెట్లుగా చేసి 'ఓం శాంతి ఫుడ్స్' పేరుతో హోటళ్లు, బేకరీలు, కిరాణా దుకాణాలకు సరఫరా చేస్తున్నారు. ఖర్చులు పోగా నెలకు రూ.30వేలకు పైగా ఆర్జిస్తున్నారు. దీన్‌దయాళ్ అంత్యోదయ యోజనకు తన యూనిట్‌ను ఎంపిక చేయడం ఆనందంగా ఉందని భువనేశ్వరి చెబుతున్నారు. తీపి పదార్థాల తయారీతో జడ్చర్లలో గుర్తింపు తెచ్చుకున్న పి.సుధ రాజరాజేశ్వరి మహిళా సంఘంలో సభ్యురాలు. బాదేపల్లి ఆర్టీసీ బస్టాండు ప్రాంతంలోని తన నివాసంలో దశాబ్దకాలంగా యూనిట్ నిర్వహిస్తూ చక్కెర, బెల్లం భక్ష్యాలు, బూందీ లడ్డూ, అరిసెలు ఇలా 10 రకాల తీపి వంటలు తయారు చేస్తున్నారు. ఆర్డర్లను బట్టి నిత్యం వివిధ రకాల ఆహార పదార్థాలు తయారు చేసి సరఫరా చేస్తున్నారు. ఖర్చులు పోను నెలకు రూ. 30వేలకు పైగా ఆదాయం వస్తోందని ఆమె చెబుతున్నారు. అధికారులు తన యూనిట్‌ను గుర్తించి దీన్‌దయాళ్ అంత్యోదయ యోజన కింద రూ. 40వేలు మంజూరు చేశారని, మరింతగా విస్తరించేందుకు సద్వినియోగం చేసుకుంటానని సుధ చెబుతున్నారు.

# నీరుగారుతోన్న ప్రభుత్వ లక్ష్యం!

హాలియా గ్రామ, పట్టణాల్లో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా తాగునీరు అందక ప్రజలు అవస్థలు పడుతున్నారు. మిషన్ భగీరథ, స్థానికంగా ఏర్పాటు చేసిన పథకాల నిర్వహణ లోపాలతో ప్రభుత్వ లక్ష్యం నీరుగారుతోంది. రానున్న వేసవిలో పురపాలికల్లో ఇబ్బందులు ఎదుర్కోవాల్సిందేనని ప్రజలు తెలిపారు. మున్సిపాలిటీల్లో 2011 జనాభా, ఆవాసాల లెక్కల ఆధారంగా నిధులు, మౌలిక వసతులు ప్రభుత్వాలు సమకూరుస్తాయి. పురపాలకల్లో చాలా ఆవాసాలకు నల్లా కనెక్షన్లు ఇవ్వలేదు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని పురపాలికల్లో 2023 నాటికి గణనీయంగా పెరిగిన ఆవాసాలకు చాలా ప్రాంతాల్లో సరిపడా తాగునీటి వసతులు కల్పించలేదు. దేవరకొండలో రెండు రోజులకు ఒకసారి నీరు సరఫరా అవుతోంది. బుడగ జంగాల కాలనీలో సమస్య అధికంగా ఉంది. నేరేడుచర్ల 14,15 వార్డుల్లో జాతీయ రహదారి విస్తరణ పనులతో నీటి సరఫరా జరగడం లేదు. నల్గొండ, యాదగిరిగుట్ట, సూర్యాపేట, భువనగిరిలో రోజు మార్చి రోజు నీరు సరఫరా చేస్తున్నారు. మిర్యాలగూడలో రెండు రోజులకు ఒకసారి మాత్రమే సరఫరా చేస్తున్నారు.లీకేజీల కారణంగా పట్టణ వాసులు ఇబ్బందులు పడుతున్నారు. నకిరేకల్ పురపాలికలో 60 శాతం గృహాలకు మిషన్‌భగీరథ నీరు సరఫరా లేకపోవడంతో వీధి కుళాయి వద్ద మిషన్ భగీరథ తాగునీరు పట్టుకుంటున్నారు. చిట్యాల పుర పరిధిలో మిషన్ భగీరథ పనులు పూర్తి కానందున వాటి నిర్వహణ పురపాలికకు అప్పగించలేదు. శివారు ప్రాంతాలైన వెంకటాపురం, శివనేనిగూడెంలకు భగీరథ నీటి సరఫరా లేకపోవడంతో వీధి కుళాయిల



వద్ద ప్రజలు నీటిని పట్టుకుట్టున్నారు. చండూరులో రెండు రోజులకు ఒకసారి, కొన్ని ప్రాంతాల్లో మూడు రోజులకు నీటి సరఫరా చేస్తున్నారు. హాలియాలో మిషన్ భగీరథ నల్లాల నిర్వహణ మున్సిపాలిటీకి అప్పజెప్పకపోవడంతో లీకేజీ సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పట్టణంలోని మిర్యాలగూడ రోడ్డులో ప్రైవేటు వెంచర్‌లో నిర్మించిన ట్యాంకుకు కనెక్షన్ ఇచ్చినప్పటికి వెంచర్‌లో మిషన్‌భగీరథ పైపులు వేయకుండా సాధారణ నల్లాలకు కనెక్షన్ ఇవ్వటంతో 2, 12 వార్డులోని సంతోష్‌నగర్, సాయిప్రతాప్‌నగర్ కాలనీలకు నీటి సరఫరా కావడం లేదు. నందికొండలో రోజు విడిచి రోజు నీటి సరఫరా చేస్తున్నారు. నీటి సరఫరా ఎన్నెస్పీ అధికారుల నిర్వహిస్తున్నారు. మున్సిపాలిటీకి అప్పచెప్పలేదు.

# కట్ట తెగుతున్నా.. గోడు పట్టదేమీ?

మహబూబ్‌నగర్ : పలుచోట్ల తెగుతున్నాయి. పంటలు నీట మునిగి, ఇసుకమేటలతో రైతులకు తీవ్రనష్టం వాటిల్లుతోంది. పరిహారం చెల్లించేందుకు అధికారులు ముందుకు రాకపోగా కాలువలు తెగిన చోట మరమ్మతులు చేయడం లేదు. రోజుల తరబడి మరమ్మతులు చేయక పోవడంతో పంటకు నీరందక రైతులు ఆందోళన చెందుతున్నారు. నేటికీ అందని పరిహారం : డీ-8 కాలువ వద్ద మేజర్-2కోసం తూము నిర్మించాల్సి ఉండగా కేవలం రెండు సిమెంటు పైపులను అమర్చారు. ఒక పైపు నుంచి మాత్రమే నీటిని వదులుతున్నారు. సోమవారం గుర్తు తెలియని వ్యక్తులు రెండో పైపును తెరిచి నీటిని వదిలారని, అందువల్లే కాలువకు నీరు ఎక్కువై కట్టలపైకి పారి బ్యాంకింగ్‌వద్ద తెగి పోయిందని రైతులు చెబుతున్నారు. అప్పటి గుత్తేదారు మధుకాన్ కంపెనీ ఈ కాలువను తవ్వింది. మొత్తం 110 ఎకరాల ఆయకట్టు ఉన్న ఈ కాలువకు భూములు ఇచ్చిన రైతులకు పరిహారం చెల్లించలేదు. ఇప్పుడు తెగినచోట మరమ్మతులు ఎవరు చేయాలనే ప్రశ్న తలెత్తింది. ముందున్న వరిపైర్లకు సాగునీరు ఎలా అంటూ అక్కడి రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే ప్రభుత్వం మరమ్మతులు చేయాలని రైతులు కోరుతున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా తూడుకుర్తి సమీపంలో ప్రారంభమవుతున్న కేఎల్ఐ డీ-8 ప్రధాన కాలువకు అనుబంధంగా మేజర్, మైనర్ కాలువలు తవ్వారు. డీ-8 కాలువ కట్టలు చాలాచోట్ల బలహీనంగా ఉన్నాయి. ఎక్కువ మొత్తంలో నీటిని విడుదల చేస్తే.. కట్టలపై నుంచి పారుతుంది. చాలాసార్లు కట్టలపై నుంచి నీరు పారడంతో గోపాల్‌పేట, ఏదుట్ల, చాకల్‌పల్లి శివారుల్లో



కాలువలు తెగి పోయాయి. కొందరు రైతుల పంటలకు నష్టం వాటిల్లడంతో వారు కట్టల మరమ్మతులను అడ్డుకున్న రోజులున్నాయి. మొత్తం 34 కి.మీ. పొడవు ఉన్న డీ-8 కాలువకు చివరి వరకు నీరు పారడం లేదని అక్కడి రైతులు తూడుకుర్తి శివారులోని తూము షట్టరును ఎత్తి వేస్తుండటంతో నీరు కట్టలపై నుంచి పారుతోంది. ఇతర రైతులు గమనించి అధికారులకు ఫోన్లుచేసి నీటి ప్రవాహాన్ని తగ్గిస్తున్నారు. బ్యాంకింగుల వద్దనే ఎక్కువగా కాలువలు తెగిపోతున్నాయి. కట్టలను పటిష్టంగా నిర్మించకపోవడమూ ఓ కారణమని రైతులు చెబుతున్నారు. ఇటీవల కోడేరు మండలంలోని ఓ గ్రామానికి చెందిన రైతులు చెరువులను నింపుకోవడానికి డీ-8 కాలువను తెంచారు. ముందు ప్రాంతానికి నీరపారక అక్కడి రైతులు ఆందోళన చెందారు. అధికారుల సూచనలతో ఐదారు రోజుల తర్వాత కట్టను బాగు చేశారు. రైతులతో మాట్లాడి చర్యలు తీసుకుంటాం : అప్పట్లో కాలువను తవ్విన గుత్తేదారు చేతులెత్తేశారు. వారు ఎటువంటి పనులు చేయడం లేదు

# పైసలు ఒడిసె.. పనులు మిగిలె..



మునుగోడు: మునుగోడు నుంచి దుబ్బకాల్వ మీదుగా కొరటికల్ వరకు జరుగుతున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులు పూర్తికాక ముందే అందుకు కేటాయించిన నిధులు అయిపోయాయి. అదనంగా నిధులు మంజూరైతే తప్ప మిగతా రోడ్డు పనులు జరిగేలా కనిపించడం లేదు. మూడేళ్లుగా సాగుతున్న ఈ రోడ్డు పనులు నేటికీ పూర్తి కాలేదు. ఇప్పుడేమో నిధుల కొరత కారణంగా పనులు అర్ధాంతరంగా నిలిచిపోయింది. దీంతో పూర్తిస్థాయిలో పనులు కాకపోవడంతో వాహనదారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మునుగోడు నుంచి దుబ్బకాల్వ మీదుగా కొరటికల్ వరకు 6.3 కిలోమీటర్ల దూరం ఉంటుంది. బీటి రోడ్డు ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంది. అందులో భాగంగా ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన కింద రూ.3.12 కోట్లు మూడేళ్ల కిందట మంజూరయ్యాయి. పనులు దక్కించుకున్న గుత్తేదారులు నిర్దేశించిన ప్రకారం మార్చి 2022లో పూర్తి చేయాల్సి ఉంది. కానీ మందకొడిగా పనులు చేపట్టారు. దీంతో ఇంకా సాగుతూనే వచ్చాయి. చివరకు నిధులు సరిపోక ఆగిపోయాయి. 6.3 కి.మీ. దాకా బీటీ రోడ్డు వేయాల్సి ఉండగా 5.3 కి.మీ. వరకే బీటీ వేసి ఆపేశారు. మిగతా కిలోమీటర్‌కు నిధులు సరిపోకపోవడంతో మధ్యలోనే నిలిపివేశారు. పెండింగ్ పనులతో వేసిన రోడ్డుకు కళ లేకుండా పోతోంది. మునుగోడు ఆరంభంలో సీసీ రోడ్డు వేయాల్సి ఉండగా నిధులు లేమితో అసంపూర్తిగానే నిలిచిపోయింది. దీంతో పాటు దుబ్బకాల్వ-కొరటికల్ గ్రామాల మధ్యన ఉన్న వాగుపై వంతెన ఏర్పాటు చేయాల్సి ఉంది. అలాగే లక్ష్మీదేవిగూడెం దాటగానే ఉన్న కల్వర్టు వద్ద సైతం మినీ వంతెన ఏర్పాటు చేయాల్సి ఉండగా నిధుల మంజూరుకు వేచి చూడాల్సిందే. మంజూరైన నిధులతో 5.3 కిలోమీటర్ల వరకు బీటీ రోడ్డు పూర్తయింది. మిగతా పనులకు రూ.47 లక్షల నిధుల మంజూరుకు ప్రతిపాదనలు పంపాం. రెండు నుంచి మూడు నెలల వరకు సమయం పట్టే అవకాశం ఉంది. వంతెన నిర్మాణం కోసం సైతం ప్రతిపాదనలు పంపగా అది తుది దశలో ఉంది. వాటికి నిధులు మంజూరు కాగానే టెండర్లు పిలుస్తాం.

# మందకొడిగా ఈ-కేవైసీ ప్రక్రియ

నారాయణపేట: తెల్ల రేషన్‌కార్డు కలిగిన ప్రతి ఒక్కరికీ రూ.5 లక్షల వరకు కార్పొరేటు స్థాయిలో వైద్య సేవలు అందించాలని కేంద్ర ప్రభుత్వం 'ఆయుష్మాన్ భారత్' పథకానికి శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ కింద రూ.2 లక్షల వరకు వైద్య సేవలు పొందేవారు. ఆయుష్మాన్ భారత్, ఆరోగ్యశ్రీ విలీనంతో అదనంగా రూ.3 లక్షల వరకు లాభం చేకూరనుంది. ప్రతి ఒక్కరూ ఆయుష్మాన్ భారత్ పథకానికి అర్హులు కావాలని గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కొత్త రేషన్ కార్డు నంబరుతో ఆయుష్మాన్ భారత్‌కు అనుసంధానం చేస్తున్నారు. లబ్ధిదారుల రేషన్‌కార్డు, ఆధార్ కార్డుకు అనుసంధానం ఉన్న ఫోన్ నంబరు ద్వారా చేయనున్నారు. అనుసంధానం చేసుకు నేందుకు ఈ నెల 31 వరకు గడువు ఉంది.

నమోదు చేసుకున్న వారికి ఏప్రిల్‌లో కార్డులు అందించనున్నారు. పుట్టిన శిశువుల నుంచి వృద్ధుల వరకు ఆయుష్మాన్ భారత్ ఆరోగ్యశ్రీ



కార్డుతో రూ.5 లక్షల వరకు వైద్య సేవలు పొందవచ్చు. వైద్య సేవలను రాష్ట్రంలోనే కాకుండా దేశంలో ఎక్కడైనా కార్పొరేటు వైద్యం పొందే అవకాశం ఉంటుంది. తెల్లరేషన్ కార్డులో ఎంతమంది సభ్యులుంటే అంతమందికి కార్డులను అందించనున్నారు.

# 11 నెలలు అవుతున్నా.. ఏ కార్యాలయం ఎక్కడుందో!




కొత్తచెరువు: అధికార వికేంద్రీకరణలో భాగంగా ప్రజలకు పాలన చేరువచేసి.. తక్కువ సమయంలో ప్రజల సమస్యలు పరిష్కరించాలనే ఉద్దేశంతో కొత్త జిల్లాలను ప్రభుత్వం ఏర్పాటుచేసింది. పుట్టపర్తి కేంద్రంగా శ్రీసత్యసాయి జిల్లా ఏర్పడి 11 నెలలు అవుతున్నా.. ఏ కార్యాలయం ఎక్కడ ఉందో నేటికీ చాలామందికి తెలియదు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలు కార్యాలయం ఎక్కడ అంటూ అటూ.. ఇటు తిరుగుతున్నారు. ఎన్నో కష్టాలు పడి ప్రజలు సమస్యలతో కార్యాలయం వద్దకు వెళితే ఉన్నతాధికారి అందుబాటులో ఉండరు. జిల్లాలోని వివిధ శాఖల కార్యాలయాల నిర్వహణపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడటంతో పాలన గాడితప్పుతోంది. పుట్టపర్తి కేంద్రంగా ఏప్రిల్ 4న సత్యసాయి జిల్లా ఏర్పాటైంది. ఇప్పటి వరకు ఆయా కార్యాలయాల్లో అవసరమైన అధికారులు, సిబ్బంది ఏర్పాటు జరగలేదు. ఉన్నవారితోనే కాలం సాగదీస్తున్నారు. నేటికీ కొన్ని కార్యాలయాలు ఉమ్మడిగా ఉండటం, దస్త్రాల విభజన జరగక పాలనపరంగా సమస్యలు వస్తున్నాయి. జిల్లా విభజన జరిగిన తర్వాత రికార్డుల విభజన పూర్తి చేయలేకపోయారు. కలెక్టరేట్‌తో పాటు వివిధ శాఖల జిల్లా కార్యాలయాల్లో రికార్డులను భద్రపరిచేందుకు బీరువాలు లేకపోవడంతో ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారు. నూతనంగా జిల్లా ఏర్పాటైన కార్యాలయాలు పుట్టపర్తి పరిసరాల్లో వివిధ ప్రాంతాల్లో ఉండటం, రవాణా సౌకర్యం లేకపోవడం, చిన్నపాటి గదుల్లో విధులు నిర్వర్తించడానికి అధికారులు, ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారు. కొందరు అధికారులు పట్టణంలో గదులు అద్దెకు తీసుకొని, అవసరమైన సమయంలో మాత్రమే కార్యాలయాలకు వెళ్తున్నారు.

నూతనంగా శ్రీసత్యసాయి జిల్లా ఏర్పాటై 11 నెలలు అవుతున్నా నేటికీ ఉమ్మడి అనంత జిల్లా నుంచే పలు శాఖల అధికారులు సేవలందిస్తున్నారు. రెవెన్యూ శాఖలో జరిగే బదిలీలన్నీ, సర్వీసులకు సంబంధించిన అన్ని విషయాలు అనంత జిల్లా కలెక్టరేట్ నుంచి జరుగుతున్నాయి. కొన్ని శాఖల అధికారులు నిర్వహణ వ్యయం తదితర వాటిని ప్రతి నెల అనంతపురంలోకి కార్యాలయాలకు బిల్లులు పంపించి, మంజూరు చేయించుకుంటున్నారు. విద్యుత్తు, జిల్లా పరిషత్, మైనింగ్, గ్రంథాలయం, భూసేకరణ, ఉపాధికల్పన, హెచ్ఎన్ఎస్ఎస్, పట్టణ ప్లానింగ్, తదితర విభాగాల పాలనా వ్యవహారాలన్నీ అనంత నుంచే కొనసాగిస్తున్నారు. జిల్లా ప్రజలకు ఏదైనా అవసరమైతే అనంతకు వెళ్లాల్సిందే. శ్రీసత్యసాయి జిల్లాలో పలు శాఖల్లో జిల్లాస్థాయి అధికారులు ఇన్‌ఛార్జులే కొనసాగుతున్నారు. పంచాయతీరాజ్, ఆర్అండ్‌బీ, పబ్లిక్ హెల్త్, మలేరియా, గృహనిర్మాణం, ఆర్‌డబ్ల్యూఎస్, విద్యశాఖ, మెప్మా, టిడ్కో, డీఆర్‌డీఏ, డీపీవో, తదితర శాఖలకు ఇన్‌ఛార్జులే ఉన్నారు. కొన్ని జిల్లా కార్యాలయాలకు ఒక్కొక్కరోజు తలుపులు కూడా తీయని పరిస్థితి ఉంది. జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగులు, సిబ్బంది కొరతతో దస్త్రం ముందుకు సాగడం లేదు. ప్రజలు కాళ్లరిగేలా తిరగాల్సిన పరిస్థితి వచ్చింది. కలెక్టరేట్‌లోని మూడు విభాగాల్లో 50 శాతం సిబ్బంది కొరతతో పనులు ముందుకు సాగడం లేదు.

# అనుమతి కొంత.. దోపిడీ అంతకంత



చిత్తూరు : విధానాలు మారినా పేదలకు ఇసుక ఇక్కట్లు తప్పడం లేదు. ఒకప్పుడు ఉచితంగా దొరికే ఇసుక ఇప్పుడు ట్రాక్టరు ఇసుకకు రూ.5 వేలు వెచ్చించాల్సి వస్తోంది. రేవులు, నిల్వ కేంద్రాల్లో నామమాత్రపు బిల్లులు తీసుకుని, వాటి ఆధారంగా ఒకటికి మించి రవాణా చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. దూరాన్ని బట్టి ధర పెంచేసి పేదల అవసరాన్ని ఆసరాగా చేసుకుని జేబులు నింపుకొంటున్నారు. సరిహద్దు దాటి ఇసుకను రవాణా చేయరాదని స్పష్టమైన ఆదేశాలున్నా స్థానిక చిరునామాతో బిల్లులు రాయించుకుని తమిళనాడుకు తరలించి విక్రయిస్తున్నారు. స్థానికంగా వ్యవసాయ పొలాలు, వాగులు వంకల్లోని ఇసుకను స్థానికంగా ఉన్న నాయకులు అక్రమంగా దోచుకుంటున్నారు. ప్రభుత్వ అభివృద్ధి పనులు, జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాల కోసం స్థానికంగా గుర్తించిన ఇసుక నిల్వలను ఇదే అదనుగా కొందరు అక్రమంగా తరలించి విక్రయిస్తున్నారు. ఇసుక అక్రమ రవాణాను అడ్డుకోవాల్సి సంబంధిత శాఖల సిబ్బంది పట్టించుకోవడం లేదు. పూతలపట్టు మండలం వావిల్‌తోట వద్ద ఇటీవల ఇసుక తవ్వకాలు ప్రారంభించారు. పరిసర గ్రామాల ప్రజలకు ఇచ్చేది ఒకింత అయితే దూర ప్రాంతాల నుంచి వాహనాలు వచ్చి ఇక్కడ ఇసుక తీసుకెళుతున్నాయి. ఏదో ఒక గ్రామం చిరునామా బిల్లులో నమోదు చేసి, ఇష్టం వచ్చిన చోటకు తీసుకెళ్లి విక్రయిస్తున్నారు. లోడింగ్ సమయంలో మొదటి లోడుకు ఇచ్చిన బిల్లుతోనే మరికొన్ని తరలిస్తున్నారు. దీంతో అక్రమం అంతకంత జరుగుతోంది. యాదమరి మండలంలోని వాగులు వంకల్లోని ఇసుకను జేసీబీలు, ట్రాక్టర్లతో తవ్వి ఒకచోట నిల్వ చేస్తున్నారు. రాత్రి వేళ తమిళనాడుకు, పరిసర గ్రామాలకు తరలించి విక్రయిస్తున్నారు. జీడీనెల్లూరు మండలం కొట్రకోన, నందనూరు, చిత్తూరు గ్రామీణ మండలం ఎన్.ఆర్.పేట సమీపంలోని ఇసుక నిల్వలున్నాయి. ఓ ప్రైవేటు సంస్థ ఇసుక తవ్వకాలకు అనుమతి పొందినా అది నామమాత్రమే. కొందరు రాజకీయ నాయకులు ఇష్టానుసారం ఇసుకను తవ్వి తరలిస్తున్నారు. నగరి నియోజకవర్గ పరిధిలో జగనన్న కాలనీల్లో గృహ నిర్మాణ అవసరాల కోసం ఏకాంబరకుప్పం, ఓజీకుప్పం, మిట్టపాలెం వద్ద ఇసుక నిల్వలను గుర్తించి తవ్వుకునేందుకు అనుమతినిచ్చారు. అక్కడ గృహనిర్మాణశాఖ, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు సంతకాలతో ఎన్ని లోడ్‌లనే వివరాల తో పర్మిట్లు ఇస్తేనే తీసుకెళ్లాలి. కొట్రకోన,బీఎన్‌ఆర్‌పేట, అనంతా పురం, ఆనగల్లు, వావిల్ తోట, ముత్తుకూరు, నందనూరు వద్ద ఇసుక తవ్వకాలు చేపట్టారు. వీటిలో కొంత సక్రమం ఉంటే అంతకు రెట్టింపు అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్నారు. జగనన్న కాలనీలు, ప్రభుత్వ అభివృద్ధి పనుల కోసం పర్మిట్ తీసుకుని రీచ్ నుంచి ఇసుకను తీసు కెళ్తే సంబంధిత కాలనీకి చేరుకోగానే అక్కడి సిబ్బంది దాన్ని వెనక్కి తీసుకుంటారు. అలా చేయకుంటే ఇసుక కాంట్రాక్టరు నష్టపోతారు.

# బస్తాపై వెయ్యి తగ్గింది



చెన్నేకొత్తపల్లి, : ఆరుగాలం శ్రమించి వ్యయప్రయాసాలకోర్చి సాగుచేసిన వేరుసెనగ రైతులకు తీరని వేదన మిగులుతోంది. పెట్టుబడి ఖర్చు అధికంగా వెచ్చిస్తే కొనుగోలు ధర ఒక్కసారిగా పడిపోయిందని వాపోతున్నారు. గత నెల 15 వరకు 46 కిలోల కే6 రకం బస్తా రూ.3,800 నుంచి రూ.4 వేల వరకు పలికింది. అనంతరం దాదాపు రూ.1000 తగ్గింది. ఉగాది తర్వాత మరింత తగ్గుతుందని వ్యాపారులు, దళారులు ప్రచారం చేస్తున్నారు. మద్దతు ధర, కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో అయినకాడికి అమ్ముకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఉమ్మడి అనంతపురం జిల్లాలో 1,04,987 ఎకరాల్లో సాగైంది. నెలాఖరుకు కోతలు పూర్తయ్యే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. పంట అమ్మేశాక కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేస్తే ఉపయోగమేమిటని రైతులు ప్రశ్నిస్తున్నారు. గతేడాదితో పోలిస్తే ఈసారి పంటకు చీడపీడల సమస్యలు ఎక్కువ. వాటిని అధిగమించేందుకు వేలాది రూపాయలు పెట్టి మందులు పిచికారీ చేశారు. ధర బాగుంటే కొంతవరకైనా కలిసొస్తుందనుకుంటే నిరాశే మిగిలింది. ఆరెకరాల్లో వేశాను. గత ఏడాదికన్నా రెండు, మూడుసార్లు అధికంగా మందులు పిచికారీ చేయాల్సి వచ్చింది. ఇందుకు ఎకరాకు రూ.10 వేల నుంచి రూ.15 వేలు వెచ్చించాల్సి వచ్చింది. దళారులు, వ్యాపారుల మోసాలు నిలవరించాలంటే సత్వరమే మద్దతు ధర ప్రకటించి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి. ఎనిమిదెకరాల్లో సాగు చేశాను. 20 రోజుల్లో తొలగించాలి. రోజురోజుకు పడిపోతున్న ధరలను చూస్తుంటే ఆందోళన కలుగుతోంది. ఎకరాకు 25 బస్తాలు వచ్చే అవకాశం ఉంది. వ్యాపారులు, దళారులు కుమ్మక్కయ్యారు. బస్తాపై రూ.వెయ్యి నష్టపోయే అవకాశం ఉంది. వేరుసెనగ కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై ఇప్పటివరకు ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు రాలేదు. ప్రతిపాదనలు పంపాం. ఆదేశాలు రాగానే సమాచారం ఇస్తాం. మార్కెట్ రేటును అనుసరించి మద్దతు ధర మారే అవకాశం ఉంది.

# పారిశ్రామిక పార్కులో కనిపించని మౌలిక వసతులు



తిరుపతి: జాతీయ రహదారులు.. రైల్వే రవాణా సౌకర్యం.. పరిశ్రమల ఏర్పాటుకు అనుకూలమైన పరిస్థితులు ఉన్నా ఆశించిన స్థాయిలో ఏర్పాటు కావట్లేదు.. ఇందుకు ప్రధానంగా ఆయా ప్రాంతాల్లో మౌలిక వసతులు సక్రమంగా లేకపోవడమే ప్రధాన కారణం. ఉమ్మడి చిత్తూరు జిల్లా పరిధిలో పారిశ్రామిక పార్కులు (ఐపీ) ఏర్పాటు చేసినా కనీస వసతులు కల్పించలేదు. దీనివల్ల ఆశించిన స్థాయిలో పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపడం లేదు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు అనేక సానుకూల అంశాలు ఉన్నాయి. ఇటు చెన్నై అటు బెంగళూరుకు అతి సమీపంలో ఉంది. తిరుపతి, బెంగళూరు, చెన్నై విమానాశ్రయాలు అందుబాటులో ఉన్నాయి. కృష్ణపట్నం, చెన్నై ఓడరేవులు సైతం వివిధ వస్తువుల రవాణాకు ఎంతో ఉపయోగపడతాయి. ఇటీవలి కాలంలో ఆరు వరుసల రహదారుల నిర్మాణం వేగవంతం కావడంతో మరింత మెరుగైన రవాణా వ్యవస్థ అందుబాటులోకి వస్తోంది. రైల్వే సౌకర్యం ఉండటంతో పారిశ్రామికవేత్తలు తమ ఉత్పత్తులను ఎక్కడికైనా రవాణా చేసేందుకు ఆస్కారం ఉంది. గంగవరం మండలంలోని గండ్రాజుపల్లెలో సుమారు 500 ఎకరాల్లో పారిశ్రామికపార్కు ఏర్పాటు చేశారు. ఇక్కడ ఇప్పటికే పలు పరిశ్రమలు ఏర్పాటయ్యాయి. ఇప్పటికీ అంతర్గత రహదారుల సరిగ్గా లేవు. డ్రైనేజీ, నీటి సౌకర్యం లేదు. పరిశ్రమలో పనిచేసే వ్యక్తులు వస్తే వసతి సౌకర్యం లేకపోవడంతో బయట ఉండాల్సి వస్తోంది. పీలేరు పరిధిలోని పారిశ్రామిక వాడలోనూ పూర్తిస్థాయిలో మౌలిక వసతులు ఏర్పాటు చేయలేదు. తిరుపతి, బెంగళూరు, చెన్నై విమానాశ్రయాలు అందుబాటులో ఉన్నాయి. కృష్ణపట్నం, చెన్నై ఓడరేవులు సైతం వివిధ వస్తువుల రవాణాకు ఎంతో ఉపయోగపడతాయి. ఇటీవలి కాలంలో ఆరు వరుసల రహదారుల నిర్మాణం వేగవంతం కావడంతో మరింత మెరుగైన రవాణా వ్యవస్థ అందుబాటులోకి పాగలి, రౌతుసూరమాల ఐపీల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం ఐపీల్లో సరైన సౌకర్యాలు కల్పించకపోవడంతో పారిశ్రామికవేత్తలు తమ సంస్థలను నెలకొల్పేం దుకు ఆలోచిస్తున్నారన్న వాదనలు వినిపిస్తు న్నాయి. వీటిని ఏర్పాటు చేయడంతోపాటు ఆయా ఐపీల పరిధిలో పనిచేసే సిబ్బందికి అవసరమైన వసతులు కల్పిస్తే మరింత అభివృద్ధి చెందేందుకు ఆస్కారం ఉంటుంది.–తిరుపతి డివిజన్‌లో గుర్తించిన భూమి : 57617.49 ఎకరాలు–చిత్తూరు డివిజన్‌లో గుర్తించిన భూమి : 15006.40 ఎకరాలు–ఉమ్మడి చిత్తూరు జిల్లాలో అభివృద్ధి చేసిన ఐపీలు : 28–అభివృద్ధి చేసిన భూమి : 2919.51 ఎకరాలు–అభివృద్ధి చేయని పారిశ్రామికవాడలు : 46–అభివృద్ధి చేయని భూమి విస్తీర్ణం : 7969.89 ఎకరాలు

# పట్టణ ఆరోగ్యకేంద్రాల్లో వైద్యుల కొరత



అనంతపురం :ఉమ్మడి జిల్లాలో పలుచోట్ల ఖాళీ పోస్టులను భర్తీ చేయకపోవడంతో ఈ దుస్థితి నెలకొంది. కొన్ని కేంద్రాలకు ఇన్‌ఛార్జి వైద్యులను నియమించినా పరిస్థితిలో మార్పు లేదు. దీంతో రోగులకు అగచాట్లు తప్పడం లేదు. ఇరు జిల్లాల్లో మొత్తం 44 పట్టణ పీహెచ్‌సీలు ఉండగా 13 వైద్యుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఆయా వాటికి సమీప కేంద్రాల వైద్యులకు అదనపు బాధ్యతలు అప్పగించారు. వీరు రెండు రోజుల అక్కడ, రెండు రోజులు ఇక్కడ అనే విధంగా సేవలు అందించాల్సి వస్తోంది. అనంత జిల్లా గుంతకల్లులోని భాగ్యనగర్, సత్యనారాయణపేట, పామిడి, తాడిపత్రిలో టైలర్స్‌కాలనీ, శ్రీనివాసపురం, అంబేడ్కర్ కాలనీ, కళ్యాణదుర్గంలో ఒంటిమిద్ది, రాయదుర్గంలో శాంతినగర్, కణేకల్ రోడ్డు, శ్రీసత్యసాయి జిల్లా కదిరిలో నిజాంవలి కాలనీ, రాజీవ్‌నగర్, ధర్మవరంలో సాయినగర్, పెనుకొండలోని కేంద్రాలలో వైద్యుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కనీస సౌకర్యాలు లేని అద్దె భవనాల్లో కేంద్రాలను నిర్వహిస్తున్నారు. రోగులకు పరీక్షలు నిర్వహించేందుకు ల్యాబ్‌లు ఉండాలి. కొన్నిచోట్ల ఉన్నా పరీక్షలు చేయని పరిస్థితి నెలకొంది. సిబ్బంది కొరతతో సేవలకు విఘాతం కలుగుతోంది. కుళ్లాయినాయక్, డీసీహెచ్‌వో, సత్యసాయి జిల్లా ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. సేవలకు ఆటంకం కలగకుండా ఇన్‌ఛార్జి వైద్యులను నియమించాం. సిబ్బంది అందుబాటులో లేకపోతే చర్యలు తీసుకుంటాం. కేంద్రాల నిర్వహణపై ఆరా తీస్తున్నాం. కొన్ని భవనాల నిర్మాణలకు సంబంధించి పనులు జరుగుతున్నాయి. దీంతో అద్దె భవనాల్లో కొన్ని కేంద్రాలను నిర్వహిస్తున్నాం. ఊరి చివర ఆరోగ్య కేంద్రం ఉంది. రూ.50 ఇచ్చి ఆటోలో వెళ్లినా వైద్యులు అందుబాటులో ఉండటం లేదు. రోజుకు 10 నుంచి 15 మంది కేంద్రానికి వస్తున్నారు. ఇక్కడి సిబ్బందే మందులు ఇచ్చి పంపిస్తున్నారు. గతంలో టీస్టాల్ నిర్వహించే గదిలో పీహెచ్‌సీ ఏర్పాటు చేశారు. పేదలకు వైద్య సేవలు అందటం లేదు

# మొదటి ప్యాకేజీ కోసం రెండోది ఆపేశారు

## పులివెందుల హైవే టెండర్లలో అంతా రహస్యమే



అమరావతి: ఏదైనా రహదారి పనుల్లో ఓ ప్యాకేజీలో సమస్య ఉంటే.. తర్వాత ప్యాకేజీని యథావిధిగా కొనసాగిస్తారు. వైయస్ఆర్ జిల్లాలోని పులివెందుల మీదుగా వెళ్లే ఓ హైవే విషయంలో మొదటి ప్యాకేజీ పనులను అధికార పార్టీనేతలు ఎక్కువ అంచనాలతో దక్కించుకోవాలని చూశారనే ఫిర్యాదులపై విచారణ సాగుతోంది. తర్వాత ప్యాకేజీలో ఫిర్యాదులు లేకపోయినా దాన్ని తెరవకుండా కాలయాపన చేయడం గుత్తేదారుల్లో చర్చనీయాంశమైంది. మొదటి ప్యాకేజీ టెండరు దక్కించుకోవాలనుకుంటున్న అధికార పార్టీ నేతలకు మేలు చేసేందుకే రెండో ప్యాకేజీ తెరవడంలేదనే విమర్శలొస్తున్నాయి. వైయస్ఆర్ జిల్లాలోని ముద్దనూరు నుంచి పులివెందుల, బి.కొత్తపల్లి, శ్రీసత్యసాయి జిల్లాలోని గోరంట్ల మీదుగా హిందూపురం వరకు జాతీయ రహదారి 716–జిని 4 వరుసలుగా విస్తరిస్తున్నారు. ముద్దనూరు నుంచి పులివెందుల మీదుగా బి.కొత్తపల్లి వరకు 56 కి.మీ. విస్తరణకు రూ.891.44 కోట్ల అంచనా వ్యయంతో మొదటి ప్యాకేజీగా, బి.కొత్తపల్లి–గోరంట్ల మధ్య 54 కి.మీ. విస్తరణకు రూ.650.59 కోట్ల అంచనా వ్యయంతో రెండో ప్యాకేజీగా టెండర్లు పిలిచారు. మొదటి ప్యాకేజీలో రూ.200 కోట్లు అదనంగా అంచనాలు పెంచారని, ఇతరులను బిడ్లు వేయకుండా ఒత్తిళ్లు చేశారని రహదారి రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ(మోర్త్)కు ఫిర్యాదులందాయి. దీంతో 3 నెలలుగా బిడ్లు తెరవకుండా, మోర్త్ విజిలెన్స్ విభాగం విచారణ జరుపుతోంది. రెండో ప్యాకేజీ సాంకేతిక బిడ్లను అక్టోబరులో తెరిచారు. ఇందులో 7 సంస్థలు అర్హతలు సాధించినట్లు ప్రకటించారు. సాంకేతిక బిడ్లు తెరిచిన ఒకటి, రెండు వారాల్లోనే ధరల బిడ్లు తెరిచి, అంచనా కంటే తక్కువ మొత్తానికి కోట్‌చేసిన గుత్తేదారు సంస్థకు పనులు అప్పగిస్తారు. కానీ 3 నెలలుగా రెండో ప్యాకేజీ ధరల బిడ్లు తెరవడంలేదు. ఎప్పుడు తెరుస్తారనే సమాచారాన్ని కూడా గుత్తేదారు సంస్థలకు తెలపడంలేదు. పులివెందుల మీదుగా వెళ్లే మొదటి ప్యాకేజీపై

# అధికారమిచ్చినా.. అభివృద్ధి ఏదీ?

## నియోజకవర్గాల్లో దీర్ఘకాలిక సమస్యలు



రాయదుర్గం:కృష్ణా జలాలను బీటీ ప్రాజెక్టుకు తరలించే పనుల్ని ఆరు నెలల్లో ప్రారంభిస్తామంటూ రాయదుర్గంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం జగన్ హామీ ఇచ్చారు. ఏడాదిన్నర గడుస్తున్నా కార్యరూపం దాల్చలేదు. ప్రస్తుతం కొనసాగుతున్న అసెంబ్లీ సమావేశంలోనైనా బీటీపీ సమస్యను ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి ప్రస్తావించి.. నిధులు తీసుకొచ్చి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. హెచ్చెల్సీ ఆధునికీకరణ పనులు పునరుద్ధరించాలని ఆయకట్టు రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో అధికార పార్టీ ప్రజాప్రతినిధులు కేవలం హాజరు కోసమే శాసనసభకు వెళ్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అసెంబ్లీ వేదికగా జిల్లా సమస్యలపై చర్చించి.. నిధులు రాబట్టడంలో వైకాపా ఎమ్మెల్యేలు పూర్తిగా విఫలమయ్యారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. సమావేశాల నిర్వహణ సమయంలో అమరావతికి వెళ్లడం.. రిక్త హస్తాలతో జిల్లాకు తిరిగి రావడం పరిపాటిగా మారిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికారంలోకి వచ్చి మూడున్నరేళ్లు దాటినా..ఏ ఒక్కరూ జిల్లాకు ఆశించిన స్థాయిలో నిధులు సాధించింది లేదు. పెండింగ్ ప్రాజెక్టుల్లో ఒక్కటీ కొలిక్కిరాలేదు. స్వయంగా తామే శంకుస్థాపన చేసిన పనుల్ని పట్టలెక్కించడంలోనూ వైకాపా ప్రజాప్రతినిధులు విఫలమవుతున్నారు. ప్రజల్లో వ్యతిరేక భావన వస్తోందనే భయంతో కొన్ని పనులకు బడ్జెట్‌లో కేటాయింపులు చేయించినా.. వాటిని రాబట్టలేకపోతున్నారు. ఈమేరకు ఉమ్మడి అనంత జిల్లాలోని 14 నియోజకవర్గాల్లో అభివృద్ధి అటకెక్కింది. మంగళవారం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. రాష్ట్ర పద్దును ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో పెద్దమొత్తంలో నిధులు రాబట్టి పెండింగ్ పనుల్ని పూర్తి చేసేలా కృషి చేయాలనే డిమాండ్ జిల్లా వాసుల నుంచి వినిపిస్తోంది. పట్టణంలో వైద్యవిధాన ఆసుపత్రి నత్తనడకన సాగుతోంది. దీంతో రోగులు ఇబ్బందులు పడుతున్నారు. 2019లో రూ.19కోట్లతో ఆస్పత్రి భవనం నిర్మించేందుకు నిధులు మంజూరయ్యాయి. రెండేళ్ల క్రితమే పాత భవనాలను కూల్చివేయడంతో ఇటు రోగులు, అటు వైద్య సిబ్బందికి కష్టాలు తప్పడం లేదు. నిత్యం ఆసుపత్రికి 700 మందికి పైగా వస్తుంటారు. ఇక్కడ వైద్యులు ఉన్నా తగిన భవనాలు లేవు. ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ప్రత్యేక దృష్టి సారించి పూర్తి చేయించాలని ప్రజలు కోరుతున్నారు. జీడిపల్లి–పేరూరు ఎత్తిపోతల పథకంలో భాగంగా రాప్తాడు నియోజకవర్గం పరిధిలో దేవరకొండ, తోపుదుర్తి, ముట్టాల, సోమరవాండ్లపల్లి జలశయాల నిర్మాణానికి రెండేళ్ల కిందట సీఎం జగన్‌మోహన్‌రెడ్డి శంకుస్థాపన చేశారు.

# మురుగునీటి సమస్యకు పరిష్కారం



తిరుపతి :నగరంలోని అలిపిరి, శివజ్యోతినగర్, ఎర్రమిట్ట తదితర ప్రాంతాల నుంచి ఉత్పత్తి అయ్యే మురుగునీరు ప్రస్తుతం వినాయకసాగర్‌లో కలుస్తూ మురుగునీటి కుంటగా మార్చింది. స్మార్‌సిటీ ప్రాజెక్టుల్లో భాగంగా వినాయకసాగర్‌ను ఆధునికీకరిస్తున్న నేపథ్యంలో మురుగునీటి సమస్యను పరిష్కరించేందుకు సాగర్ ఎగువభాగంలో రూ.10 కోట్లతో 5 ఎం.ఎల్.డి సామర్థ్యం గల మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించి జనవరి తొలివారంలో ప్రారంభానికి సిద్ధమవుతున్నారు. పభుత్వ రంగ సంస్థ నీర్ (నేషనల్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీరింగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్) రూపొందించిన పైట్కొరిడ్ పరిజ్ఞానంతో దేశంలో తొలి 5 ఎం.ఎల్.డిల మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని తిరుపతిలో ఏర్పాటు చేశారు. ఇప్పటికే దిల్లీలో 3 ఎం.ఎల్.డి నిర్వహణ సామర్థ్య గల ప్లాంట్‌ను విజయవంతంగా ఏర్పాటు చేసిన నీర్.. తిరుపతిలో 5 ఎం.ఎల్.డి సామర్థ్యం గల ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం విశేషం. ప్రస్తుతం వినాయకసాగర్‌కు 3 ఎంఎల్‌డీ మురుగునీరు మాత్రమే గ్రావిటీ ద్వారా వస్తోంది. 2030 నాటి అవసరాల దృష్ట్యా రూ.10 కోట్ల స్మార్ట్‌సిటీ నిధులతో 50 లక్షల లీటర్ల సామర్థ్యం గల ప్లాంట్‌ను నిర్మించారు. వినాయకసాగర్‌ను అభివృద్ధి చేస్తున్న నేపథ్యంలో శుద్ధిచేసిన నీటి ద్వారా పర్యాటక కేంద్రంగా మార్చేందుకు నగరపాలిక ఎస్ఈ మోహన్, ఎంఈ చంద్రశేఖర్, డీఈ విజయ్‌కుమార్ రెడ్డి పర్యవేక్షణలో నీర్ ఇంజినీర్ రామ్మోహన్ పరిజ్ఞానాన్ని అమలులోకి తెచ్చి ప్రయోగాత్మకంగా పరిశీలించి ఫలితాలు రావడంతో ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేశారు. సంప్రదాయ విధానంలో మురుగునీటి నిర్వహణ చెరువులు, నిల్వలు తదితర సహజ విధానంలో నిర్వహిస్తుండగా.. పైథారిడ్ పరిజ్ఞానంతో మురుగునీరు బయటకు కనిపించకుండా శుద్ధి చేసి వివిధ అవసరాలకు వినియోగించుకునేలా చేస్తారు. నగరంలో ఉత్పత్తి అయిన నీటిని సిమెంట్

# వామ్మో జ్వరాలు..! బాధితుల పరుగు

అనంత :చలికాలం పూర్తయి వేసవి ప్రారంభమవుతోంది. ప్రకృతిలో పలుమార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఇందుకు అనుగుణంగా ఆరోగ్య జాగ్రత్తలు పాటించకపోవటం, పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పరిశుభ్రత లేకపోవడం, కాలువలు శుభ్రం చేయకపోవడం వంటి సమస్యలున్నాయి. ఈ క్రమంలో ప్రజలు పెద్దఎత్తున జ్వరాలబారిన పడుతున్నారు. గడిచిన వారం రోజుల్లో క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ఏఎన్‌ఎంలు నిర్వహించిన ఇంటి ఇంటి సర్వేలో అనంతపురం జిల్లాలో 2,876, శ్రీసత్యసాయి జిల్లాలో 2221 కేసులు నమోదయ్యాయి. జ్వరం, దగ్గు, జలుబు, గొంతునొప్పి, వైరల్ ఫీవర్ వంటి తదితర వాటి బారినపడిన బాధితులు ప్రభుత్వ, ప్రైవేట్ వైద్యశాలలకు పరుగులు తీస్తున్నారు. ప్రజలు కొంతమంది ప్రైవేట్ వైద్యులు, ఆర్‌ఎంపీలను ఆశ్రయిస్తున్నారు. ఇదే అదునుగా వారు వివిధ పరీక్షలు చేయిస్తూ మెరుగైన వైద్యచికిత్సల పేరుతో అధిక ఫీజులు దండుకుంటున్నారు. మార్చి నుంచి జులై వరకు కాలానుగుణ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని వైద్యనిపుణులు చెబుతున్నారు. వేసవి కాలం ప్రారంభం కావడంతో శరీరంలో సహజంగా కొన్ని మార్పులు వస్తాయని, వీటికి అనుగుణంగా ఆరోగ్య జాగ్రత్తలు పాటించడంతో పాటు ఆహార అలవాట్లను మార్చుకుంటే సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఉండవచ్చునని సూచిస్తున్నారు. ఈ సీజన్‌లో జీర్ణవ్యవస్థకు సంబంధించి డయేరీయా, కడుపునొప్పి, వాంతులు, విరేచనాలు, మలంలో రక్తం పడటం, ఆకలి కాకపోవటం, జాండీస్, టైఫాయిడ్, మలేరియా, డెంగీ, చిన్న పిల్లలకు గొంతునొప్పి, గొంతువాపు, నిమోనియా, ఊపిరితిత్తుల సమస్యలు, చెవిలో చీముకారడంతోపాటు శ్వాసకోస సమస్యలు వస్తాయని వైద్యులు వివరిస్తున్నారు. ఈనెల నుంచి జులై వరకు వచ్చే కాలాన్ని సంధికాలం అంటాం. సీజనల్‌గా వ్యాధులు రాకుండా ఉండాలన్నా, వచ్చినప్పుడు వాటి నుంచి బయటపడాలన్నా



కచ్చితంగా కొన్ని ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలి. శారీరక పరిశుభ్రత పాటించడం, సమతుల్యమైన ఆహారం తీసుకోవడం, కాచి చల్లార్చిన నీటిని తాగటం వల్ల కొన్ని వ్యాధులు రాకుండా నివారించవచ్చు. అలాగే బయట దొరికే పానీపూరి, గోబీ మంచూరి యా తదితర చాట్స్ (జంక్‌ఫుడ్స్), నూనెలో వేయించిన తినుబండరాలు అసలు తినకూడదు. ఉడకబెట్టిన పదర్థాలను తినటం మంచింది. వేసవి కాలంలో ఎక్కువగా వడదెబ్బ తగిలే ప్రమాదం ఉంది. నాలుకపై తడి ఆరిపోయే పరిస్థితులు ఎక్కుమందిలో ఉంటాయి. వడదెబ్బకు గురికాకుండా నిమ్మ, చెరకుతోపాటు పలురకాల పండ్ల రసాలను ఎక్కువగా తీసుకోవాలి. డీహైడ్రేషన్‌కు గురైనవారు ప్రతి గంటకు 200 ఎం.ఎల్. ఓఆర్‌ఎస్ తీసుకుంటే శక్తి పొందవచ్చు. వేసవికి అనుగుణంగా దుస్తులు ధరించటం వల్ల శరీరానికి రక్షణ ఉంటుంది. ఆరోగ్య సమస్య తలెత్తినప్పుడు మొదట వైద్యుడిని సంప్రదించి వారి సూచనల మేరకు చికిత్స తీసుకోవాలి. కొంతమంది అనవసరంగా ఇచ్చే యాంటిబయటిక్స్ మందులు వినియోగించకూడదు. ఇలా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి.

# ఉపాధిహామీలో అవినీతి కహానీ!

కళ్యాణదుర్గం: మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నిర్వహణ అవినీతికి చిరునామాగా నిలుస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో వలస నివారణకు ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన పథకంలో అడుగడుగునా లోపాలు వెలుగుచూస్తున్నాయి.జిల్లా వ్యాప్తంగా 2021–22 సంవత్సరంలో 16,530 పనులు, 2022–23 సంవత్సరంలో 17,946 పనులు జరిగినట్లు అధికారుల దస్త్రాలు స్పష్టం చేస్తున్నాయి. దీనికి సంబంధించి బోర్డులు ఏర్పాటు చేశామని దస్త్రాల్లో రాయడం గమనార్హం. క్షేత్రస్థాయిలో కొన్ని మండలాల్లో పనులు చేసిన చోట ఎక్కడా అవి కనిపించడం లేదు. అధికారులు, సిబ్బంది కుమ్మక్కై బోర్డుల ఏర్పాటుకు సంబంధించిన సొమ్మును కాజేసినట్లు ఆరోపణలున్నాయి. ఉపాధిహామీ పనుల్లోనూ కక్కుర్తి పరులు ఉండడంతో ఉన్నతాధికారుల కళ్లుగప్పి అవినీతికి పాల్పడుతున్నారు. జీజీఐ (గుడ్ గవర్నేస్ ఆఫ్ ఇండియా) నాణ్యతగా పనులు ఉండాలని, దస్త్రాలు సక్రమంగా ఉండాలని ప్రభుత్వ నిబంధనలు చెబుతున్నాయి. ఉపాధిహామీ పథకం కింద ఫారంపాండ్లు, డకౌట్ పాండ్లు, అమృత్‌సరోవర్, పొలాల చుట్టూ కందకాల తవ్వకాలు, పండ్లతోటల పెంపకం, చెరువులు, కాలువలు, చెక్‌డ్యాంలలో పూడికతీత, రెండు గ్రామాలకు మధ్య మట్టిరోడ్డు, పొలాలకు వెళ్లే దారుల పనులు జరుగుతున్నాయి. ఆయా పనుల చోట్ల నాణ్యత, కూలీలు వివరాలు దస్త్రాల్లో నమోదు చేస్తున్నారు. ఇందులోనూ బోర్డుల వివరాలు చేరుస్తున్నారని విశ్వసనీయ సమాచారం. జిల్లాలోని ఓ మండలానికి చెందిన ఉపాధి హామీ అధికారులు, సిబ్బంది ఒక్కటై 2021–22 సంవత్సరంలో 849 పనులకు సంబంధించి బోర్డులు ఏర్పాటు చేశామని చేతివాటాన్ని ప్రదర్శించారు. దీనిపై ఉన్నతాధికారులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ మండలస్థాయి అధికారులను ఇప్పటికే పక్క మండలాలకు బదిలీ చేయించారు. అవినీతి పరులు మా మండలాలకు వద్దని అక్కడి వారి నుంచి ఒత్తిళ్లు వస్తున్నట్లు సమాచారం. ఉపాధి హామీ పథకం కింద జరిగిన పలు రకాల పనులకు సంబంధించి ఆ ప్రాంతంలో ఏ మేరకు





పనులు జరిగాయి, ఎంత మొత్తం, ఏ సంత్సరం తదితర వాటి వివరాలు స్పష్టంగా ఉండే విధంగా బోర్డులు ఏర్పాటు చేయాల్సి ఉంది. ఒక్కోబోర్డుకు 2ఐ6 సైజ్ ఉన్న బోర్డుకు రూ. 700 (నామఫలక బండ), 3ఐ4 రూ. 1,600 (కాంక్రీట్‌తో కూడిన నామఫలకం) కోసం ప్రభుత్వం నిధులు విడుదల చేస్తోంది. ఇక్కడా చేతివాటాలు ప్రదర్శిస్తున్నారు. బోర్డుల ఖాతాలు ఏపీవో, ఈసీ, పంచాయతీ బ్యాంకు ఖాతాలకు మొత్తం ప్రభుత్వం నుంచి జమ అవుతుంది. ఇందులోనూ ఈసీ, ఏపీవో జాయింట్ బ్యాంకు ఖాతా ఉంటుంది. టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్‌లతో కుమక్కై కొన్ని మండలాల్లో బోర్డులకు సంబంధించిన సొమ్మును కాజేయడంతో ఉన్నతాధికారులు వారిపై ప్రత్యేక దృష్టి సారించారు. జిల్లా వ్యాప్తంగా ఉపాధి హామీ పనులు జరిగాయి. వీటిపై బహిరంగ విచారణ చేపట్టాం. పలు అంశాలకు సంబంధించి అన్నీ బహిర్గతం చేశాం. పనులు చేయక పోయినా, బోర్డుల ఏర్పాటు లేకున్నా, కూలీలకు డబ్బులు పడలేదన్న విషయాల్లో జనరల్ నోటీసులు సుమారుగా 13 వేల మందికి నోటీసులు ఇచ్చాం. బోర్డులు ఏర్పాటు చేయని వారికి 2,500 మందికి షోకాజు నోటీసులిచ్చా. జీవో నంబరు 98 ప్రకారం ఒక అవకాశం కల్పిస్తాం. అంతకు మించితే చర్యలు తీసుకుంటాం.

# సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రిలో 2 నెలల్లో 3 అరుదైన శస్త్రచికిత్సలు

అనంత: అనంతపురంలోని సూపర్‌స్పెషాలిటీలో ఆధునిక వైద్య సౌకర్యాలున్నాయని ప్రభుత్వ సర్వజనవైద్యశాల ప్రిన్సిపల్ శ్రీదేవి, సర్వజన, సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రుల సూపరింటెండెంట్‌లు రఘునందన్, సుబ్రహ్మణ్యం తెలిపారు. సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రిలో విలేకరులతో మాట్లాడారు. రెండునెలల వ్యవధిలో న్యూరోసర్జరీ విభాగం హెచ్‌వోడీ భాస్కర్ నేతృత్వంలో అసిస్టెంట్ ప్రొఫెసర్లు రవితేజ, భాస్కర్, పీడియాట్రిక్, అనస్తీషియా వైద్యుల సమన్వయంతో ముగ్గురికి అరుదైన శస్త్రచికిత్సలు విజయవంతంగా చేసినట్లు వివరించారు. పెనుకొండకు చెందిన ఐదు నెలల బిందుకు మూర్ఛ రావటంతో తల్లిదండ్రులు వనజ, నవీన్‌కుమార్ ఇక్కడి తీసుకొచ్చారు. పరీక్షల్లో బ్రెయిన్‌ట్యూమర్‌గా నిర్ధారించారు. పరిస్థితి విషమంగా ఉండటం, మత్తుమందు ఇచ్చి నాలుగు గంటల పాటు శస్త్రచికిత్స చేయాల్సి ఉండటంతో బెంగుళూరుకు తీసుకెళ్లాలని సూచించారు. తల్లిదండ్రులు ఆర్థికస్తోమత లేదనడంతో ఇక్కడి వైద్యులు శస్త్రచికిత్స చేసి ట్యూమర్‌ను తొలగించారని తెలిపారు పామిడి మండలం పొగరూరుకు చెందిన వరలక్ష్మి కుమారుడు రాజేష్(12)కి పుట్టినప్పటి నుంచే గుండెజబ్బు ఉంది. ఇటీవల తలనొప్పి అధికంగా రావటంతో పరీక్షలు చేయగా మెదడులో చీముగడ్డ ఉన్నట్లు గుర్తించి తొలగించారన్నారు. గుంతకల్లుకు చెందిన మస్తాన్‌వలి(25) తలనొప్పి



వస్తోందని ఆసుపత్రికి వచ్చాడు. తలలో క్యాన్సర్‌గడ్డ ఉందని తేలటంతో శస్త్రచికిత్సతో తీసేశారు. ఇలాంటి శస్త్రచికిత్సలు హైదరాబాద్, బెంగుళూరు వంటి నగరాల్లో చేస్తారని, సుమారు రూ. 4 లక్షల నుంచి రూ. 6 లక్షల వరకు ఖర్చువుతుందన్నారు. ఇక్కడ ఆరోగ్యశ్రీ కింద ఉచితంగా సేవలు అందించామని చెప్పారు. పేదలు ఇక్కడి సేవలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనస్తీషియా హెచ్‌వోడీ నవీన్, అసోసియేట్ ప్రొఫెసర్లు అరుణలత, యదుభూషణ్‌రెడ్డి, పీడియాట్రిక్ వైద్యులు సంజీవప్ప, శంకరనారాయణ, టెక్నీషియన్లు వన్నూరువలి, పవన్‌కుమార్, కిరణ్మయి, అశోక్‌ను అభినందించారు.

# అటు మురుగు.. ఇటు వణుకు

కుప్పం: అయినా మౌలిక వసతులు లేక ప్రజలు నిత్యం అవస్థలు పడుతున్నారు. రాజకీయంగా ఎంతో ప్రాము ఖ్యత సంతరించుకున్న కుప్పం.. మూడు రాష్ట్రాల కూడలి ప్రదేశంలో నెలకొంది. రెండేళ్ల క్రితం పురపాలక సం ఘంగా ఏర్పాటై.. ఎన్నికలకు రాష్ట్రం మొత్తం ఇటువైపు చూసేలా చేసింది. అయితే ఎన్నికల తరువాత అభివృద్ధి పనులు అంతంత మాత్రంగా మారి.. వార్డుల్ను మౌలిక వసతులు నోచుకోక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మురుగునీటి కాలువలకు నోచుకోక ఇళ్ల మధ్య నిల్వ ఉండే మురుగునీటితో అవస్థలు పడుతున్నారు. పారిశుద్ధ్య చర్యలు లేకపోవడంతో ఆస్పత్రులకు వెళ్లే రోగుల సంఖ్య పెరిగింది. పురపాలక సంఘ పరిధిలోని అర్బన్ కాలనీ, మోడల్ కాలనీ, జయప్రకాష్ రోడ్డు, విజయలక్ష్మీరోడ్డు, షికారీ కాలనీ, ఫిష్షర్ కాలనీ తదితర ప్రాంతాల్లో మురుగునీటి కాలువలు నిర్మాణానికి నోచుకోక రోడ్లపైనే మురుగు నిలుస్తోంది. దీని కారణంగా దోమలు వృద్ధి చెంది ప్రజలు తరచూ జ్వరాల బారిన పడుతున్నారు. కుప్పం ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో గత మూడు రోజుల్లో 563, 320, 400 మంది ఔట్ పేషంట్లు రాగా, వీరిలో అధికంగా జ్వరాల బారిన పడిన వారు ఉన్నారు. పురపాలక



సంఘ పరిధిలో ఉన్న ఫాగింగ్ యంత్రాన్ని నామమాత్రంగా వినియోగిస్తున్నారు. దోమల నియంత్రణకు కొన్ని వార్డులకు మాత్రమే ఫాగింగ్ పరిమితం చేసి మిగిలిన వార్డులో ఫాగింగ్ చేయడం లేదు. ఒక్కసారి ఫాగింగ్ చేయాలంటే రూ. 20 వేల వరకు ఖర్చు వస్తుండటంతో పురపాలక అధికారులు యంత్రాన్ని కార్యాలయానికే పరిమితం చేశారు. ఈ విషయమై పురపాలక కమిషనర్ రవిరెడ్డిని వివరణ కోరగా.. వార్డుల పరిధిలో పారిశుద్ధ్య చర్యలు చేపట్టనున్నట్లు చెప్పారు. వార్డుల్లో మురుగునీటి కాలువలు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

# అభివృద్ధికి ఆమడదూరం

ప్రభుత్వాలు మారినా వారిని ఎవరూ పట్టించుకోకపోవడంతో వారి జీవన స్థితిగతులు మారడం లేదు. శుక్రవారం పాణ్యం మండలంలో గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ పర్యటించనున్నారు. గిరిజనులతో ముఖాముఖి నిర్వహించనున్నారు. దట్టమైన నల్లమల్ల అడవుల్లో జీవిస్తున్న గిరిజనులకు అభివృద్ధి అందని ద్రాక్షలా ఉంది. నేటికీ ఉండేందుకు గృహాలు లేక రోడ్ల మీదే జీవనం గడుపుతున్నారు. గిరిపుత్రులు కొన్ని సంవత్సరాల క్రితం నుండి అడవికి వెళ్ళి బంక, తేనె కొన్ని రకాల అడవి పండ్లను తెచ్చి అమ్ముకుంటూ జీవనం సాగించేవారు. ప్రస్తుతం అటవీశాఖ అధికారులు, సిబ్బంది గిరిజనులను అడవిలోనికి వెళ్లకుండా అపుతున్న పరిస్థితిలో వారి జీవనం ప్రశ్నార్థకం గా మారింది. కొత్తపల్లి మండలంలో 10 చెంచుగూడేలు ఉన్నాయి. వాటిలో 1,621 మంది జీవిస్తున్నారు. కొత్తపల్లి మండలంలో పలు చెంచుగూడెంలలో ఉన్న చెంచు గిరిజనులకు ఆధార్ కార్డులు లేక ఆధార్ కార్డులు ఉన్న వారికి వేలి గుర్తులు పడక చాలామంది నేటికీ ప్రభుత్వ పథకాలకు దూరమవుతున్నారు. ప్రభుత్వం నుంచి నెలనెలకు అందాల్సిన రేషన్ సరుకులు కూడా సరిగ్గా రాక అర్ధాకలితో జీవిస్తున్నారు. మహానంది మండలంలో గిరిపుత్రుల కుటుంబాలకు ప్రభుత్వం నుండి ఉపాధి అవకాశాలు దొరక్క అవస్థలు పడుతున్నారు. ప్రభుత్వం నుండి వచ్చే పథకాలు కూడా సక్రమంగా అందడం లేదు. ప్రభుత్వాలు గిరిపుత్రుల జీవనోపాధి కోసం కొన్ని కోట్ల రూపాయలు బడ్జెట్లో పెడుతున్నా వారి జీవితాలు మాత్రం ఏ మాత్రం మారడం లేదు. మండలంలోని అబ్బిపురంలో 42 చెంచు కుటుంబాలు ఉన్నాయి. వారు ఎన్ని సార్లు అధికారులను కలిసినా మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవడం



లేదు. చెంచులక్ష్మి గూడెంలో 60 కుటుంబాలు ఉండగా 35 కుటుంబాలకు ప్రభుత్వం వ్యవసాయ భూమిని పంచింది. మిగిలిన వారి పరిస్థితి అలానే ఉండిపోయింది. 35 గిరిజన కుటుంబాలున్న ఆంజనేయపురంలోనూ మౌలిక సదుపాయాలు లేవు. విద్య, వైద్యం కూడా గిరిజనులకు అందడం లేదు. బండి ఆత్మకూరు మండలంలోని చెంచు గిరిజన గూడెంలోనూ గిరిజనులు అభివృద్ధికి దూరంగానే ఉన్నారు. మండలంలో నారపరెడ్డి కుంట చెంచుగూడెంలో 270 మంది, నిమ్మలకుంటలో 95 మంది, జనాబానాయిని చెరువులో 45 మంది, సోమయ్య గ్రామంలో 27 మంది చెంచు గిరిజనులు ఉన్నాయి. ఆర్‌డిటి స్వచ్ఛంద సంస్థ ద్వారా కొందరికి పక్క గృహాలు నిర్మించారు. ప్రభుత్వ అధికారులు మాత్రం చెంచులను అభివృద్ధి చేసేందుకు, వారిని జనజీవన స్రవంతిలో కలిపేందుకు చర్యలు తీసుకోవడం లేదు.

# అప్పులతోనే ఇళ్ల నిర్మాణం..

గుంటూరు:జగనన్న కాలనీలకు సౌకర్యాలు కల్పించి వెంటనే ఇళ్లు పూర్తిచేసే విధంగా కృషి చేయాలని, ఇళ్ల నిర్మాణానికి రూ. 5లక్షలు మంజూరు చేయాలని సిపియం జిల్లా కార్యదర్శి పాశం రామారావు అన్నారు. వట్టిచెరుకూరు మండలం, ఇంజనంపాడు, పుల్లడిగుంట వద్ద ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన జగనన్న కాలనీలలోని ప్లాట్‌లను సిపియం నాయకుల బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ ఇంజనంపాడు వద్ద బేస్ మట్టం వరకు మాత్రమే పూర్తి అయ్యాయన్నారు. పుల్లడిగుంట వద్ద పుల్లడిగుంట, కొర్నెపాడు తదితర గ్రామాలకు కేటాయించిన స్థలంలో 50శాతం వరకూ పూర్తి అయ్యాయన్నారు. అర్థిక స్తోమత ఉన్నవారు, ఇంకొందరు అప్పు తెచ్చి, ఇళ్లు నిర్మించుకుంటున్నారన్నారు. లబ్దిదారుల నెలవారీ సంపాదన వడ్డీలకే సరిపోతుందన్నారు. ప్రభుత్వం ఇచ్చే రూ. 1,80,000లు బేస్ మట్టం వరకు మాత్రమే సరిపోతుందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఇంటి నిర్మాణానికి కనీసం రూ. 5లక్షలు మంజూరు చేయాలని కోరారు. వీటితో పాటు జగనన్న కాలనీలకు రోడ్లు, డ్రైనేజి, మంచి నీరు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో సిపియం నాయకులు బి.లక్ష్మణరావు, వై.కష్ణకాంత్, అఖిల్, రాజేష్ పాల్గొన్నారు. ఎంటిఎంసీ పరిధిలోని మెల్లంపూడి ఎస్సీ కాలనీ వాసులకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి దొంతి రెడ్డి వెంకటరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మండల పరిధిలోని మెల్లంపూడి ఎస్సీ కాలనీలో సంక్షేమ పథకాలపై సిపిఎం బృందం సర్వే నిర్వహించింది. పలు సంక్షేమ పథకాలు అమలు తీరుపై కాలనీవాసులను సిపిఎం నాయకులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు కోత



విధించేందుకు అనేక నిబంధనలు పెట్టిందని, దీనివలన అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందడం లేదని ఆయన విమర్శించారు. 1000 చదరపు అడుగుల పైబడి నివాస స్థలంలో ఇల్లు వేసుకొని పేదలు ఉంటే, సంక్షేమ పథకాలు వర్తించవని అధికారులు చెప్పడం అన్యాయమన్నారు. అదేవిధంగా 200 యూనిట్లు పైబడి విద్యుత్ వాడకం వాడారని, ఫోర్ వీలర్ వాహనం ఉందని సంక్షేమ పథకాలలో భాగమైన పింఛన్లు, తెల్ల రేషన్ కార్డులు రద్దు చేస్తామని గ్రామ సచివాలయ అధికారులు చెప్పడం వలన పేదలు ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే కొర్రీలు పెట్టకుండా సంక్షేమ పథకాలను పేదలకు వర్తింపచేయాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. అంతేకాకుండా ఎస్సీ కాలనీలలో సరైన మౌలిక వసతులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. డ్రైనేజీ వ్యవస్థను పటిష్ట పరిచి పూర్తిగా డ్రైనేజీ కాలువలు నిర్మించాలని, వీధిలైట్లు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ కార్యదర్శి కంచర్ల సాంబశివరావు, కురగంటి ప్రభాకర్, చందు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతా నియమాలు తప్పనిసరి

శ్రీకాకుళం అర్బన్: వాహనదారులు రహదారి భద్రతా నియమాలు తప్పక పాటించాలని కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ అన్నారు. జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యాన 34వ జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల పోస్టర్లను కలెక్టరేట్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛత పక్షోత్సవాలు–2023లో భాగంగా రహదారి భద్రతా వారోత్సవాలు ఈనెల 18 నుంచి 24వ తేదీ వరకు నిర్వహి స్తున్నట్లు తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన లేకపోవడం వల్ల రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయన్నారు. రోడ్డు ప్రమాదాలపై ప్రజల్లో పూర్తిస్థాయి అవగాహన కల్పించాలనే ముఖ్య ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సీటు బెల్టు, హెల్మెట్ ధరించడం ప్రతిఒక్కరి విధి కావాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసు యంత్రాంగం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయన్నారు. మద్యం తాగి వాహనం నడపడం, మైనర్లు వాహనాలు నడపడం చట్ట రీత్యా నేరమని తెలిపారు. 18ఏళ్లు దాటిన వారంతా చట్టపరంగా మో టార్ వెహికల్ లైసెన్సులను తీసుకోవాలన్నారు. డ్రైవింగ్ వ్యక్తిగత అను



భవంగా కాకుండా సామాజిక బాధ్యతగా గుర్తించాలన్నారు. వాహనాలు కండీషన్లో ఉండకపోవడం, అతివేగం, డ్రైవర్ల నిర్లక్ష్యం, అవగాహన లోపంతో రోడ్డు ప్రమాదాలు ఎక్కువ సంభవిస్తున్నాయని చెప్పారు. చాలాచోట్లబ్లాక్ స్పాట్స్‌ను గుర్తించి సేఫ్టీ స్పాట్స్‌గా మార్చి నట్లు తెలిపారు. స్పెషల్ డ్రైవ్ ద్వారా ప్రమాదాల సంఖ్యను గణనీయంగా తగ్గించగలుగుతున్నామన్నారు. ప్రయాణంలో మొబైల్ వాడకం, మద్యపానం, అతి వేగం వల్లఎక్కువగా ప్రమాదాలు సంభవిస్తున్నాయని తెలిపారు

# సహజ వనరులు కొల్లగొట్టేస్తున్నారు

అనంతపురం:తాడిపత్రి నియోజకవర్గంలోని పెన్నా నదిని వైకాపా నాయకులు వాటాలేసుకుని తవ్వుకుంటున్నారు. సజ్జలదిన్నె, పెద్దపప్పూరు ప్రాంతాల్లో నిత్యం వందలాది ట్రాక్టర్లు, టిప్పర్లలో ఇసుక తరలిస్తున్నారు. స్థానికంగా వైకాపా నాయకులు ఉదయం 4 నుంచి 11 గంటల వరకు ఇసుకను ఇతర జిల్లాలకు తరలిస్తున్నారు. సాయంత్రం వేళల్లో తాడిపత్రి పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు తీసుకుపోతున్నారు. బహిరంగంగా జరుగుతున్నా పోలీసులు అటువైపు కన్నెత్తి చూడటం లేదు. రాయదుర్గం నియోజకవర్గం పరిధిలో వేదవతి నదిలో రాత్రి, పగలు తేడా లేకుండా ఇసుక తరలిపోతోంది. ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తరలించి ఓ చోట నిల్వ చేస్తున్నారు. అక్కడి నుంచి టిప్పర్ల ద్వారా బళ్లారి, బెంగళూరుకు తరలిస్తున్నారు. స్థానిక ప్రజాప్రతినిధి కుమారుడి నెలకు రూ. 50 లక్షల వరకు వాటా అందుతున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది. ఉమ్మడి అనంత జిల్లాలో వైకాపాకు చెందిన కొందరు ప్రజాప్రతినిధులు ప్రకృతి సంపదనే ప్రధాన ఆదాయ వనరుగా మార్చుకున్నారు. అనుమతులు లేకుండానే ఇసుక, మట్టి యథేచ్ఛగా తరలిస్తున్నారు.

# అనిశా వలలో మహిళా వీఆర్‌వో..!

మడకశిర,రొళ్ల,: భూమి ఆన్‌లైన్ నమోదు, పట్టాదారు పాసు పుస్తకం కోసం రైతు నుంచి రూ. 6 వేలు లంచం తీసుకుంటూ మహిళా వీఆర్‌వో అనినీతి నిరోధక శాఖ (అనిశా)కు పట్టుబడ్డారు. ఈ ఘటన మండల కేంద్రం రొళ్లలో జరిగింది. రొళ్ల మండలం కాకీ పంచాయతీ అప్పేపల్లికి చెందిన రైతు గోవిందరెడ్డి తండ్రి ఏడేళ్ల కిందట మృతి చెందారు. తండ్రి పేరున ఉన్న భూమిని తల్లి రంగమ్మ పేరు మీదుగా పాసు పుస్తకం చేయించుకోవడం కోసం దొడ్డేరి వీఆర్‌వో లక్ష్మీదేవిని కలిశాడు. పాసుపుస్తకం చేయించాలంటే రూ. 15వేలు లంచం ఇవ్వాలని వీఆర్‌వో డిమాండ్ చేశారు. రూ. 9వేలు ఇస్తానని బేరం కుదుర్చుకొని.. ముందస్తుగా రూ. 3 వేలు ముట్టజెప్పారు.

అనంతరం రైతు గోవిందరెడ్డి అంత డబ్బు ఇచ్చుకోలేక అనిశా అధికారులను చరవాణి ద్వారా ఆశ్రయించారు. మిగిలిన రూ. 6వేలు రొళ్లలో వీఆర్‌వో లక్ష్మీదేవి నివాసం ఉంటున్న గృహంలో రైతు ఇస్తుండగా అనిశా అధికారులు పక్కా ప్రణాళిక ప్రకారం దాడి చేసి నగదు స్వాధీనం చేసుకుని వీ ఆర్‌వోను అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేశారు. శుక్రవారం అనిశా కోర్టులో హాజరు పరుస్తున్నట్లు కర్నూలు జిల్లా ఏసీబీ డీఎస్పీ శివనారాయణస్వామి తెలిపారు.

Printed And Published By V.Narsingam, On Behalf Of Ch.V. Prabhakar Rao And Printed At Sri Sharadha Offset Printers. H.No.9-14/8/3, Buggaram Village And Mandal, Buggaram Gramapanchayath- 505454, Jagtial District, Telangana State.. Published At 6-6-206,Padma Nagar, Jagtial - 505327, Jagtial District, Telangana State.
Editor : Ch V. Prabhakar Rao, Rni T.C. Teltel 2021/81092 Phone : 9391533339 Email: Prajamantalu@Gmail.Com